Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు, జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039


కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 117 Issue No : 117 | మంగళవారం Tuesday | ఫిబ్రవరి 24, 2026 24 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# సిగ్గు..సిగ్గు..





» ఏడుకొండల వాడితో వెటకారాలా..!

» రాజకీయాల కోసం దేవుడినే అపవిత్రం చేస్తారా.. » కల్తీ నెయ్యి వ్యవవహారం కొలిక్కి రాదా..రానివ్వరా.. » ఓట్ల కోసం ఇంత దిగజారి పోవాలా » ఇంత కంటే నీతిమాలిన చర్య ఉంటుందా.. » ప్రజా సమస్యలపై సావధాన చర్చ అవసరం లేదా.. » ఏడుకొండలు రెండు కొండలు రాద్ధాంతం సరియైనదేనా.. » సుప్రీంకోర్టు తీర్పు కూడా చెల్లుబాటు కాదా.. » అధికారం కోసం ఇంతలా దిగజారి పోవాలా.. » ఒక్క తప్పు కోసం ఇంకెన్ని తప్పులు చేస్తారు.. » ఈ అపవిత్రంలో అందరూ ఉన్నారుగా.. » నీతి లేనిది నేతలకా వారిని ఎన్నుకున్న వారికా.. » వీరి అవినీతి కోసం ఇంకెంత మందిని ముంచుతారు.. » రాష్ట్రం రావణ కాష్టం చేస్తారా.. » పేదవాడి బ్రతుకపై ప్రణాళికలు లెవ్ » కుర్చీలాట కోసం కల్తీ మద్యం, కల్తీ లడ్డు ఇంకెన్నో.. » జరిగిన తప్పిదం కంటే జరుగుతున్న తప్పిదాలు సవరించుకోరా.. » వీరి స్వార్థం కోసం దేవుడినే భ్రష్టు పట్టిస్తారా.. » దేముడా ఓ మంచి దేముడా ఈ దరిద్రమేల.. » తిరుమలేశా ఈ చీత్కారపు పనుల లెక్క తేల్చుకోలేకపోతున్నారా.. » ఏమిటీ దరిద్ర్యం..ఎందుకింత దారుణం..

(రామమోహన్ రెడ్డి)





"అవును నిజం అవును నిజం అవును నిజం నీవన్నది..
నీవన్నది నీవన్నది నీవన్నది, నిజం నిజం...
లేదు సుఖం లేదు సుఖం లేదు సుఖం జగత్తులో..
బ్రతుకు వృధా చదువు వృధా కవిత వృధా, వృధా వృధా...
మనమంతా బానిసలం గానుగులం పీనుగులం..
వెనుక దగా ముందు దగా, కుడి ఎడమల దగా దగా..
మనదీ ఒక బ్రతుకేనా కుక్కల వలె నక్కల వలె..
మనదీ ఒక బ్రతుకేనా సందులలో పందుల వలె..
నిజం సుమీ నిజం సుమీ, నీవన్నది నిజం సుమీ..

2 పేజీలో..

# టీటీడీకి కేజీ రూ.658. అదే ప్రజలకు కేజీ రూ.560

## టీటీడీకి అమ్మేది స్వచ్ఛమైన నెయ్యి అంటున్నారు

- మరి ప్రజలకు కల్తీ నెయ్యి అమ్ముతున్నారనుకోవాలా?
- లేక శ్రీవారి సొమ్మును అడ్డంగా దోచుకుంటున్నారా?
- దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి
- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ స్పష్టీకరణ
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి మీడియాతో మాట్లాడిన మండలి ఛైర్మన్ బొత్స సత్యనారాయణ.

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

శ్రీవారి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు, ప్రభుత్వ పెద్దలు చేసిన ఆరోపణలపై శాసనమండలిలో తాము కోరుతున్న చర్చకు ఎట్టకేలకు ప్రభుత్వం ఇవాళ అంగీకరించిందని, దీంతో పాటు క్షీణిస్తున్న శాంతి భద్రతలు, అన్నదాతల ఆక్రందనలపైనా చర్చ చేపట్టబోతున్నట్లు విపక్ష నేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఇంకా ఏమన్నారంటే.



**26న లడ్డూ నెయ్యిపై మండలిలో చర్చ :** శ్రీవారి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు చేసిన ఆరోపణలపై మండలిలో చర్చ కోరాం. లడ్డూ మీద ప్రభుత్వం వేసిన అపవాదులపై 26వ తేదీన చర్చ చేపట్టాలని బీఏసీలో నిర్ణయించాం. బీఏసీ భేటీలో మూడు అంశాలపై చర్చ చేపట్టాలని కోరాం. ఇందులో మొదటిది రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు, రెండవది రైతుల ఇబ్బందులు, మూడవది లడ్డూ నెయ్యి మీద చర్చ కోరాం.

2 పేజీలో..

## కల్తీపాల మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల

# చొప్పున పరిహారం

- » శాసనసభలో ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- » నివేదిక రాగానే బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో కల్తీపాల వినియోగంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ ఘటనపై శాసన సభలో మాట్లాడిన సీఎం...బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



**కల్తీపాల ఘటన చాలా బాధాకరం**

శాసన సభలో రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాజమహేంద్రవరం ఘటనలోని బాధితులు వాంతులు, కడుపునొప్పి, డయాలసిస్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స

2 పేజీలో..



## సోషల్ మీడియా పై

# చర్యలు తప్పవు

- » ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలిస్తున్నాం
- » 20 నెలల్లో 1384 కేసులు నమోదు..హోం మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల నియంత్రణపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు.

2 పేజీలో..

## సామాజిక సమానత్వం కోసమే అహర్నిశలూ

# కృషి

- » బలహీన వర్గాల సంక్షేమానికే మా ప్రాధాన్యత
- » అసమానతలు తగ్గించడానికే పీ4 కార్యక్రమం
- » ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గతాని కంటే ఎక్కువ కేటాయింపులు
- » స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు
- » సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులపై శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 పేజీలో..




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

సామాజిక సమానత్వం కోసమే కూటమి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గించి జనాభా దామాషా ప్రకారం బలహీన వర్గాలు అన్నిటా ప్రాతినిధ్యం వహించేలా సామాజిక సాధికారత సాధించేలా ముందుకు వెళు_న్నామని వెల్లడించారు. బడ్జెట్‌లో సంక్షేమ శాఖల కేటాయింపులపై శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన ఘనత ఎన్‌డీఏ ప్రభుత్వానిదని అన్నారు. వీటితో పాటు అన్ని వర్గాలకూ మరింత అదనంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు.

## మలేషియాలో భారీ

# భూకంపం

**7.1 తీవ్రతగా నమోదు**



కౌలాలంపూర్ : మలేషియాలో భారీ భూకంపం సంభవించింది. బోర్నియో ద్వీపంలోని సబా రాష్ట్ర తీరంలో 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని అమెరికా భూకంప శాస్త్రవేత్తలు తెలిపారు. భూకంప కేంద్రం కోటా కినాబాలు తీరప్రాంతానికి ఈశాన్యంగా సుమారు

- మిగతా 2లో..



# ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా

**జగన్‌కు నారా లోకేశ్ కౌంటర్**

» భారత్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు వెళితే ఆ మ్యాచ్ తప్పక చూస్తానన్న లోకేశ్ » అవసరమైతే జగన్‌కు కూడా టికెట్ కొనిస్తానని సెటైర్ » వైసీపీ హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు రూ.1000 కోట్ల లబ్ధి అని ఆరోపణ » హెరిటేజ్‌కు ప్రభుత్వ లబ్ధి చేకూరలేదని స్పష్టీకరణ » బడ్జెట్‌పై చర్చ కోరేవాళ్లు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్న

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే, ఆ మ్యాచ్ చూసేందుకు తాను తప్పనిసరిగా వెళ్తానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అవసరమైతే పులివెందుల ఎమ్మెల్యే (జగన్)కి కూడా తన డబ్బులతో టికెట్ కొనిస్తానని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గతంలో తాను శ్రీలంకలో క్రికెట్ మ్యాచ్ వీక్షించడంపై జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు.

2 పేజీలో..

## బంగారం ధరల పెరుగుదలకు

# కారణం అదే

» నిర్మలా సీతారామన్ » కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయన్న నిర్మలా సీతారామన్ » బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదన్న నిర్మలా సీతారామన్ » పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని విజ్ఞప్తి



న్యూఢిల్లీ : ప్రపంచంలోని ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయని, పసిడి ధరల అనూహ్య పెరుగుదలకు ఇదే కారణమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని అన్నారు. వాటిని ఆర్బీఐ ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని తెలిపారు. బంగారం దిగుమతులపై తాము ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని వెల్లడించారు. బ్యాంకులు తమ కోర్ వ్యాపారంపై దృష్టి సారించాలని ఆమె సూచించారు.

2 పేజీలో..

# సంపాదకీయం

## మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది.

తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడువు ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# సిగ్గు..సిగ్గు..

మొదటి పేజీ తరువాయి

బ్రతుకు చాయ చదువు మాయ, కవిత కరక్కాయ సుమీ"ఇలా మహాప్రస్థానం లో ఆనాడే ఎందుకు రాసాడో అని అనుకుంటే నేడు నిజమైన అర్థాన్ని పరమార్థన్ని ఇస్తున్నారు నేటి రాజకీయ ముసుగులో అరాచక,అన్యాయ, అపవిత్రమైన,అత్యంత దుర్మార్గపు పనులకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులన్న పెద్దమనుషుల పాపపు మాటలు,పాపపు పనులకు సైతం వెనుకాడని పాలక ప్రతిపక్ష పార్టీల నేతలు. ప్రపంచంలోనే వాటికన్ సిటీ తరువాత పర్యాటక ఆధ్యాత్మిక శోభ కలిగి కోరిన కోర్కెలు తీర్చే కలియుగ వేంకటేశ్వర స్వామి వెలసిన ఏడుకొండల పై ఎన్నో వివాదాలు చోటుచేసుకోవడం అత్యంత అవమానకరం, బాధాకరం.సృష్టి,స్థితి,లయ కారులైన భగవంతుడు ని నీచ రాజకీయాల కోసం అపవిత్రం చేయడం అత్యంత హేయమైన చర్య.పార్టీలు ఏవైనా అధికారంలో ఉన్నా లేక పోయినా అనాదిగా ఉన్న ఆచార వ్యవహారాలను ఆద్యాత్మిక పెద్దల అనుమతి తో అవసరమైతేనే అందులో కి అడుగు పెట్టాలని కానీ అందుకు భిన్నంగా ప్రవర్తించి ఆద్యంతం ఆధ్యాత్మిక శోభతో కలిగిఉన్న ప్రదేశాలను అపవిత్రం చేయడమంటే అంతకంటే దారుణమైన పరిస్థితి ఇంకొకటి లేదని చెప్పాల్సి రావడం ఈ సభ్య సమాజం చేసుకున్న దౌర్భాగ్యమే. రాజకీయం అంటే ఒక సమాజాన్ని, రాష్ట్రాన్ని లేదా దేశాన్ని పాలించడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి మరియు వనరులను పంపిణీ చేయడానికి అనుసరించే వ్యవస్థ లేదా ప్రక్రియ. ఇది ప్రజాప్రయోజనాల కోసం, చట్టాల రూపకల్పన, అధికారం నిర్వహణ, వివాదాల పరిష్కారం మరియు అభివృద్ధిని సాధించే మార్గం. సరళంగా చెప్పాలంటే, "ఎవరు, ఏమిటి, ఎప్పుడు, ఎలా పొందుతారు" అని నిర్ణయించేదే రాజకీయం. పాలనా విధానం అనేది ప్రభుత్వం ఎలా పనిచేయాలి, చట్టాలు ఎలా రూపొందించాలి అనేది నిర్ణయించడం. అధికార నిర్వహణ అంటే ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, సమూహాల మధ్య పరస్పర చర్యల ద్వారా నిర్ణయాలు తీసుకోవడం. ప్రజా సేవ ఆదర్శవంతంగా ఉండాలంటే ప్రజలిచ్చిన అధికారాన్ని దేశం, ప్రజల అభివృద్ధికి వినియోగించడం.

సమస్యల పరిష్కారం చేయడమంటే సమాజంలోని వివిధ వర్గాల ప్రయోజనాల మధ్య సయోధ్య కుదర్చడం.

రాజకీయాలు తరచుగా అధికార పోటీ, చట్టాలు, ఎన్నికలు, మరియు ప్రభుత్వ విధానాల చుట్టూ తిరుగుతాయి. రాజకీయం అనే మాటకు భిన్నమైన అర్థాలు వాడుకలో ఉండటం తెలిసిన విషయమే. ఈ మాటకు నిఘంటువుకూడా ఏ అర్థం చెప్తుందో ఎప్పుడైనా ఆలోచించడం చాలామందికి తెలియదు. అంతగాఆ విషయం పై దృష్టిపెట్టి పరిస్థితి నేడు లేదు. అయితే, మన దైనందిన జీవితంలో 'రాజకీయం' అంటే వ్యతిరేక అర్థానికే అలవాటు పడ్డారు నేటి నాయకులు.

పార్టీలవారిగా కులాల వారిగా విభజింప బడి ఏలుబడి సాగిస్తున్న మీడియా పుణ్యమాని. ఒక సమాజాన్ని పాలించటానికి తీసుకునే విధానాలను 'రాజకీయం' అంటారు. రాజకీయాల్లో శాశ్విత శత్రువులు, శాశ్విత మిత్రులు ప్రత్యర్థులుండవచ్చు ఉండక పోవచ్చు.కానీ, విరోధులు ఉం డకూడదు.ఆ విరోధాలు కూడా వినాసకాలే విపరీత బుద్ధి అన్నట్లు కాకుండా తాత్కాలిక శతృత్వం అనేది కొంతమేర అనవసరం. అదే ప్రజాస్వామ్య స్ఫూర్తి అనేదానికి అర్థానిస్తుంది.విమర్శ అనేది విమర్శ భావజాలానికి పరిమితమైనది అయితే నే అది సహేతుకంగా ఉంటుంది. ఇక్కడ విభేదంఅనేది వ్యక్తి దూషణకు, వ్యక్తిత్వ హననానికి దారితీయరాదు. అప్పుడు రాజకీయ పార్టీలు ఏ విషయం మీదైనా ఒక తాటిమీదకు రావటం కష్టమవుతుంది. ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడుతుంది. ఏదైనా కీలకమైన విషయం వచ్చినప్పుడు అఖిలపక్షం వెయ్యమని ప్రతిపక్షాలు అడుగుతాయి. అందుకు అధికారపక్షం విముఖత చూపుతుంది. దీనికి కారణం ఒక విషయాన్ని ఒకే కోణంలో చూసే అలవాటు లేకపోవటం. పాలక పక్షానికి, ప్రతిపక్షాలకు ఒకే విషయం మీద భిన్నమైన అభిప్రాయాలుండటం. ఈ జాడ్యం ఎన్నికల వల్ల వచ్చిందే. ఎన్నికల్లో పరిధి దాటి విమర్శలకు దిగటమే ఇందుకు కారణం.పదవులు పందేరం కోసం ఎన్నికల్లో వీరోచితంగా పోరాడటం ఆ తర్వాత ఓటమిని జీర్ణించుకోలేక వచ్చిన ఫలితాన్ని అంగీకరించలేకపోవటమే ప్రధాన సమస్య. పైకి ప్రజల తీర్పును గౌరవిస్తామంటారు గానీ లోలోన ఉడికిపోతు అసూయ, అసహనంతో ఉండి పోవడం అనేక సమస్యలకు దారితీస్తుంది. పలితాల తరువాత సంయమనం పాటించటం అవసరం. వ్యక్తిగత విషయాల జోలికి పోకపోవటమన్నది రాజనీతి. కానీ అందుకు భిన్నమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉండటం ఈ రాష్ట్ర ప్రజానీకం చేసుకున్న దౌర్భాగ్యం.

గొప్ప ప్రజా స్వామ్య వ్యవస్థ కలిగి ఉన్న మన భారతీయ వ్యవస్థ లో రాజకీయం హుందాగా ఉండాలని ఉంటే అది ప్రకటన లకే పరిమితమై దిగజారి పోయిన ప్రజా స్వామ్య విలువలతో కూడుకున్న రాజకీయాలు చేయడం వల్ల నేడు దేవుడికి కూడా దండన తప్పలేదన్న వాదన వినిపిస్తోంది. ఎన్ని నేరాలకు పాల్పడితే అంత పెద్ద పదవి వస్తుందని భావిస్తున్న నేటి పరిస్థితులలో రాజకీయం అన్నది పవిత్రమైనదని ఎలా చెప్పాల్సి వస్తుందో ఈ పెద్ద మనుషులే తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికార ప్రతిపక్ష పార్టీల విమర్శలు ఆరోపణలు కేసులు ఇలా అన్ని కూడా ఈ దేశ ప్రధాని వరకు ఉన్నా నవ్యాంధ్రప్రదేశ్ లో కొనసాగుతున్న విదానాలు చూస్తుంటే ఇది అంతర్గత యుద్ధమే తప్ప ప్రజా ప్రయోజనాల కోసం కాదన్నది నిజం.అది ఎవరు ఒప్పుకున్న కాదన్నా. ఇలాంటి పరిస్థితుల్లో ఏడుకొండల వాడి అతి పవిత్రమైన లడ్డు కల్తీ వ్యవవహారం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రత్యేక విచారణ చేస్తున్న కూడా అది రాజకీయ ప్రయోజనాల కోసం రాద్ధాంతం చేసి అటు అసెంబ్లీ ఇటు శాసన మండలి లో ప్రజా సమస్యల కంటే ప్రతి పక్ష అధికార పార్టీల మాటలు వారి వారి గొప్పలు మెప్పించడానికి ప్రయత్నాలు ఉన్నాయే తప్ప ఇంకొకటి లేదన్నది స్పష్టమవుతోంది. ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితులలో దేవుడి ప్రతిష్ట బజారు పాలు కావడం పెద్ద విశేషం కాదన్న అభిప్రాయం మెజార్టీ ప్రజల నుండి వ్యక్తమవుతోంది.

# సామాజిక సమానత్వం కోసమే అహర్నిశలూ కృషి

ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో పథకాలతో పాటు చేనేత కార్మికులకు కూడా ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమాన్ని అందించి న్యాయం చేస్తున్నామని అన్నారు.

**బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయింపులు పెంచాం**

'చౌక దుకాణాల ద్వారా వినియోగదారులకు మరింత సమర్థంగా సరకులు అందించేందుకు ప్రణాళిక చేయటంతో పాటు సక్రమంగా చేరవేసేందుకు టెక్నాలజీని వినియోగిస్తున్నాం. సంక్షేమ పథకాలను సాంకేతికత సాయంతో అనుకున్న సమయానికే చేరేలా చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రూ.3.32 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాం. ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయింపులు గతం కంటే పెంచాం. కేటాయించిన మొత్తాలను ఆ వర్గాలకే ఖర్చు చేసేలా చిత్తశుద్ధితో పనిచేస్తాం. సంక్షేమ కార్యక్రమాల ఇవ్వడంతో పాటు ప్రతి వర్గాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ప్రజల ఆదాయాలను పెంచి జీవనప్రమాణాలు మెరుగుపరుస్తాం. స్వర్ణాంధ్ర 2047 విజన్ నిర్దేశించుకున్నాం. ప్రస్తుతం రూ.3 లక్షలు ఉన్న తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ.54 లక్షలకు పెంచే నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

**దృష్టంతా భావితరాలపైనే :** 'మా దృష్టి అంతా భావి తరంపైనే పెట్టాం. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రాథమిక పాఠశాల వరకూ బలోపేతం చేశాం. రెసిడెన్షియల్ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యను అందిస్తున్నాం. పౌష్టికాహారంతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మించి అభివృద్ధి చేసి ఆదాయం పెంచడంతో పాటు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు చెప్పాం. నాడు చెప్పినట్లు గానే నేడు ముందుకెళు తున్నాం. పీపీపీ ద్వారా గతంలో సంపద సృష్టికి ముందుకెళ్లాం. పీపీపీ విధానంలో రోడ్లు, విమానాశ్రయాల నిర్మాణం, మౌలిక వసతులు కల్పన జరిగింది. వీటితో సంపద పెరిగి, మెరుగైన వసతులు ఏర్పడినా అసమానతలు తగ్గలేదు. ఆర్థిక తారతమ్యాలు తగ్గించేందుకు పీ4 విధానాన్ని తీసుకొచ్చాం. 10 లక్షల బంగారు కుటుంబాలను 1 లక్ష మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఏ కార్యక్రమంలోనైనా ఫలితాలు వెంటనే రావు. అసమానతలు తగ్గించేందుకు పీ4 మించి కార్యక్రమం మరొకటి ఉండదు. కొందరికి ఉద్యోగాలు ఉండవు. ఇంకొన్ని వర్గాలు కూలీ పని చేస్తే తప్ప పూట గడవదు. అలాంటి వారిని ఆదుకుని పైకి తీసుకురావాల్సి ఉంది. 2047కు భారత్ అగ్ర దేశంగా తయారవుతుంది. వికసిత్ భారత్‌గా తయారయ్యేనాటికి అసమానతలు ఉండటం మంచిది కాదు. ఇది కేవలం పబ్లిక్ పాలసీల వల్లే సాధ్యం అవుతుంది. చట్టసభల్లో ఉన్న మనమందరం కృత నిశ్చయంతో పని చేస్తే ఇది కష్టం కాదు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**స్థానిక సంస్థల కంటే ముందే బీసీలకు రిజర్వేషన్లు :** శాసన సభలో ఉన్న మనపై ఎంతో నమ్మకం ఉంచి ప్రజలు ఓట్లు వేశారు. 94 శాతం స్ట్రైక్ రైట్‌తో ఎన్డీఏకు సీట్లు ఇచ్చారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కోవాలి. బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. గత ప్రభుత్వం తగ్గించిన రిజర్వేషన్లు మళ్లీ 34కు పెంచేందుకు వన్ మెన్ కమిటీ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రిజర్వేషన్లు పెంచి అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తోంది. బీసీ రక్షణ చట్టం ఏర్పాటుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం. అదే విధంగా బీసీల్లో ఉన్న కొందరు ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలని కోరుతున్నారు...వీటిపై ఇప్పటికే చేసిన బిల్లులను కేంద్రానికి కూడా పంపాం. వాటిని ఫాలోఅప్ చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు.

**జీఓ నంబర్3పై త్వరలోనే ఓ నిర్ణయానికి వస్తాం**

నేను ముఖ్యమంత్రి అయ్యాక మొదటిసారి 1996-1997లో ఎస్సీ వర్గీకరణ చేశాం. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని కాపాడ లేకపోయాయి. ఇప్పుడు మళ్లీ వర్గీకరణ చేసి ఎస్సీల్లో కూడా సామాజిక న్యాయం చేసిన ఘనత మాది. గిరిజనుల కోసం తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ని కూడా గత పాలకులు కాపాడలేకపోయారు. దీంతో ఆ జీఓ నంబర్ 3ను సుప్రీం కోర్టు కొట్టేసింది. ఆచరణతో పాటు అందరికీ ఆమోద యోగ్యంగా జీఓ నంబర్ 3 ఉండాలి. అందుకే సమావేశాలు ఏర్పాటు చేసి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటాం. మైనారిటీలకు రక్షణ కల్పించడంతో పాటు మౌజన్, ఇమామ్‌లకు గౌరవ వేతనం అందిస్తున్నాం. ఆడబిడ్డలను అన్ని విధాలా ఆదుకుంటున్నాం. ఆస్తి హక్కు, బాగా చదివించడం ఎన్టీఆర్‌తో మొదల య్యాయి. మహిళలు సాధికారత సాధిస్తే కుటుంబమే కాకుండా సమాజం కూడా సాధికారత సాధిస్తుంది. అగ్రవర్ణాల్లో పుట్టడమే మేం చేసిన పాపమా అని ఆ వర్గంలోని పేదలు బాధపడుతున్నారు. వారిని కూడా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. పేదలు ఎక్కడున్నా మా ప్రభుత్వం ఆదుకుంటుంది. త్వరలోనే కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు తీసుకొస్తాం. సంజీవని ద్వారా పేదలకు ఆర్థిక వెసులుబాటు కలిగి ఇబ్బందులు తగ్గుతాయి. అన్ని శాఖలకు విజ్ఞప్తి చేస్తున్నా...మీ విభాగాల్లో మంచిగా పని చేసి బలహీనవర్గాలను బలోపేతం చేయాలి. ఇది బలహీన వర్గాల ప్రభుత్వం...బలహీన వర్గాలను ఆదుకుంటాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.



## సోషల్ మీడియా పై చర్యలు తప్పవు


సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల కట్టడికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు ఉపసంఘం రెండుసార్లు సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న చర్యలను సమీక్షించినట్లు చెప్పారు. మన రాష్ట్రంలో ఎలాంటి చర్యలు తీసుకుంటే సమర్థవంతంగా ఉంటాయన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. విద్వేషపూరిత, అసభ్య పోస్టుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సోషల్ మీడియా పోస్టులపై 1,384 కేసులు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో 1,067 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. తప్పుడు ప్రచారాల కట్టడికి కొత్త చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు సోషల్ మీడియా వినియోగించకుండా చట్టం తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు.

## బంగారం ధరల పెరుగుదలకు కారణం అదే

భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, అందులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని నిర్మలా సీతారామన్ కోరారు. అమెరికా టారిఫ్ అంశంపై కూడా ఆమె స్పందించారు. వివిధ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల ప్రభావం భారత్‌పై ఎలా ఉంటుందని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ అంశంపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు అవుతుందని అన్నారు.

## మలేషియాలో భారీ భూకంపం

100 కిలోమీటర్ల దూరంలో, 619.8 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంపం తెల్లవారుజామున 12.57 గంటలకు సంభవించింది. ప్రస్తుతం ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం గురించి ఎటువంటి నివేదికలు లేవని అధికారులు తెలిపారు. సునామీ హెచ్చరిక జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మలేషియా వాతావరణ శాఖ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. సబా పశ్చిమ తీరంలో మరియు సారవాక్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో భూకంపం సంభవించినట్లు సమాచారం. సోమవారం తెల్లవారుజామున సింగపూర్‌లో కూడా భూకంపం సంభవించిందని కొంతమంది నివాసితులు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అధికారులు పరిస్థితిపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు.



# ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా

అసెంబ్లీ లాబీల్లో సోమవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియంకు వెళ్లాలా అని జగన్ అంటున్నారు. టీమిండియా ఫైనల్‌కు వెళితే కచ్చితంగా వెళ్తాను. ఆయనకూ (జగన్‌కు) ఓ టికెట్ తీసుకుంటా" అని లోకేశ్ అన్నారు. తాను గతంలో సొంత డబ్బులతోనే మ్యాచ్ చూశానని మరోసారి స్పష్టం చేశారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంపై, జగన్‌పై లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌కు చెందిన సాక్షి మీడియా, భారతి సిమెంట్స్ సంస్థలకు రూ.1000 కోట్ల మేర అడ్డగోలుగా లబ్ధి చేకూర్చారని లోకేశ్ ఆరోపించారు. అయితే, తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ప్రయోజనం కలగలేదని తేల్చిచెప్పారు. హెరిటేజ్ నెయ్యిపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ.. కిలో నెయ్యి మార్కెట్‌లో రూ.1,000కి పైగా ఉంటే, రూ.360కి ఎక్కడైనా దొరికితే అది కల్తీదేనని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే హెరిటేజ్‌పై సెబీకి ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చ జరగాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ విమర్శించారు. నిజంగా చర్చపై చిత్తశుద్ధి ఉంటే, నాలుగు రోజుల పాటు సభా కార్యక్రమాలను ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు.

# టీటీడీకి కేజీ రూ.658. అదే ప్రజలకు కేజీ రూ.560

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం తరఫున విద్య, సాగునీటి ప్రాజెక్టులపై చర్చిద్దామన్నారు. దానికీ అంగీకరించాం. వైజాగ్‌లో గీతం వర్సిటీ పేరు మీద 5 వేల కోట్ల విలువైన భూములు దోచుకోవాలని చూస్తున్నారు. నిన్న మొన్న పెట్టిన స్టార్టప్ కంపెనీలకు 99 పైసలకే కారు చౌకగా భూములు కట్టబెట్టిన వ్యవహారంపైనా చర్చ కోరాం. దీనిపైనా చర్చ జరగబోతోంది. శ్రీవెంకటేశ్వరస్వామి ఫొటోల్ని చెప్పులతో పట్టుకున్నారని సగం ఫుటేజ్ తీసుకొచ్చి హడావిడి చేశారు. ఇవాళ బీఏసీ మీటింగ్ లో పూర్తి ఫుటేజ్ కావాలని కోరాం. అందులో చూస్తే ఆ దృశ్యాలు లేవు. కాబట్టి ఈ వీడియోల్ని ఎలా మార్ఫింగ్ చేశారన్నది చర్చించాలని మండలి ఛైర్మన్‌ను కోరాం.

**ఇందాపూర్ నెయ్యి సరఫరాలో మరో దారుణం :** హెరిటేజ్ వెనుక ఉన్న ఇందాపూర్ డెయిరీ మార్కెట్‌లో కేజీ నెయ్యి రూ.560 ప్లస్ జీఎస్టీకి అమ్ముతూ.. టీటీడీకి మాత్రం అదే కేజీ నెయ్యి రూ.658కు సరఫరా చేస్తున్నారు. దీన్ని బట్టి ప్రజలకు తక్కువ రేటుకు కల్తీ నెయ్యి అమ్ముతున్నారని అనుకోవాలా? లేక టీటీడీకి రూ.658కి అమ్మడం శ్రీవారి సొమ్మును దోచుకుంటున్నట్లా? దీనికి ప్రభుత్వం చెప్పాలి. అందుకే దీనిపై మండలిలో చర్చించాలని కోరాం. మీకు ధనార్జన ఆశ లేకపోతే దేవుడికి సరఫరా చేసే నెయ్యి రూపాయి తగ్గించి ఇవ్వాలి కదా? ఈ అంశంపై చర్చకు పట్టుబడితే ఇప్పటివరకూ తప్పించుకున్నారు.

**రాజమండ్రి కల్తీ పాలు మరణాలు సర్కార్ హత్యలే :** రాజమండ్రిలో పాలు కల్తీ అయి నలుగురు చనిపోవడం, 20 మంది వరకూ ఆస్పత్రిపాలు కావడం దురదృష్టకరం. ఇక్కడ వ్యక్తులకు దీన్ని ఆపాదించడం కంటే ప్రభుత్వ వైఫల్యంగా దీన్ని అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడం, దిగువస్థాయిలో అవినీతి పెచ్చుమీరిపోవడం వల్ల ఈ మరణాలు జరిగాయి. గతంలో కల్తీ సారా మరణాలు చూశాం, కానీ కల్తీ పాలతో జనం చనిపోవడం ఇప్పుడే వింటున్నాం. అన్ని శాఖల్నీ గాలికొదిలేశారు. పచ్చ మీడియా వాస్తవాలు పక్కనబెట్టి ప్రభుత్వాన్ని మోస్తోంది. రాజమండ్రిలో జరిగిన మరణాలు ప్రభుత్వ హత్యలుగానే భావించాలి. కల్తీ చేసిన వారితో పాటు అధికారులపైనా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం మీద భయం లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నామని మండలి ఛైర్మన్ బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు.

# కల్తీపాల మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం

మొదటి పేజీ తరువాయి

పొందుతున్నారు. క్లీనికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వరలక్ష్మీ మిల్క్ డెయిరీ 106 కుటుంబాలకు రోజూ పాల సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ నుంచి వచ్చిన పాలను తాగి అనారోగ్యం పాలయ్యారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇద్దరు వెంటిలేటర్‌పై ఉన్నారు. మరో 8 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ముగ్గురు 70 ఏళ్లకు పైబడిన వారు, ఒకరు 58 ఏళ్ల వయసు వారు ఉన్నారు. బాధితుల నుంచి నమూనాలను తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం ల్యాబ్స్‌కు పరీక్షల కోసం పంపించాం. డెయిరీ నిర్వాహకుడు అద్దాల గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కాసులకు కక్కుర్తి పడి ఈ కల్తీ వ్యవహారానికి పాల్పడితే సీరియస్‌గా తీసుకుంటాం. విచారణ అనంతరం దోషులపై చర్యలు తీసకుంటాం. రాష్ట్రంలో ఎవరైనా కల్తీకి పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండదు...అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**అసెంబ్లీలోని ఛాంబర్‌లో సమీక్ష**

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో పాల వినియోగంతో స్థానికులు అస్వస్థతకు గురవడం, పలువురు మరణించారన్న ఘటన తెలియగానే ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించి ఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయంపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని, మిగిలిన వారందరి నుంచి కూడా నమూనాలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై మరోసారి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, అధికారులతో మధ్యాహ్నం సీఎం చంద్రబాబు సమీక్షించారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, ఫిబ్రవరి 24, 2026


# రాజమహేంద్రవరం అనూరియా కేసులపై మంత్రి దుర్గేష్ ఆరా

**బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశం**



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

రాజమహేంద్రవరంలో ప్రజలను కలవరపెడుతున్న అనూరియా (మూత్ర విసర్జన నిలిచిపోవడం) కేసుల పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా స్పందించారు. ఈ పరిస్థితిపై ఆయన సోమవారం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఫోన్లో సమీక్ష నిర్వహించారు. బాధితులందరికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా యంత్రాం గాన్ని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. ప్రభుత్వం ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని, ప్రజలు ఎవరూ భయాందోళనలకు గురికావద్దని సూచించారు.ఇప్పటికే ప్రత్యేక వైద్య బృందాల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ద్వారా ఈ సమస్యకు గల మూల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే కలెక్టర్, ఎస్పీ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించి, పరిస్థితిని సమీక్షించారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. కల్తీ పాల ఘటన లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఘటనపై విచారణ ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటికే నమూనాలు సేకరించి ల్యాబ్‌లకు పంపించామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.



# జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**- పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని వివిధ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శారదా కళాశాల, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, నియమావళి ప్రకారం జరుగుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పని తీరు, సరైన విధంగా హాజరు నమోదు, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా హాళ్లలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాయడానికి తగిన డెస్కులు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయా అని పరిశీలించారు.మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉన్నందున అనవసరంగా ఎవరూ గుమికూడరాదని, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా, పరీక్షా నియమాలు కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. పరీక్షలను సజావుగా, నిరాటంకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 36,928 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,980 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,908 మంది విద్యార్థులకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరుగుతున్నాయి. తనిఖీల్లో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీ కృష్ణారావుకు ఘన నివాళి

## ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి




అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:

ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అవనిగడ్డ వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి సోమవారం ఉదయం అవనిగడ్డ పట్టణ ముస్లిం సోదరులు ఎం.ఖదీర్ బేగ్, షేక్ బాబావలీ, షేక్ మొగల్ మురాద్ బేగ్, షేక్ బషీర్, షేక్ ఖలీల్, షేక్ ఖాదర్, షేక్ నాగూర్ భాష, అబ్దుల్ మతీన్, ఎండి సాహెబ్, అబ్దుల్ లతీఫ్, షేక్ రబ్బాని, మహమ్మద్ అసతుల్లా, మహమ్మద్ బాజీ, షేక్ హుస్సేన్, మహమ్మద్ వాహేతుల్లా, షేక్ బేగ్, షేక్ యాసిన్, షేక్ మస్తాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ్ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, కూరాకుల శివప్రసాద్, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతామహాలక్ష్మి, డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, ప్రజా సంఘాల కన్వీనర్ నారేపాలెం శంకరరావు, వార్డ్ సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, బషీర్, సోమిరెడ్డి, సీహెచ్ హరినాథబాబు, బడే సుబ్బారావు, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, గుడివాక రాము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# బాబూరావు మృతి పరిశోధక రంగానికి సాహిత్య రంగానికి తీరని లోటు

అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి:



యదనపూడి బాబూరావు

చరిత్ర పరిశోధకుడు బాబూరావుగా పేరొందిన గొప్ప చరిత్ర పరిశోధకుడు యద్దనపూడి విఠల్ వేణుగోపాలరావు (కరణం బాబూరావు) మరణం పరిశోధక రంగానికి సాహిత్య రంగానికి తీరని లోటు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మొవ్వ మండలం యద్దనపూడికి చెందిన బాబూరావు మృతి పట్ల ఎమ్మెల్యే సోమవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. అపూర్వమైన దివిసీమ చరిత్రను వెలికి తీయాలనే తపనతో కృషి చేసిన గొప్ప చరిత్రకారుడు బాబూరావు అని తెలిపారు. కరణీకము వృత్తి చేస్తూ అనుకోని విధంగా చరిత్ర పరిశోధనపై మక్కువ పెంచుకున్నారని తెలిపారు. చరిత్ర పరిశోధనలకు శాసనాలను తెలుసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, అందుకోసం బాబూరావు పట్టుదలతో శాసనాలలో వుండే లిపిని నేర్చుకున్నారని తెలిపారు. దివిసీమ పూర్వ చరిత్ర గ్రంథాన్ని బాబూరావు వ్రాశారని, దివి మహోత్సవాలలో ప్రముఖ గేయ రచయిత, దివిసీమ వాసి వేటూరి సుందర రామమూర్తి, యద్దనపూడి సులోచనారాణి ఉన్న వేదికపై చలనచిత్ర నటి అంజలీదేవి తన చేతుల మీదుగా ఆవిష్కరింపబడిన ఆ గ్రంథం పలువురు చరిత్రకారులచే ప్రశంసలను అందుకుందన్నారు. మొదటిలో 'ప్రజామిత్ర' (బెంగళూరు), బాలమిత్ర, ఆంధ్రపత్రిక, అమ్మ, బాపు, తదితర పత్రికలకు బాబూరావు వ్యాసాలు, కథలు, సీరియల్‌లు, కల్పిత గాథలు వ్రాసేవారని తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# ప్రజాసమస్యలపై సత్వరం స్పందించాలి

**కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం;

ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సానుకూలంగా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డీఎస్పీ శ్రీనివాసరావు లతో కలసి తొలుత ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించి వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక.... మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో ఉద్యోగులకు సంబంధించి 25 అర్జీలు అందగా, ప్రజల నుండి మొత్తం 112 అర్జీలు అందాయి. వాటిలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:గూడూరు మండలం రామరాజు పాలెం గ్రామస్తురాలు గుడిసె చిన్ని తన భర్త నాంచారయ్య 2023 సంవత్సరంలో చనిపోయారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ అర్జీ అందజేశారు.మండల పరిషత్తు ఉప మండల పరిషత్తు కార్యాలయాల్లో అభివృద్ధి కార్యాలయాల్లో పనిచేస్తున్న మండల స్థాయి కంప్యూటర్ ఆపరేటర్లు తమకు గతం ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని కోరుతూ పంచాయతీరాజ్ మండల స్థాయి కంప్యూటర్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు సంయుక్త కార్యదర్శి సౌమ్య తదితరులు కలెక్టర్కు అర్జీ అందజేశారుఉయ్యూరు మండలం కాటూరు గ్రామానికి చెందిన జి మస్తాన్ రావు తాను దివ్యాంగుడినని, కన్ను పోయిందని ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని సదరం సర్టిఫికెట్ కు వెళ్తే టెంపరరీ అని రాశారని తనకు వికలాంగుల పింఛను మం జూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ అంద జేశారు.గుడివాడ మల్లయ్య పాలెం ఒకటవ సచివాలయం పరిధిలో శ్రీకాళహస్తీశ్వర కాలనీ లో నివసిస్తున్న బసవ కుమారి తనకు బాల్యం నుండి ఎడమ కన్ను పూర్తిగా కనపడదని దీర్ఘకాలంగా గుడ్డి కన్నుతో బాధపడుతున్నానని ఏ పని చేయలేకపోతున్నాను అని తనకు విక లాంగుల పింఛను ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతూ అర్జీ అందజేసింది.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మండల స్థాయిలో ఎవరైనా అధికారులు సరిగా పనితీరు కనబరచకపోతే అటువంటి వారిని ప్రతి సోమవారం మధ్యాహ్నం తన వద్దకు తీసుకొని రావాలని జిల్లా అధికారులకు సూచించారు. జనాభా లెక్కల సేకరణ ఏప్రిల్ నెలలో ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అత్యధిక ప్రాధాన్యతతో ఆ ప్రక్రియ చేయవలసి ఉంటుందని, ముఖ్యంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుగా నియమించిన సిబ్బంది ఎవరికి ఎటువంటి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటింటి జాబితా సేకరణ చేపట్టవలసి ఉంటుందన్నారు.ఇంకా ఒక నెల ఉన్నందున ఏ ఇంటికైనా నంబర్లు కేటాయించకపోతే వెంటనే ఆ ఇంటికి సంబంధించి అసెస్మెంట్ తయారు చేసి నంబర్లు కేటాయించాలన్నారు. ఇంకా క్లెయిమ్ చేయని బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఈ కేవైసీ లను వెంటనే అందజేసి ఆ ఖాతాలు చురుకుగా పనిచేసే విధంగా సిద్ధం చేయాలని ఆదేశిం చారు. సమాచార హక్కు చట్టం కింద ఇకపై అర్జీదారులకు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవడం, సమాధానం పంపడం వంటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఆర్టిఐ నోడల్ అధికారిగా డిఆర్ఓ వ్యవహరిస్తారన్నారు. ప్రజా సమాచార అధికారులు నిర్ణీత గడువు 30 రోజుల్లోగా సమాధానం అర్జీదారులకు పంపాల్సి ఉంటుందన్నారు. మీకోసం అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గతంలో ఎన్నోసార్లు చెప్పినప్పటికీ ఇంకా కొందరు అధికారులు పాత పద్ధతిలోనే అర్జిదారుడు ప్రయోజనం పొందినట్లు చూపడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.మరో రెండు రోజుల్లో కలెక్టరేట్ లో మంచి నీటి సీసాల యూనిట్ను ఏర్పాటు చేయబోతున్నామని, అందరికీ కావలసిన గాజు సీసాలతో మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. ఆ తదుపరి కలెక్టరేట్లో ఎక్కడ కూడా ప్లాస్టిక్ సీసాలు కనిపించరాదని హెచ్చరించారు.నగరంలోని సత్యసాయి సేవా సమితి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతి సోమవారము కలెక్టరేట్లో జరిగే మీకోసం కార్యక్రమానికి వచ్చిన అధికారులు, ప్రజలకు ఉచితంగా అల్పాహారం అంద జేయడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛంద కార్యకర్తలు సాయి కృష్ణ, నరేంద్ర, సాయిబాబు, మణికంఠలను శాలువులతో ఘనంగా సత్కరించారు. జిల్లాలో పింఛనుదారులకు సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత రెండు సంవ త్సరాలుగా 1500 దాకా వైద్య ఖర్చుల బిల్లులు పరిష్కారం కాక పెండింగ్లో



ఉండడంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వాటిని ఒక వారం లో గా పరిష్కరించినందుకు జిల్లా పింఛన్దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి రామస్వామి నేతృత్వంలో పింఛన్దారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్ ను, సంయుక్త కలెక్టర్ ను, డిఆర్ఓ ను శాలువలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డ్వామా డి ఆర్ డి ఏ పిడీలు శివప్రసాద్, హరిహరనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జే అరుణ, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేష్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి లక్ష్మణ్ తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఏపీలో వెయ్యి స్టోర్లతో బలోపేతమైన అపోలో ఫార్మసీ

**ఏపీలో వెయ్యి స్టోర్లు, 15 జిల్లాల్లో విస్తరణ, 50వేలకు పైగా మందులు, వెల్‌నెస్ ఉత్పత్తులు, 7 వేల మందికి పైగా ఉద్యోగులు కోటి మందికి పైగా అపోలో సర్కిల్ సభ్యులు, రాబోయే రెండేళ్లలో మరో 150కి పైగా స్టోర్లు**

అనంతపురం ప్రజాభూమి ప్రతినిధి

భారతదేశంలో అతి పెద్ద, అత్యంత విశ్వసనీయమైన ఫార్మసీ నెట్‌వర్క్ అయిన అపోలో ఫార్మసీ.. ఆంధ్రప్రదేశ్‌లో తన వెయ్యో స్టోర్‌ను ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. విశాఖపట్నంలోని ఈ స్టోర్‌ను నగర పోలీసు కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపోలో ఫార్మసీ సీఈఓ పి.జయకుమార్, సీఓఓ బాలమురుగన్ కూడా పాల్గొన్నారు.పోలో ఫార్మసీ దుకాణాలు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని 15 జిల్లాల్లో ఉన్నాయి. వీటన్నింటిలో కలిపి 7 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు 50 వేలకు పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్‌నెస్ ఉత్పత్తులను ఇది అందిస్తోంది. వీటిలో చాలావరకు స్టోర్లు రోజుకు 24 గంటలూ పనిచేస్తాయి. అన్ని జిల్లాలకూ మందులు చాలా వేగవంతంగా అందిస్తూ, అత్యవసరమైన వైద్య సేవలను కూడా ప్రతిరోజూ విస్తరిస్తోంది.ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, "నాణ్యమైన మందులు, ఇతర వెల్‌నెస్ ఉత్పత్తులు అందుబా



టులో ఉండడం అనేది ప్రజారోగ్య రంగంలో చాలా కీలకం. పౌరులకు సమర్థంగా ఈ తరహా వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఈ స్థాయిలో కల్పిస్తున్నందుకు అపోలో ఫార్మసీని నేను అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వారి సేవలు మరింతగా అందించడం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.సీఈఓ జయకుమార్ మాట్లాడుతూ, "భారతదేశంలోనే అత్యంత విశ్వసనీయమై, అందరికీ అందుబాటులో ఉండే ఫార్మసీ నెట్‌వర్క్ రూపొందించే ఈ పయనంలో ఆంధ్రప్రదేశ్‌లో వెయ్యి స్టోర్లకు చేరుకోవడం చాలా కీలకమైన ముందడుగు. రాష్ట్రవ్యాప్తంగా మా ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటున్నాం. తద్వారా ప్రజల నివాస ప్రాంతాల చెంతకే నాణ్యమైన మందులను తీసుకెళ్తున్నాం. రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో మరో 150కి పైగా స్టోర్లను ప్రారంభించాలన్న ప్రణాళికలు ఉన్నాయి. తద్వారా మరింతమందికి మేం చేరువగా వెళ్తాం" అని చెప్పారు. తన సొంత ప్లాట్‌ఫాం అపోలో 24/7 ద్వారా ప్రజలకు కేవలం మందులు అందించడం మాత్రమే కాకుండా.. అపోలో వైద్యులతో టెలికన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ సేవలు, కస్టమైజ్డ్ బీమా సదుపాయాలు కూడా వారి ఇంటి వద్దనే అపోలో అందిస్తోంది.

# అర్జీదారుని సంతృప్తే లక్ష్యం..

**స్పష్టతతో అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపండి:జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కరించడంలో ఆర్జీదారుని సంతృప్తే లక్ష్యంగా స్పష్టతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను అదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డీఆర్వో ఎం లక్ష్మీశ నరసింహంతో కలసి అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతీ ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాల్సిందేనన్నారు. నిబంధనలను పాటిస్తూ ఆర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సమస్యకు సంబంధించిన శాఖ జిల్లా స్థాయి అధికారి ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు స్పష్టతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పారదర్శకంగా పరిష్కారం ఉండాలని, గడుపుతీరిన అర్జీలు ఏ స్థాయిలోను పెండింగ్ ఉండరాదన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా ఆర్డీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 136 అర్జీలు అందగా.. వీటిలోమున్సిపల్ శాఖకు సంబంధించి - 36, పోలీస్- 21, పంచాయతీ రాజ్- 20, డీఆర్డీవ- 10, హౌసింగ్ 6, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం- 5, వైద్య ఆరోగ్యం 5, పౌర సరఫరాలు-3, ఉపాధి -3, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ -3, వ్యవసాయం -2, విద్యుత్-2, అటవీ- 2, జలవనరులు-2, మైన్స్ -2, పర్యాటక -2, ఖజానా -2, సిపివో, విద్య, భూగర్భజల శాఖ, మహిళా శిశు సంక్షేమం, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి, సాంఘీక సంక్షేమం, సాంకేతిక విద్య, జిల్లా గ్రంథాలయాలకు సంబంధించి ఒక్కొక్క ఆర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.

# పరీక్షా కేంద్రాల వద్ద ప్రతిష్టమైన బందోబస్తు

- విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి.
- జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో నిర్వహించ బడుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. పరీక్షలను విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసేలా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణపై జిల్లాలోని పోలీస్ అధికారులకు, ఎస్.హెచ్.ఓ లకు కీలక సూచనలు చేసినట్లు వివరించారు.ప్రతి కేంద్రం వద్ద మహిళా అభ్యర్థుల తనిఖీ కచ్చితంగా ఒక మహిళా పోలీస్ కానిస్టేబుల్/హెడ్ కానిస్టేబుల్ ను నియమించడం జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సంబంధిత మండల మెజిస్ట్రేట్ ల ద్వారా 144 సెక్షన్ అమలు జరుగుతుందన్నారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందిని నియమించారు.ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతినకుండా పరీక్షా కేంద్రాల సమీపంలో లౌడ్ స్పీకర్లు, డీజేలు, ఆర్కెస్ట్రాలు బహిరంగ సభలకు అనుమతి లేదని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.పరీక్షలు ముగిసిన తర్వాత పేపర్లను భద్రంగా స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చే ప్రక్రియలో ఎస్కార్ట్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన ఆకాంక్షించారు.ఏలూరు చుట్టుప్రక్కల ప్రాంతాలలో నివాసం ఉంటూ ఏలూరులో నిర్వహించే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల విద్యార్థులు పరీక్షలకు హాజరైన సమయాలలో ఏదైనా ఆలస్యం జరిగిన యెడల వారి యొక్క సౌకర్యార్థం ఏలూరు పాత బస్టాండ్ వద్ద ఫైర్ స్టేషన్ వద్ద, బస్టాండ్ ప్రాంతాలలో పోలీసు వాహనాల ద్వారా సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరవేయడానికి ఏర్పాట్లు చేసినట్లుగా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరారీలో ఉన్న మర్డర్ కేసు ముద్దాయి అరెస్ట్

-ఎస్ఐ శుభ శేఖర్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లాఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం. 20/2009, సెక్షన్ 302, 120(B) r/w 34 ఐపీసీ కింద నమోదైన హత్య కేసులో 12 సంవత్సరాలుగా పరారీలో ఉన్న -3 ముద్దాయి అలవాల బాబ్జీ ఏ బాబీని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు. కేసులో బెయిల్ పై విడుదలైన అనంతరం 2014 నుండి కోర్టు విచారణలకు హాజరు కాకపోవడంతో నూజివీడు 15వ అదనపు జిల్లా కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, అప్పటి నుండి అతడు పరారీలో ఉన్నాడు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ పర్యవేక్షణలో ప్రత్యేక బృందం గుంటూరు ప్రాంతంలో గాలింపు చేపట్టి, గుంటూరు పట్టణంలోని శనివారపేట ప్రాంతంలో వేరే పేరుతో సంచరిస్తున్న ముద్దాయిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడే అలవాల బాబ్జీ అని నిర్ధారించారు. ముద్దాయిని కోర్టులో హాజరుపరచి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## పర్యావరణానికి ప్లాస్టిక్ వాడుకోవద్దు



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సత్రంపాడు చెట్టు సెంటర్ వద్ద ఉన్న దుకాణదారులు,తోపుడు బండ్లపై వ్యాపారం చేసే చిరు వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం,భూమి,సారవంతత ,తగ్గడం,జంతువులకు, మానవులకు కలిగే ఆరోగ్య సమస్యలు వంటి అంశాలను విద్యార్థులు వివరించారు.ఈ సందర్భంగా వ్యాపారులకు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి,బదులుగా వస్త్ర సంచులు మరియు,పునర్వినియోగ సంచులను ఉపయోగించాలని సూచించారు.ప్రజలు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే హరిబాబు,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

మండలంలోని బడుగువాని లంక గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బూసి విద్య ప్రసన్న నేతృత్వంలో సోమవారం ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథులుగా కాకినాడ సత్యం స్టడీ సర్కిల్ అధినేత బూసి విద్యాసాగర్ హాజరయ్యారు. గతంలో నిర్వహించిన కంటి పరీక్షలలో గుర్తించిన దృష్టి లోపాలున్న సుమారు 36 మంది రోగులకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్ విద్య ప్రసన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు చేరేలా చేయడం తమ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం చేపడతామని తెలిపారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, వాళ్ళ కష్టపడి సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తూ ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పుకు దారి తీస్తాయన్నారు. ముఖ్యంగా రైతుల కంటి పరీక్షలకు ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చేస్తున్న సేవలు విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలూరి గోవిందు, వీర సత్యనారాయణ, గట్టి సుబ్రహ్మణ్యం, సింగవరపు సూరిబాబు, లేళ్ల ఆదినారాయణ, ముప్పిరిఎర్రియ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పరవశంలో కైలాస గౌరి నోములు

-ఆగిరిపల్లిలో ఆర్యవైశ్య మహిళల ఆధ్యాత్మిక ఉత్సాహం

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



శ్రీ గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం కైలాస గౌరి నోములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు సమూహంగా పాల్గొని పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, దీపారాధనలు ఘనంగా జరిపారు. అనంతరం నోము కార్యక్రమాన్ని ప్రారంభించి, నోము కథను శ్రద్ధగా విని వాయనములు ఇచ్చిపుచ్చుకున్నారు. వివాహిత మహిళలు తమ భర్తల ఆయురారోగ్యాలు, కుటుంబ ఐశ్వర్యం, సౌభాగ్య వృద్ధి కోసం ఈ నోమును ఆచరిస్తారని పెద్దలు తెలిపారు.అలాగే నిమ్మళ్ల నోములు, పువ్వు తాంబూలం, పండు తాంబూలాల నోములు నిర్వహించి కుటుంబ శాంతి, సంతాన సౌఖ్యం కోసం ప్రార్థనలు చేశారు. పసుపు, కుంకుమ, పూలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, కైలాస గౌరి నోముల ఆచరణతో కుటుంబ సమగ్రత పెంపొందుతుందని, మహిళలలో ఆధ్యాత్మిక చైతన్యం బలపడుతుందని తెలిపారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య, బ్రాహ్మణ మహిళలు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాద పంపిణీ చేసి కార్యక్రమాన్ని భక్తి వాతావరణంలో ముగించారు.

## దెందులూరు నియోజకవర్గంలో లారీ ఓనర్ల ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



దెందులూరు నియోజకవర్గంలో లారీ ఓనర్లు, డ్రైవర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రావలసిన లోడులను పక్క నియోజకవర్గాల లారీలకు కేటాయిస్తూ, స్థానిక లారీ ఓనర్లను ఉపాధి లేకుండా చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో దెందులూరు నియోజకవర్గ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణారావు, కార్యదర్శి ఆళ్ల కార్తీక్ ఆధ్వర్యంలో లారీ ఓనర్లు, డ్రైవర్లు వంగూరు సివిల్ సప్లై గోదాముల వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు.వారి ప్రకారం, దెందులూరు నియోజకవర్గంలో సుమారు 200 లారీల ఓనర్లు, డ్రైవర్లు ఖాళీగా ఉన్నప్పటికీ, ఏలూరులో జరిగే లోడులకు స్థానిక లారీలను అనుమతించడం లేదని,అదే సమయంలో దెందులూరులోని సివిల్ సప్లై గోదాముల్లో కూడా ఏలూరు ప్రాంతానికి చెందిన లారీలను ఉపయోగించడం అన్యాయం అని పేర్కొన్నారు.అలాగే, దెందులూరు నియోజకవర్గానికి స్వంత యూనియన్ ఉన్నప్పటికీ, యూనియన్ లేని పక్క నియోజకవర్గాల లారీలను వంగూరు ఎఫ్సీఐ గోదాముల్లో బియ్యం లోడ్ల కోసం వినియోగించడం చాలా దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విధంగా సివిల్ సప్లై శాఖ అధికారులు వ్యవహరించడం బాధాకరమని, వెంటనే తగిన చర్యలు తీసుకుని స్థానిక లారీ ఓనర్లకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే తమ ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు లారీ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ఆశలకు మోసపోవద్దు

-ఎస్ఐ శుభశేఖర్



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి


ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకుని వాట్సాప్ ద్వారా భారీ లాభాలు వస్తాయని నమ్మబలికి సుమారు రూ.21 లక్షల మోసం చేసిన ఘటనపై ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ హెచ్చరించారు. సోషల్ మీడియా ఖాతా ద్వారా ఆర్థిక సహాయం పేరుతో పరిచయం ఏర్పరుచుకుని, తరువాత వ్యక్తిగత నంబర్కు మారి చిన్న మొత్తాలు పంపితే పెద్ద మొత్తంలో డబ్బు జమ చేస్తామని నమ్మబలికినట్లు తెలిపారు. ప్రారంభంలో తక్కువ మొత్తాలు పంపించి నమ్మకం కల్పించి, అనంతరం పలుమార్లు డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు వెల్లడించారు.బంధువుల సూచనతో మోసపోయిన విషయం గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. అపరిచితుల మాటలకు లోనుకాకుండా, ఎవరైనా ఆన్లైన్లో డబ్బు పంపమని కోరితే వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లావాదేవీలు జరిగితే 1930కు కాల్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్సై శుభశేఖర్ సూచించారు.

అక్షర ఆంధ్రలో అభ్యాసకులు పరీక్షల్లో నూటికినూరు శాతం విజయం సాధించి,

## ఏపీలో మొదటి స్థానంలో నిలిచేలా సమిష్టి కృషి చెయ్యాలి

- వయోజన అభ్యాసకులకు 28వ తేదీ ప్రీ ఫైనల్ పరీక్షలు, 29వ తేదీన ఫైనల్ పరీక్షలకు తగిన ఏర్పాట్లు పూర్తి చెయ్యాలి.
- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం అక్షర ఆంధ్ర కార్యక్రమం వయోజన అభ్యాసకులకు 28వ తేదీన ప్రీ ఫైనల్ పరీక్షలు, 29వ తేదీన ఫైనల్ పరీక్షలకు తగిన ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వయోజన అభ్యాసకులకు 28వ తేదీ ప్రీ ఫైనల్ పరీక్షలు, 29వ తేదీన ఫైనల్ పరీక్షలకు 97,200 మంది వయోజన విద్యా అభ్యాసకులు హాజరు అవుతున్నారని, సుమారు 3,350 సెంటర్లు ఏర్పాట్లు చేసామన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలు, ఫైనల్ పరీక్షలు వేరువేరుగా ఒక్కొక్క రోజునే జరిగే ఈ పరీక్షలకు అని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అక్షర ఆంధ్ర అభ్యాసకులు నూటికినూరు శాతం హాజరు అయ్యి అందరూ విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ లో మొదటి స్థానం నిలిచేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు.ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు జి.సి.హెచ్.ప్రభాకర్, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిఆర్డీఏ పిడి టి.వి.విజయలక్ష్మి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడులు అరికట్టాలి

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



కర్నూలు జిల్లాలో న్యాయవాది పవన్ కుమార్ పై జరిగిన దాడిని ఆలమూరు బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం కర్నూలు జిల్లా కర్నూలు పోలీస్ స్టేషన్లో సిఐ విక్రమసింహా న్యాయవాది పవన్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దాడి చేసిన ఘటన న్యాయవాదుల వర్గాలను కలిచివేసిందని వారు పేర్కొన్నారు. సోమవారం న్యాయవాది వేమగిరి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలమూరు కోర్టులో విధులు బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తూ కోర్టు ప్రాంగణంలో నిరసన తెలిపారు. సిఐ విక్రమసింహా పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యో గం నుండి సస్పెండ్ చేయాలని కోరారు. న్యాయవాదుల భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని, న్యాయవ్యవస్థపై దాడులను సహించబోమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె భీమశంకరం, కార్యదర్శి జి రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ఎం కృపావరం, జాయింట్ సెక్రటరీ బి మహాలక్ష్మి, ట్రెజరర్ ఏ గోవిందరాజు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## లంకలకోడేరులో రూ. 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలకు శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో సిమెంటు రహదారులు, డ్రైనేజీలకు ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలో కూటమి నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం సర్పంచ్ చొప్పల రజని ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్ రావు, నీటి సంఘం అధ్యక్షులు ఇంటి శ్రీరాములు, సొసైటీ అధ్యక్షుడు వడ్లే సోమ చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ కామిశెట్టి స్వామి అయ్యప్ప నాయుడు, ఏ ఎం సి డైరెక్టర్ నీలం తాతాజీ,నెకంటి ఆదినారాయణ, నల్ల మోతు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

- కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో

## సజావుగా జరిగేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాల సోమవారం ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, ప్రశ్నాపత్రాలు భద్రత, సీసీ కెమెరాలు పర్యవేక్షణ, హాల్ టికెట్ల పరిశీలన, పరీక్షా కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు, వైద్యశిబిరం వంటి అంశాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 56 ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాలు 34,615 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు వ్రాయుచున్నారని తెలిపారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమున ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాలు పరిసరాల్లో 144 సెక్షన్ అమలు, మొబైల్ ఫోన్ల వినియోగంపై నిషేధం, బయోమెట్రిక్ హాజరు నమోదు వంటి చర్యలు సక్రమంగా అమలు అవుతున్నాయా లేదా పరిశీలించామన్నారు. అన్ని సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించామని తెలిపారు. అధికారులకు సూచనలు జారీ చేసి, సమన్వయంతో పనిచేసి ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐవో) కూరపాటి యోహాన్, తహశీల్దార్ కె.గాయత్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కార్మికుల వేతనాలు పెంచాలి... సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు**

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడి కార్మికుల నిరాహార దీక్షని యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు పండ కృష్ణయ్య. సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచాలి. ఏదైతే సమ్మె కాలంలో అంగన్వాడీలు చేస్తున్నటువంటి సమ్మె టెంట్లు దగ్గరికి ఈ కూటమి నాయకులు వెళ్లి మేము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సమ్మె కాలంలు ఇచ్చిన హామీలు అన్ని కూడా



నెరవేర్చమని ఆరోజు అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు అంగన్వాడి సమస్యలు మీద ఏ ఒక్క రోజు కూడా మాట్లాడిన దాకా లేవని అన్నారు. అంగన్వాడి కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ ఉన్న వర్కర్ల అందరిని కూడా మెయిన్ సెంటర్ గా మార్చాలి. గాడ్యూటీ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలి వేతనాలతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి.

అంగన్వాడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలి. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలి. లబ్ధిదారులకు బియ్యం పప్పు ఆయిల్ కందిపప్పు పాలిటీలు పెంచాలి మెనూ చార్జీలు పెంచాలి. ప్రభుత్వమే గ్యాస్ సరిపడా చేయాలి. అని అన్నారు. అనంతరం యుటిఎఫ్ చింతూరు మండల ప్రధాన కార్యదర్శి భోగ ముత్తయ్య మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులు చేస్తున్నటువంటి నిరాహార దీక్షలకి యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కోకన్వీనర్ కారం సుబ్బారావు అంగన్వాడీ కార్మికులు నూకరత్నం. చిట్టమ్మ. వెంకటరమణ. దుర్గ. విజయ. వసంత.సత్యవతి. స్వరూప. సరిత తదితరులు కార్మికులు పాల్గొన్నారు

# ఎస్టీ సబ్ ప్లాన్ డిమాండ్స్‌పై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

సోమవారం అసెంబ్లీ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులపై మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్టీలకు సంబంధించి మొత్తం రూ.24,908 కోట్ల భారీ నిధులు కేటాయించినందుకు గిరిజనుల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత ఆర్థిక సంవత్సరమైన 2025--26లో ఎస్టీల అభివృద్ధి కోసం రూ.8,158 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది ఎస్టీ కాంపోనెంట్ కింద రూ.9,190 కోట్లు కేటాయించడం ద్వారా సుమారు రూ.1,031 కోట్లు అదనంగా పెంచినట్లు తెలిపారు. ఇది గిరిజన సంక్షేమంపై కూటమి ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నదని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల పేరుతో గిరిజనులను మోసం చేశారని, 16 సంక్షేమ పథకాలు నిలిపివేసి గిరిజనులకు అన్యాయం చేశారని విమర్శించారు. జీవో నం. 03పై రివ్యూ పిటిషన్లు కూడా వేయకుండా నిర్లక్ష్యం చేశారని, గిరిజనులకు చెందిన సుమారు 3.50 లక్షల ఎకరాల



భూమి స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల భూ రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. గాలికి వదిలేసిన గిరిజన కుటుంబాలకు ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేస్తోందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గిరిజనుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

## చింతలపూడి నియోజవర్గంలో ప్రధాన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టండి

**ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం టి కృష్ణ బాబును కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

చింతలపూడి నియోజకవర్గంలో గడిచిన రెండు దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని ప్రధాన వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయించాలని సోమవారం సచివాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం టి కృష్ణ బాబు ని ఎమ్మెల్యే రోషన్ కుమార్ కోరారు.జంగారెడ్డిగూడెం మండలం జంగారెడ్డిగూడెం - నర్సన్నపాలెం వై జంక్షన్ ప్రధాన రహదారిపై బైనేరు వంతెన మరియు శ్రీనివాసపురం- పందిరి మామిడిగూడెం నడుమ పట్టణ పాలెం వంతెన , కామవరపుకోట లింగపాలెం మండలాలను కలిపి గుండేరు వంతెన ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ వినతి పత్రం ఇచ్చారు.ఈ మేరకు తక్షణమే చర్యలు చేపడతామని కృష్ణ బాబు పానుకూలంగా స్పందించారు.

## నూతనంగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన ఎన్.బాలసుబ్రహ్మణ్యం

**శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.**



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

విజయవాడ ఏపీఎస్ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఆర్టీసీ వైస్ చైర్మన్, ఆర్టీసీ ఎండిగా ఎన్. బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని ఈరోజు ఆర్టీసీ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏజెన్సీలో విచ్చలవిడిగా మెడికల్ షాపులు

## ఆకస్మిక తనిఖీలకు సిద్ధమైన ఔషధ అధికారులు..!!

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏజెన్సీ ప్రాంతాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న ఔషధ దుకాణాలు మరియు ఆర్‌ఎంపీల నిర్లక్ష్య వైద్యాన్ని అరికట్టేందుకు ఔషధ తనిఖీ అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం. ప్రత్యేకంగా పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నడుస్తున్న కొన్ని మెడికల్ షాపులు, ఆర్‌ఎంపీల క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిసింది.ఏజెన్సీ ప్రాంతాల్లో నియమావళి పాటించకుండా నడుస్తున్న ఔషధ దుకాణాలు, అనధికార వైద్య సేవలు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, ఇటువంటి నిర్లక్ష్య వైద్య విధానాలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టనున్నట్లు సమాచారం...?ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని అనుమతులు లేని మెడికల్ షాపులు, ఆర్‌ఎంపీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే జంగారెడ్డిగూడెం గ్రామంలో ఏసీబీ అధికారులు దాడుల నేపథ్యంలో ఏజెన్సీ దారులు ఏసీబీ అధికారుల




ను పోలీసులను కూడా అడ్డగించారు అంటే వీరి దందా ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఏ క్షణంలో ఏ ఏ తనిఖీలు జరుగుతాయని ఒక పక్కన బిక్కు బిక్కుమంటూనే గాంభీరం ప్రదర్శిస్తున్నారు. ఏది ఏమైనా తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లయితే ఇంత గందరగోళం నెలకొనలేదన్నది సత్యం. ఔషధ నియంత్రణ బోర్డులు ప్రత్యేక దృష్టి సారించాలని ఏ ప్రాంతపు వాసులు కోరుతున్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

## రిలే నిరాహార దీక్షలు చేపట్టిన అంగన్వాడీలు.

**ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం**

తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దానిలో భాగంగా డాక్టర్ ఈమేరకు సోమవారం చేపట్టిన దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం అంగన్వాడి జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు వీరలక్ష్మి ప్రారంభించారు. రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణీలు బాలింతలకు, చిన్నపిల్లలకు అంగనవాడి వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. ఒక ప్రక్కన ఎమ్మెల్యేలకు జీతాలు,అలవెన్స్ పెంచుకుంటూ పోతున్న ఈ ప్రభుత్వం చిరు ఉద్యోగులైన అంగన్వాడీలకు పెంచకపోవడం దారుణం అన్నారు. అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు. ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం మినిట్ కాపీ ఇచ్చారని గుర్తు చేశారు కానీ ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా జీతాలు పెంచకపోవడం అన్యాయమని ఇప్పటికైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కోరారు.

2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారని కానీ నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చట్టం అమలు చేయడానికి గైడ్లైన్స్ రూపొందించలేదని పేర్కొన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 1810 మిని వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలన్నారు. గ్రాడ్యుటీ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ వ్యత్యాసం లేకుండా అందరికీ అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు, క్వాంటిటీ పెంచాలి. మెనూ ఛార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సర్ఫరా చేయాలన్నారు. ప్రీ స్కూలు బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి అన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలన్నారు. ఈ దీక్షలో నాయకులు శ్రీదేవి , సూర్యకుమారి, వెంకటరత్నం, దుర్గ,జహ్రా, లక్ష్మీరత్నం, గుంటీదేవి, కనకదుర్గ అంగన్వాడీలు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్ఆర్ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండు రమేష్ బాబు పెదనాన్న సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకుడు రిటైర్డ్ ఎలక్ట్రికల్ లైన్ ఇన్స్పెక్టర్ మెండు నాగేశ్వరరావు అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి



నివాళులర్పించారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన అమలాపురం జడ్పిటిసి సభ్యులు పందిరి హరి గోపాల్ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి సరేళ్ల రామకృష్ణ గన్నవరం మాజీ జడ్పిటిసి సభ్యులు మాకే దేవి వరప్రసాద్ మెండు త్రిమూర్తులు నాగవరపు వెంకటేశ్వరరావు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## బీజేపీ జిల్లా సభ్యుడిగా వేరుకొండ

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా భారతీయ జనతా పార్టీ సభ్యులు వేరుకొండ దుర్గా ప్రసాద్ నియమితులయ్యారు.దుర్గాప్రసాద్ గతంలో పార్టీలో నర్సాపురం పార్లమెంటు మీడియా కన్వీనర్‌గా,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్, పాలకొల్లు సభ్యత్వ నమోదు ఇన్ ఛార్జ్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా పదవులు నిర్వహించారు. స్థానిక శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ పాలక మండలి సభ్యునిగా సేవలందించారు.ప్రస్తుతం హృదయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించిన జిల్లా కమిటీ,పట్టణ కమిటీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అగ్నిప్రమాదం రెండిళ్లు పూర్తిగా దగ్ధం

**ప్రజాభూమి ప్రతినిధి- వి.ఆర్.పురం**



మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో సోడే శరత్ కుమార్, సోడె సరోజినిలకు చెందిన రెండిళ్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో వీరంతా వ్యవసాయ పనులు చేసుకొనేందుకు పొలానికి వెళ్ళి ఉండగా సాయంత్రం వారి ఇళ్లలో విద్యుత్తు షార్టుసర్క్యూట్తో వల్ల అకస్మాత్తుగా మంటలు రావడం తో క్షణాల్లో అంతా మంటలు వ్యాపించి రెండు ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. కూనవ రం నుంచి అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది. ఆర్ ఐ రామకృష్ణ, వీఆర్వో రమాదేవి, బాధిత కుటుంబాలను పరామర్శించి, మొత్తం రూ.ఏడు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందనీ అంచనా వేసి, తక్షణ సాయంగా బియ్యం పంపిణీ చేశారు.

## అగ్ని ప్రమాద కుటుంబాలకు టిడిపి మండల కమిటి నిత్యావసరాలు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

ఆదివారం సాయంత్రం విద్యుత్తు సార్టు సర్క్యూట్ కారణంగా మొద్దులగూడెం (తోటపల్లి) గ్రామానికి చెందిన సోడే శరత్ కుమార్, సోడే సరోజిని ఇళ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు సోమవారం టిడిపి మండల కమిటీ బృందం ఆధ్వర్యంలో నిత్యాసరాలు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులుమాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు మాట్లాడుతూ ఘటన బాధాకరమని అన్నారు. విద్యుత్ సమస్య లోవోల్టేజి తోనే ఇలా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం సంభవించిందని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పవర్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సిద్ధార్థ సవలం రాజేంద్రప్రసాద్, బొర్రా నరసింహారావు, బీరక సూర్య ప్రకాశరావు, పాయం రామారావు, కోట్ల శ్రీనివాస్, బి. విష్ణుచంద్ర శేఖర్ గ్రామస్తులు బాధితులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణం ఎనిమిదో వార్డ్ గంగుమళ్ల వారి వీధిలో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ డీఈ శ్రీకాంత్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఈ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో ఇప్పటికే పలు వార్డుల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామని వివరించారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు , కవల నానాజీ, కూటమి పార్టీ నాయకులు, వార్డు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకి విస్తృతమైన ఏర్పాట్లు

- మార్చి 16 నుంచి ఏప్రిల్ 01 వరకు పరీక్షలు నిర్వహణ.
- ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న 24,019 మంది అభ్యర్థులు.
- 11,815 మంది బాలురు, 12,204 మంది బాలికలు పరీక్షలకు సిద్ధం.
- జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.
- జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ ఎస్.ఎస్.సి. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచెయ్యాలని దిశానిర్దేశం చేశారు. పరీక్షా కేంద్రాలు వద్ద తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్, భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు రవాణా, భద్రపరిచే విధానం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వైద్యశాఖ ద్వారా అత్యవసర వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు మార్చి-2026 16-03-2026 నుండి 01-04-2026 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించ బడనున్నాయని అన్నారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని, ఈ పరీక్షలకు మొత్తం 24,019 మంది అభ్యర్థులు నమోదు కాగా, అందులో రెగ్యులర్ విభాగంలో బాలురు 11,117 మంది, బాలికలు 11,873 మంది కలిపి 22,990 మంది హాజరు కానున్నారని, ఒకసారి ఫెయిల్ అయ్యి మరల పరీక్షకు హాజరయ్యే బాలురు 698 మంది, బాలికలు 331 మంది కలిపి 1029 మంది హాజరు కానున్నారు. మొత్తం గా బాలురు 11,815 మంది, బాలికలు 12204 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలు 133 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 133 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 133 మంది డిపార్ట్మెంటు అధికారులు, 3 అదనపు డిపార్ట్మెంటు అధికారులు,62 మంది కస్టోడియన్స్



అధికారులు, 6 మంది ఫ్లేయింగు స్క్వాడ్లు బృందాలు, 11 మంది రూటు అధికారులు, 11 మంది సహాయ రూటు అధికారులు నియమించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఏపీ ఓఎస్ఎస్ వోకేషనల్ పబ్లిక్ పరీక్షలు ఇంటర్మీడియట్ 2.3.2026 నుంచి 13.3.2026 వరకు ఉదయం 9 గంటలు నుండి మధ్యా



హ్నం 12 గంటలు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.4 కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షలకు 736 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.ఏపీ ఓఎస్ఎస్ వోకేషనల్ పబ్లిక్ పరీక్షలు ఎస్ఎస్సి పరీక్షలు 16.3.2026 నుంచి 28.3.2026 వరకు ఉదయం 9.30 గంటలు నుండి మధ్యాహ్నం 12.30 గంటలు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 11 కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షలకు 803 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తం ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి ఒకేషనల్ కోర్సులో పరీక్షలకు 1539 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
మంగళవారం 24 ఫిబ్రవరి 2025

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీఎస్పి శ్రీనివాస్, వసంతబాబు, ఎస్డీసిలు రామ్మోహన్, పద్మావతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జీదారులతో జిల్లా కలెక్టర్ సావధానంగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులోభాగంగా ప్రజల నుంచి 696 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారం అత్యంత నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అర్జీలను పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా వారితో మాట్లాడి అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీలను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి మల్లికార్జున, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి రవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, మైన్స్ డిడి ఆదినారాయణ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టం వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద దిక్కులా ఆదుకుంటున్నారు

**-సీఎంఆర్ఎఫ్ ద్వారా 20నెలల్లో 304కుటుంబాలను ఆదుకున్నాం**
**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్**
**-తాజాగా 20మందికి రూ.15లక్షల చెక్కుల పంపిణీ**

ప్రజా భూమి, ధర్మవరం



కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద దిక్కులా అండగా నిలుస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని పలు కుటుంబాల వారికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. నాలుగు మండలాలు, ధర్మవరం పట్టానికి చెందిన 20మందికి రూ.15లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కష్ట సమయాల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని సీఎం సహాయనిధి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారన్నారు. ఈ 20నెలల్లో తమ ద్వారా 304మందికి రూ.2.30కోట్ల మేర సాయం అందిందన్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఇంత పెద్ద మొత్తంలో సాయం అందలేదన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. వైద్య పరంగా ఏ కష్టం వచ్చినా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# రైల్వే రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

**-నాణ్యతపై దృష్టి సారించాలని సూచనలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రైల్వే రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పరిశీలించారు. ఆయన తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్ల పనులలో భాగంగా రైల్వే రోడ్డును 70 అడుగులతో రెండవ విడతలో భాగంగా విస్తరణ పనులు పూర్తి చేసి పల్లా రెసిడెన్సీ నుండి బాలాజీ సర్కిల్ వరకు క్రొత్త రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దీనివలన ప్రజలకు చాలా సౌకర్యవంతంగా మారనుందని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో వార్డులను అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘువేంద్ర, మునిసిపల్ డి.ఈ.ఈ. మదన్ కుమార్, ఏ.ఈ. జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎల్. రోడ్డు విస్తరణకు సన్నాహాలు

**-అధికారులతో చైర్మన్ చర్చలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ధనలక్ష్మి రోడ్డు విస్తరణకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రహదారి 20 అడుగుల లోపు ఉండడంతో దాన్ని 40 అడుగులకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం. ఇందులో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తన చాంబర్ లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధనలక్ష్మి రోడ్డు నుండి బాలాజీ సర్కిల్ మీదుగా ధర్మపురం బైపాస్ వరకు 40 అడుగుల రోడ్డు విస్తీరణ చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి, హిందూపురాన్ని సుందరీకరణ చేయబోతున్నామని తెలిపారు. త్వరలోనే డి.ఎల్. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-ప్రత్యేక ఆర్టీసీ బడి బస్సులను ఏర్పాటు చేయాలి**

**-విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యుయూ) జిల్లా అధ్యక్షులు బాబావలి కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష రాసేందుకు సరైన తరగతి గదులను, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే గదులలో ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష రాసేందుకు వివిధ గ్రామాల నుండి, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రత్యేక బస్సులను చేయాలని కోరారు. అదేవిధంగా ఆటోలలో వచ్చే విద్యార్థులు పరిమితికి మించి ఎక్కకుండా సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ విద్యార్థి సంఘం తరపున తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నందీష్, అనుదీప్, మహేష్, నాగేంద్ర నాజీర్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు 50 శాతం నిధులు కేటాయించి

**రైతాంగాన్ని ఆదుకోండి - కౌలు రైతు జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు.**

ప్రజాభూమి, పుట్లూరు.




ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిల్లుపులో భాగంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పుట్లూరు మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు గారు హాజరైనారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు ఫిబ్రవరి 14వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026బి 27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ రైతాంగాన్ని, ముఖ్యంగా కౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసింది. 3.33 లక్షల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టారు కానీ వ్యవసాయం.వ్యవసాయ అనుబంధ రంగాలకు కేవలం 53,752 కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉంది. ఈ మొత్తం బడ్జెట్ లో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 50 శాతం కేటాయించాలని అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి గతంలో 9400 కోట్లు ఉండగా ప్రస్తుతం 6,660 కోట్లకు తగ్గించారు. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ స్థాయిలో భూములు సాగు చేస్తున్నటువంటి కౌలు రైతుల ప్రస్తావనే ఈ బడ్జెట్ గమనార్హం. కనుక ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పైన చొరవ చూపి రాష్ట్రం మొత్తం బడ్జెట్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు 50% కేటాయించి వ్యవసాయ రంగానికి ప్రత్యేకంగా కనీసం 10% నిధులను కేటాయించాలని గత మరియు ప్రస్తుత సంవత్సర అన్నదాత సుఖీభవ పథకం బకాయిలు సుమారు రూ" 27,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని భూమిలేని కౌలు రైతులకు రావాల్సిన సుమారు 3500 కోట్లు బకాయిలను వెంటనే వారి ఖాతాల్లోకి జమ చేయాలని ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు రైతు చట్టాన్ని తీసుకురావాలని ధరల స్థిరీకరణకు 3000 కోట్లు వడ్డీ రాయితీకి 2000 కోట్లు మరియు ఉచిత పంట బీమాకు 2000 కోట్లు కేటాయించాలని మైనర్ ఇరిగేషన్ పనులకు కనీసం ఐదువేల కోట్లు కేటాయించాలని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నిర్వాసితుల సమస్యల పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని ఆత్మహత్యలు చేసుకున్న రైతులు కుటుంబాలకు తక్షణమే ఎక్స్గ్రేస్ యా చెల్లించి వారిని ఆదుకోవాలని కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచేలా ఒత్తిడి చేయాలని రాష్ట్రానికి వెన్నుముక అయినటువంటి రైతాంగం ఆర్థికంగా కృంగిపోకుండా ఉండాలంటే ప్రభుత్వము ఈ అంశాలను పుణపరిశీలించి బడ్జెట్లో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షుడు ఎన్ గోపాలకృష్ణ మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, మండల గౌరవాధ్యక్షులు భుసగాని చిన్ని కృష్ణుడు యాదవ్,రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ చిన్నకుల్లాయప్ప, మండల కమిటీ నాయకులు బి ఓబుల్ రెడ్డి, సత్తార్ విజయ్ కుమార్ యాదవ్, రైతులు రాజా,ఎం.పూలరంగడు, మారుతి కుమార్, కుళ్లాయప్ప, నాగప్ప, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం... వార్డు స్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ

**ధర్మవరం 11వ వార్డులో కలుషిత నీటి సమస్యకు త్వరిత పరిష్కారం దిశగా చర్యలు**

**పైప్లైన్ మార్పులు -- శుద్ధమైన నీటి సరఫరా కోసం ప్రత్యేక చర్యలు**

ప్రజా భూమి ధర్మవరం





ధర్మవరం పట్టణంలోని 11వ వార్డులో తలెత్తిన తీవ్ర మంచినీటి సమస్య, పారిశుధ్య లోపాలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిగణనలోకి తీసుకుని, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించారు. పైపుల ద్వారా సరఫరా అవుతున్న మంచినీటిలో సెప్టిక్ ట్యాంకుల లీకేజీ కలిసి పోవడంతో స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే పోస్ట్ ఆఫీస్ పరిసర ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడిందని ఆయనకు సమాచారం అందింది. హరీష్ బాబు వెంటనే స్పందించి, సోమవారం మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శాంసన్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. పైపులైన్లలో ఎక్కడెక్కడ లీకేజీ జరుగుతుందో పూర్తి స్థాయిలో గుర్తించి, అవసరమైతే పాత పైప్లైన్లను మార్చి, శుద్ధమైన మంచినీరు మరియు ఉప్పునీటి సరఫరాను నిర్దిష్ట సమయాల్లో ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పోస్ట్ ఆఫీస్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించేలా మున్సిపల్ సిబ్బందితో శుభ్రపరిచే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...., ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమస్య తీవ్రతను పూర్తిస్థాయిలో పరిశీలించి, దీర్ఘకాలిక పరిష్కారం కోసం రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్మికులు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కేసీ చంద్రమౌళి, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి ఒలింపియాడ్ పరీక్షకు రిషి విద్యాలయ విద్యార్థుల అర్హత

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయాకి చెందిన విద్యార్థులు వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి ఒలింపి యాడ్ పరీక్షకు అర్హత సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఈ పరీక్షలు నిర్వహించిన మూడు రౌండ్లను విజయవంతంగా పూర్తి చేసి తమ ప్రతిభ, కృషి, పట్టుదలను చాటుకున్నారు. 6వ తరగతి జతిన్ కుమార్, కె.గగన్ గీత్, నిఖిల్ సాయి, 7వ తరగతి ఆదిత్య సాయి, హర్షవర్ధన్ నాయక్, మధు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. "మా విద్యార్థులు ప్రతీ పోటీలో ముందుండాలని, వేదిక్ మ్యాథ్స్ ద్వారా గణితంలో మెరుగైన నైపుణ్యాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాము" అని తెలిపారు. సీఈఓ రవీంద్ర మాట్లాడుతూ.. విద్యార్థులను అభినందిస్తూ, "ఇది కేవలం ఆరంభం మాత్రమే. రాష్ట్ర స్థాయిలో కూడా రిషి విద్యాలయ విద్యార్థులు ప్రతిభ చాటాలని ఆశిస్తున్నాము అన్నారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప్ సింగ్ మాట్లాడుతూ.. "విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల సహకారం వల్ల ఈ విజయం సాధ్యమైంది" అని పేర్కొన్నారు. ఏ.ఓ. రంగా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

## కరాటే పోటీల్లో హిందూపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తిరుపతి విశ్వం స్కూల్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22వ తేదీన జరిగిన 2వ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో హిందూపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలకు కరాటే మాస్టర్ సెన్సేయి ఫైరోజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ముగ్గురు కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో రిషి రామ్ కట, ఫైట్ కేటగిరి లలో ప్రథమ స్థానాలను కైవసం చేసుకోగా శ్రీరామ్ కట, ఫైట్ కేటగిరి లలో తృతీయ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే కనిష్క్ కట, ఫైట్ కేటగిరిలలో తృతీయ, ప్రథమ స్థానాలను సాధించారు.ఈ కరాటే పోటీల్లో కరాటే మాస్టర్ సెన్సేయి ఫైరోజ్, శిక్షకులు ఉసమ ఖాన్ ఉత్తమ రెఫరీలుగా ఎన్నికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు విచ్చేసిన ప్రముఖులు మెడల్స్, సర్టిఫికేట్లను అందించి అభినందించారు. హిందూపురానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం బట్ట క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# రాయలసీమ ద్రోహి చంద్రబాబు

**-శిష్య వాత్సల్యం కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతాకట్టు -సమస్యలపై నిలదీస్తే డైవర్షన్ పాలిట్రిక్స్**

**-విలేకరుల సమావేశంలో వైసిపి నేతలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ వాసిగా ఉంటూ రాయలసీమ ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. రాయలసీమకు వరప్రదాయనిగా ఉన్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చంద్రబాబు శిష్యుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైసీపీ నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈమెతో పాటు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్ రెడ్డి, రాప్తాడు, మడకశిర నియోజకవర్గం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఈరలక్కప్ప లు మాట్లాడారు. వ్యవసాయం దండగ అనే మైండ్ సెట్ తోముందుకు వెళుతున్న చంద్రబాబుకు నీటి ప్రాజెక్టుల మీద కనీస అవగాహన లేదన్నారు. సీమను సస్యశ్యామలం చేయడానికి కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించడం జరిగిందన్నారు.హ అవగాహన లేని చంద్రబాబు సీమ ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి చంద్రబాబు నిలిపి వేశారని, ఈ అంశంపై చంద్రబాబు మాట్లాడడం లేదని సీమకు ద్రోహం చేసేందుకు చంద్రబాబు 20 టీఎంసీల నీటిని తాకట్టు పెట్టి రాయలసీమకు తీరని అన్యాయం చేశారన్నారు ఇప్పటికే సుప్రీంకోర్టు నియమించిన సిట్ అధికారులు సమగ్రంగా పరిశీలన చేసి కల్తీ లేదని తేల్చి, నివేదిక ఇచ్చినప్పటికీ బాబుకు బుద్ధి రాలేదన్నారు. ఏక సభ్య కమిటీ పేరుతో మళ్లీ రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. తిరుమల వెంకటేశ్వర స్వామిపై చేస్తున్న ఆరోపణలతో చంద్రబాబు సొంత సంస్థ హెరిటేజ్ షేర్లు కుప్పకూలుతున్న కుట్రలు వదలడం లేదన్నారు. ఇప్పటికే హెరిటేజ్ సంస్థను కేరళ ప్రభుత్వం బ్యాన్ చేసిందని, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కల్తీ ఉందని రూ. లక్ష జరిమానా విధించినట్లు గుర్తు చేశారు. మార్చి 1వ తేదీన కడపలో రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నియోజకవర్గ ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించి కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు వేణురెడ్డి, మహిళా నాయకురాలు మధుమతి రెడ్డి, శివశంకర్ రెడ్డి, అమానుల్లా, రాము, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
మంగళవారం 24 ఫిబ్రవరి 2025

# దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

### - వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్

ప్రజాభూమి, వేముల



మార్చి నెల నాటికి పెండింగ్ లో ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ, మూడు చక్రాల మోటార్ వాహనాలు, దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు పాస్ మంజూరు చేయాలని వైఎస్ఆర్ సీపీ పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చాగలేటి భాస్కర్ .సోమవారం నాడు పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా చాగలేటి భాస్కర్ మాట్లాడుతూ.జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలలో దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల వెరఫికేషన్ను క్షుణ్ణంగా పరిశీలించి మార్చి నెలలో నోటిఫికేషన్ ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తూ, త్వరగా భర్తీ చేయగలరని ఆకాంక్షిస్తున్నానన్నారు. శారీరక దివ్యాంగుల సమాజం ఎక్కువగా ఉన్నందున వారి వయస్సును దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయగలరని ఆలాగే ఉద్యోగుల భర్తీలో అర్హత గల అభ్యర్థి లేనియెడల ఈ సంవత్సరం నోటిఫికేషన్ లోనే తదుపరి కేటగిరి గల అభ్యర్థులచే భర్తీ చేసే వెసులుబాటు కల్పించాలన్నారు. జిల్లాలోని మూడు చక్రాల వాహనాల ఉచిత మంజూరు విషయంలో అర్హత కలిగిన దివ్యాంగుల అందరికీ నియాజకవర్గానికి 25 స్కూటీల చొప్పున 4375 మంది లబ్ధిదారులుగా గుర్తించి జిల్లా కేంద్రంలో ఉచితంగా లైసెన్స్ మేళాను నిర్వహించి ఆర్టీఈపో టూ వీలర్ చలానా 260 రూపాయలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ చలానా 770 రూపాయలు వెలసి మొత్తం రుసుము 1030 రూపాయలు ప్రభుత్వమే చెల్లించే విధముగా వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేసున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంద్రధనస్సు 7 వరాలు ప్రకటించినారు అందులో ఉచిత బస్సు ప్రయాణం వెంటనే అమలు చేయవలసిందిగా కోరుచున్నాము. పై విన్నపాలను కలెక్టర్ దయతో చొరవ చూపి త్వరితగతినే దివ్యాంగులకు న్యాయం చేకూర్చగలరని కోరుతున్నాం. లేనిపక్షంలో వైయస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి దివ్యాంగులకు న్యాయం చేసేలా పార్టీ ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్. ప్రసాద్ పుల్లయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

### సిద్ధవటంలో 'మారుతి ఎంవీఎస్' ఆసుపత్రి ప్రారంభం



ప్రజాభూమి, సిద్ధవటం: సొంత గడ్డపై పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామంలో ప్రముఖ పల్మోనాలజిస్ట్ డాక్టర్ మేరువ పెంచల నరసింహ మారుతి ఎంవీఎస్ ప్రైవేటు వైద్యశాలను ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన ఈ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ డాక్టర్ నరసింహ పుట్టిన గడ్డపై మమకారంతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. దీనివల్ల స్థానికులు ఇతర పట్టణాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. డాక్టర్ పెంచల నరసింహ మాట్లాడుతూ టిబి, అస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులు, అలర్జీ వంటి సమస్యలకు ప్రత్యేక చికిత్సలు అందిస్తామని, రక్త పరీక్షల కోసం మహేష్ ల్యాబ్ అందుబాటులో ఉందని తెలిపారు ప్రస్తుతం నెలలో రెండు ఆదివారాలు ప్రజలకు అందుబాటులో వుంటానని మున్ముందు అన్ని రోజులు వైద్యసేవలు అందించే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయకృష్ణ, మాజీ ఉప మండలాధ్యక్షుడు మాసా బాలక్రిష్ణ, జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్, తెలుగు యువత పుత్తా సుధీర్ రాయల్, ఎన్నార్ై జిలకర మురళి రాయల్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుదా మురళి, సామల చెంగయ్య, సోమేష్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, స్దానికులు పాల్గొన్నారు.

## ఐదు రోజులుగా నీటి కష్టాలు - పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

ప్రజాభూమి,వేముల




మండల కేంద్రంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి.ఇందిరమ్మ కాలనీ, పాత మసీదు కాలనీ, అమ్మవారి శాల బజార్ ప్రాంతాల్లో గత ఐదు రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ బాధ్యులైన అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా మోటర్ కాలిపోయింది చేస్తాం చూస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారే గానీ సమస్య పరిష్కారానికి ఎటువంటి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.నాలుగు రోజులుగా తాగునీరు అందక కుటుంబాలు బిందెలతో తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. రంజాన్ మాసం జరుగుతున్న ఈ సమయంలో ఇందిరమ్మ కాలనీ, పాత మసీదు కాలనీలలో అధికంగా నివసిస్తున్న ముస్లిం కుటుంబాలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఉపవాస దినాలలో తాగునీరు అందక తీవ్ర అవస్థలు పడుతున్నా అధికార యంత్రాంగం స్పందించకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. గ్రామ స్థాయిలో సమస్యను పరిష్కరించాల్సిన పంచాయతీ అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ పరిస్థితిపై జిల్లా స్థాయి అధికారులు తక్షణం దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకుని, నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇకనైనా జిల్లా యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకుంటుందా అన్నది చూడాల్సి ఉంది.

# సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారుల దాడులు

### లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఎస్సై -రూరల్ సీఐ,ఎస్ఐలపై కేసు నమోదు



ప్రజాభూమి, పులివెందుల



సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల లో 1,50,000 రూపాయలు లంచం తీసుకుంటున్న ఎస్సై అనిల్ కుమార్, రూరల్ సీఐ వెంకటరమణ లను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డిఎస్పి సీతారామరాజు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏసీబీ డీఎస్పీ వివరాలు వెల్లడించారు బ్రహ్మం అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని బీహార్ కు చెందిన దిలీప్ అనే వ్యక్తికి గత సంవత్సరం డిసెంబర్ లో విక్రయిం చారు. దిలీప్ పులివెందుల, సింహాద్రిపురం తదితర ప్రాంతాలలో చైన్ స్నాకింగ్ నేరాలకు పాల్పడినాడ ని, దిలీప్ నేరం చేస్తున్నప్పుడు బ్రహ్మం విక్రయించి న ద్విచక్ర వాహనాన్ని నేరంలో వాడినట్లు సీసీ కెమెరాలు కనిపించడంతో సీఐ, ఎస్ఐ లు బ్రహ్మమును పిలిపించి ఆ నేరంలో భాగం ఉందని, తాము అడిగిన 7 లక్షల డబ్బు ఇవ్వకపోతే కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించడం జరుగు తుందని భయభ్రాంతులను చేయడంతో చివరకు బ్రహ్మం తాను అంత డబ్బు ఇవ్వలేనని ప్రాధేయ పడడంతో మొదటగా 50వేల రూపాయలను ఎస్ఐకి అందజేశారన్నారు.మిగతా రూ 1, 50, 000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బ్రహ్మం కడప ఏసీబీ అధికారులను సంప్రదించారని ఆయన తెలిపారు. బ్రహ్మం ఫిర్యాదు మేరకు ఎస్సై కి రూ 1, 50,000 లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భం గా సీఐ రమణ,ఎస్ ఐ అనిల్ కుమార్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారించి రిమాండ్ కు తరలియడం జరుగుతుందని ఏసీబీ డి. ఎస్. పి సీతారామరాజు తెలిపారు. వరుస ఏసీబీ దాడులతో బెంబేలెత్తుతున్న ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు ఏసీబీ దాడులతో బెంబలెత్తిపోతున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఏసీబీ అధికారులు గట్టి నిగా ఏర్పాటు చేసి, ప్రజల ఫిర్యాదుల మేరకు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. దీంతో లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు లంచం పేరెత్తితేనే జంకుతు న్నట్లు సమాచారం. ఏది ఏమైనాప్పటికీ ఏసీబీ అధికారులు దాడులతో లంచం పేరుతో ప్రజల రక్తం తాగుతున్న లంచగొండిల వెన్నులో వణుకు పుట్టిందని చెప్పవచ్చు

## ఘనంగా వైయస్ భాస్కర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల టౌన్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపం లో పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి 75వ పుట్టినరోజు వేడుకలను మాజీ చైర్మన్ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు హాజరై వైఎస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ భాస్కర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరె న్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో దేరంగుల చంద్రమౌళి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, శ్రీనివాసు లు యాదవ్, కనక, సంపత్, చెన్నూరుకార్తీక్, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మాదకద్రవ్యాలు

### -సిద్ధవటం ఎస్సై హారిక



ప్రజాభూమి, సిద్ధవటం: యువతను నేరాల బాట పట్టిస్తున్న డ్రగ్స్ మరియు గంజాయి వినియోగంపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సిద్ధవటం ఎస్సై హారిక పిలుపునిచ్చారు. సోమవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కరపత్రాన్ని ఆమె పోలీస్ స్టేషన్ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై హారిక మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే చెడు అలవాట్లకు బానిసలవుతున్న విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవడమే కాకుండా, కుటుంబాలను కూడా వీధిన పడేస్తున్నారని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచి, వారిని సన్మార్గంలో నడిపించాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ.. సమాజంలో డ్రగ్స్, గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇవి మనిషి మానసిక, శారీరక మరియు సామాజిక స్థితిగతులను దారుణంగా దెబ్బతీస్తాయని వివరించారు. యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారానే ఈ వ్యసనాలను దూరం చేయగలమని ఆయన తెలిపారు. అనంతరం సిద్ధవటం మండల అధ్యక్షులు రామ కేశవ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు వీటిపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. యువత తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర చెకుముకి కన్వీనర్ బాలు గారి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు డా. హరి, కొండయ్య, నరసింహులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ

### - రాష్ట్ర స్థాయిలో ప్రథమ, తృతీయ స్థానాలు

### - కరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె:



హైదరాబాద్కు చెందిన రైజింగ్ నాలెడ్జ్ ఎడ్యుటెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి తెలిపారు. ఆదివారం కడప పట్టణంలోని శ్రీహరి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల్లో నాలుగో తరగతికి చెందిన నాగూరు బ్రాహ్మణి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించగా, రెండో తరగతికి చెందిన ఓ. ధనుష్ మరియు మొదటి తరగతికి చెందిన పి. తనీషా శ్రీ తృతీయ స్థానాలు పొందినట్లు తెలిపారు. నాలుగో తరగతికి చెందిన బి. దీక్షిత ప్రోత్సాహక బహుమతిని అందుకున్నారని చెప్పారు. విజేతలకు సంస్థ నిర్వహణాధికారి ఆర్కే రవీంద్ర రాజు బహుమతి కప్పులు, పతకాలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారని వెల్లడించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించినట్లు కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయినులు ఎన్. మల్లేశ్వరి, పి. కళ్యాణి పాల్గొన్నారు.

## జిల్లా బధిర సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



ప్రజాభూమి, కడప సిటీ: కడప జిల్లా బధిర సంఘం 2026--2029 సంవత్సరాల సాధారణ సంఘ ఎన్నికలు డి.ఎస్.ఏ. ఇండోర్ స్టేడియం, శంకరాపురంలో నిర్వహించిన ప్రత్యేక సాధారణ సమావేశంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్గా టి.నరసింహ మూర్తి వ్యవహరించగా, ఎలక్షన్ ఆఫీసర్గా ఎస్. వెంకట బాలరెడ్డి బాధ్యతలు నిర్వహించారు. సంఘానికి చెందిన 250 మంది సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో మూడు సంవత్సరాల కాలానికి (2026--2029) క్రింది సభ్యులు ఎన్నికయ్యారు. జె. లక్ష్మీ కిషోర్ (ప్రొద్దుటూరు) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జి. సాయి సందీప్ కుమార్ (కడప) ఉపాధ్యక్షుడు-1గా ఎన్నికయ్యారు. సి. కిరణ్ రెడ్డి (రాయచోటి) ఉపాధ్యక్షుడు-2గా ఎన్నికయ్యారు. ఎ. రమాదేవి (కడప) ఉపాధ్యక్షుడు-3గా ఎన్నికయ్యారు. ఎ. ఇర్ఫాన్ (కడప) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యులు తమ పదవీకాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బధిరుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు విద్యా, ఉపాధి అవకాశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వీరికి వేంపల్లి భవిత దివ్యాంగుల వనరుల కేంద్రం ఐఈఆర్టి యశోద, ప్రొద్దుటూరు మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు షాకీర్ హుస్సేన్ లు అభినందనలు తెలిపారు.

## 50 లక్షల ఎంపీ నిధులతో భాకరాపురం సీసీ రోడ్డు నిర్మాణం

### రోడ్డు నిర్మాణానికి పూజ చేసిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపు రం సచివాలయం సమీపం నుంచి త్రిలోక్ మార్ట్ వరకు 50 లక్షల ఎంపీనిధులు కేటాయించారు. ఎంపీ నిధులతో వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనికి పూజా కార్యక్రమాన్ని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసా ద్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారిన వెంటనే పాడా నిర్వీర్యం కావడం తో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు అటకెక్కాయి అన్నారు. ఉన్న పనులకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , వైఎస్ అవినాష్ రెడ్డి దాదాపు 2 కోట్ల రూపాయల నిధులను పులివెందు ల మున్సిపాలిటీ కి మంజూరు చేయడం జరిగింద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇంతవరకు మున్సిపాలిటీ ఒక రూపాయి కూడా నిధులు కేటాయించలేదన్నా రు. ఈ కార్యక్రమం లో వైస్ ఛైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి, గండి రాము,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం,పండ్లు పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్లపల్లి రోడ్డు సమీపం లో ఉన్న దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం లో పులివెందుల నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని జిల్లా వైకాపా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పండ్లు, అన్నదాన కార్యక్ర మాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజ మాని ఇరికిరెడ్డి వీరారెడ్డి లు హాజరై ఈశ్వరయ్య ఏర్పాటు చేసిన కేక్ మానసిక వికలాంగులతో కలసి కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేసి మాంసాహారం తో కూడిన భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైఎస్ భాస్కర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, భాష తదితరులు పాల్గొన్నారు.

## నేడు పులివెందులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాక



ప్రజాభూమి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులి వెందులలో రెండు రోజులపాటు పర్యటించనున్నా రు. 24వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటల కు పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 25వ తేదీ బుధవారం ఉదయం 9.30 గంటలకు పులివెం దుల నివాసం నుంచి బయలుదేరి వేంపల్లె మండలం నందిపల్లి చేరుకొని, అక్కడ నూతన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నా రు. అనంతరం మధ్యాహ్నం పులివెందుల చేరుకు ని భాకరాపురం క్యాంప్ ఆఫీస్లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేయనున్నారు. 26వ తేదీ తిరిగి బెంగళూరుకు వెళ్ళానున్నారు.

## తిరుమల లడ్డూ కల్తీపై ఏకసభ్య కమిషన్ కు సుప్రీం గ్రీన్ సిగ్నల్

### వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ

### -: కొమరా వెంకట నరసయ్య



ప్రజాభూమి, ఒంటిమిట్ట: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై నిజాలు నిగ్గు తేల్చేందుకు ఏపీ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ను సుప్రీంకోర్టు సమర్థించడం పట్ల మాజీ రాష్ట్ర కల్లు గీత సంఘం డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిషన్ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ను కోర్టు కొట్టివేయడం వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ అని ఆయన అభివర్ణించారు. సోమవారం ఆయన ఒంటిమిట్టలో మాట్లాడుతూ లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు, రసాయనాలు కలిశాయని ఎన్డీడీబీనివేదిక ద్వారా స్పష్టమైందని, ఈ పాపానికి కారకులైన వారు శిక్ష అనుభవించక తప్పదని ఆయన పేర్కొన్నారు. అప్పటి టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి స్టే కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని ఎద్దేవా చేశారు. వంద కోట్ల మంది హిందువుల మనోభావాలతో ఆడుకుంటున్న జగన్ రెడ్డి, ఆయన పార్టీ నేతలు ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, స్వామివారి ఎదుట క్షమాపణలు చెప్పుకోవాలని హితవు పలికారు.

## పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కారానికి లోక్ అదాలత్

ప్రజాభూమి,పులివెందుల



రేపు నెల 14 న నిర్వహించే లోక అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కారం చేసుకోవచ్చు ని జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి ఆధర్వంలో మండల సర్వీస్ కమిటీ సమావేశాన్ని పోలీస్ అధికారులతో నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల 14వ తేదీన నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని, సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, పెండింగ్ కేసులతోపాటు భూ తగాదాలు ఎంసి మెయింటినెన్స్ కేసులు పరిష్కరించబడతాయ న్నారు. లోక్ అదాలత్ కు అత్యధిక కేసులు వచ్చే విధంగా సహకరించాలని ఆయన పోలీస్ అధికారు లకు సూచించారు.లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తో సమానం అన్నారు. అంగీకార యోగ్యమైన పరిష్కా రం పొందవచ్చునని తెలియజేసినారు. కక్ష దారు లు సివిల్ సంబంధించిన పార్టీలు పాల్గొని లోక్ అదాలత్ ను జయప్రదం చెయ్యాలని ఆయన కోరారు.మార్చి 14వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎస్పి మురళి నాయక్, అర్బన్ సీఐ సీతారామిరెడ్డి ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి, ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి ప్రారంభమైన నేపథ్యంలో తిరుపతి నగరంలోని వరదరాజ నగర్ నందు గల నారాయణ జూనియర్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేసి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తిరుపతి నగరంలోని వరదరాజ నగర్ నందు గల నారాయణ జూనియర్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లను, ఇన్విజిలేటర్లతో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం నందు సీసీ కెమెరాల ఏర్పాటుతో అమరావతి ఇంటర్మీడియట్ బోర్డుకు అనుసంధానంతో పర్యవేక్షణ జరుగుతోందని, క్యాంపస్ లో మెడికల్ సిబ్బంది క్యాంపు ఏర్పాటు, త్రాగునీరు, తగినంత వెలుతురు, బందోబస్తు అన్ని ఏర్పాట్లు ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిక్షా కేంద్రాలలో గల నందు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణను కలెక్టర్ పరిశీలించారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పెరిమిడి రఘుకు ఘన సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ప్రజా భూమి తిరుపతి బ్యూరో ఇన్చార్జ్ పెరిమిడి రఘు ను నియమించిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో సహచర పాత్రికేయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిమిడి రఘు ప్రస్థానం మండల స్థాయి రిపోర్టర్గా ప్రస్తావనం మొదలుపెట్టి తర్వాత నియోజకవర్గ ఇన్చార్జిగా, బ్యూరో ఇన్చార్జిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. సమాజానికి ఏదో ఒక విధంగా న్యాయం చేయాలని ఉద్దేశంతో తనదైన వార్తలను ప్రచురించి గౌరవం పొందారు. అదేవిధంగా సహచార పాత్రికేయులతో మిత్రులతో ఎప్పుడు వివాదాలకు దూరంగా ఉంటారు. ఆ మనస్తత్వమే పెరిమిడి రఘుకు సమాజంలో మంచి గుర్తింపు ఉండడం వల్ల పదవులు వస్తున్నాయని తెలిపారు . ఇంకా కూడా అందరితో కలుపుకొని ముందుకు పోతు ఉన్నతమైన స్థానానికి ఎదగాలని పలువురులు కోరారు

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీలు టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి స్వయంగా పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం నిర్వహించబడుతున్నాయా అనే విషయాన్ని ఆయన పరిశీలించారు. కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు గుమికూడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, అనవసరంగా గుంపులుగా నిలబడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అవసరమైన భద్రతా వాతావరణాన్ని కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సిఐ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల పర్యవేక్షణతో పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయి.

## త్యాగాలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

కాంగ్రెస్ పార్టీ శిక్షణా తరగతులలో భాగంగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి పాల్గొని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేనని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి పార్టీ పురోగాఅభివృద్ధి పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ అంటే త్యాగాలకు నెలవు అని, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సుమారుగా 140 సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కేంద్ర మాజీ మంత్రివర్యులు పల్లం రాజు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు గణేష్ యాదవ్, పాలక్ వర్మ , తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, చిత్తూరు జిల్లా డీసీసీ అధ్యక్షులు రమేష్ బాబు, చిత్తూర్ నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, మరియు ఇతర జిల్లాల డిసిసి అధ్యక్షులు నగర అధ్యక్షులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ప్రైవేట్ ట్రావెల్స్ కావేరి బస్సు నడిపిన డ్రైవర్‌కు జైలు శిక్ష - డి.ఎస్.పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీలు నిర్వహించడమైనది. ఈ క్రమంలో శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, తిరుపతి -- నాయుడుపేట బైపాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, తిరుపతి నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న కావేరీ ట్రావెల్స్ బస్సును ఆపి తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో, సదరు బస్సు డ్రైవర్ ఎం. జానయ్య అధిక మోతాదులో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో, అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. ఈ కేసును విచారించిన కోర్టు, సదరు నిందితుడికి 12 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి టూటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి, ఎస్ఐ వై. రామంజునేయులు, ఎంవిఐ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలకించి దయచూపండయ్యా..!

## వ్యయప్రయాసలకోర్చి వచ్చాం - బాధితుల వేడుకోలు







ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

సోమవారం ప్రజా సమస్యలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిజిఆర్ ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. బంగారుపాలెం మండలం, సంతపేట నందు నివసిస్తున్న ి. మునెమ్మ అనే నేను 90% వికలాంగుడిగా ఉన్నాను ప్రస్తుతం నాకు వికలాంగుల పెన్షన్ 6000 వస్తుంది కానీ నాకు ఆ డబ్బులు మందులకు ఖర్చులకు మాత్రమే సరిపోతుంది . కావున నాయందు దయవుంచి నాకు 15000 వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరగా .. జిల్లా వైద్య శాఖ అధికారి, ణ=ణూ పీ డి, అర్హత మేరకు ప్రభుత్వం నిబంధనల మేరకు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. ఎస్ ఆర్ పురం మండలం, శెట్టి వానత్తం గ్రామం నందు నివసిస్తున్న వై. శ్రీనివాసులు, అని నేను మాకు వేణుగోపాలపురం గ్రామ రెవెన్యూ లెక్కల ప్రకారం సర్వే నంబరు 41/ 6,41/11 నందు 1.5 ఎకరాల భూమి కలదు. ఈ భూమి తరతరాలుగా మా తాతల కాలం నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాము. మా పక్కన భూమి గల మాధవరెడ్డి మరియు చంద్రారెడ్డి నా భూమిని ఆక్రమించుకొని, దొంగ పట్టా సృష్టించుకుని ఈ భూమి మాది అని బెదిరిస్తున్నారు. కావున మాకు పట్టా పుస్తకము మంజూరు చేయవలసిందిగ జిల్లా కలెక్టర్ ను కోరగా.. ఎస్ఆర్ పురం మండలం ఎమ్మార్వోను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. గంగవరం మండలం, కీలపట్ల పోస్ట్, కోతపల్లి గ్రామములో నివసిస్తున్న సి. మొగల్ ఈశ్వరయ్య, వీ. సీతమ్మ వీ.మంగమ్మ, జ.సుబ్రహ్మణ్యం, వీ. తిప్పయ్య మేము కొంతకాలంగా 4.65 సెంట్ల డీకేటి భూమి సాగు చేసుకుంటే జీవిస్తున్నాము. 10 సంవత్సరముల నుండి బోరు సర్వీసు మామిడి చెట్లు మరియు అంతర్ పంటలు వేసి వ్యవసాయ భూమిని సాగు చేసుకుని జీవిస్తున్నాము. మా భూమి పక్కన గల పెద్ద భూస్వామి అయినా +.వీ. రామలింగప్పా మా భూమిని ఆక్రమించుకొని 0.965 సెంట్లు డి కే టి భూమిని నాది అని మాపై దౌర్జన్యం చేసి సివిల్ కేసు పెట్టి బెదిరిస్తున్నారు. కావున మేము ఆర్ఓ అప్పీలు ( నంబరు 905/2022) చేసిన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే బృందం పరిశీలించి సమగ్ర నివేదికలు నాకు అందజేయాలని ఆదేశించారు. తవణంపల్లి మండలం, నలిచేట్టి పల్లి గ్రామ పంచాయతీకి చెందిన 19 గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేదని మరియు పశువుల డాక్టర్ లేదని . స్కూల్ పిల్లల నిమిత్తము ఆర్టీసీ బస్సు ఉదయం ఒక ట్రిప్పు,సాయంత్రం ఒక ట్రిప్పు మాత్రమే వస్తుంది. సెలవు దినములో బస్సు సౌకర్యం లేనందువలన, బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరగా..ఆర్టీసీ అధికారులు మరియు పశు వైద్య సిబ్బందిని పై సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించారు

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఏనాడో విద్యాశాఖ జంబ్లింగ్ విధానం



ప్రజా భూమి ప్రతినిధి: సూళ్లూరుపేట

ఒక కాలేజ్ సంబంధించిన వారిని వివిధ పరీక్షా కేంద్రాల్లో పరీక్ష రాసే విధంగా ఇంటర్ బోర్డు అధికారులు జంబ్లింగ్ విధానం ప్రవేశపెట్టారు. సూళ్లూరుపేట ఇంటర్మీడియట్ పరీక్షల కోసం మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ గురుకుల పాఠశాల, విక్రమ్ కళాశాల పరీక్షా కేంద్రాలకు ఎంపిక చేశారు. అయితే సూళ్లూరుపేటలో అటు విక్రమ్ ఇటు శ్రీ సత్యం ప్రైవేట్ జూనియర్ కళాశాల మధ్య పోటీ తత్వం ఉంది. ఈ రెండు విద్యాసంస్థలు జంబ్లింగ్ పద్ధతి వచ్చినా కానీ సత్యం కాలేజీ విద్యార్థులు 200 పై చిలుక విద్యార్థులు ఒకే కళాశాల పరీక్షా కేంద్రంగా రావడం విద్యార్థులను అటు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఈ క్రమంలో అడ్మిషన్ల విషయంలో రెండు కళాశాల మధ్య పోటీ తత్వం ఉండటంతో పరీక్షల్లో ఫలితాలు పై కూడా ఇరుకళాశాల వారు పోటీ పడుతూ ఉంటారు. అయితే సత్యం కాలేజ్ సంబంధిత విద్యార్థులు అందరిని కూడా విక్రమ్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాసే విధంగా సెంటర్ వేయడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల్లో ఆందోళన చెందుతున్నారు విక్రమ్ కాలేజీ టీచర్లనే ఇన్విజిలేటర్లుగా నియమించడం విద్యాశాఖ నియమించే పరీక్షలకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా లేకపోవడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుందని ఈ వ్యవహారంపై సత్యం జూనియర్ కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి సూళ్లూరుపేట మండల రెవెన్యూ అధికారి గోపీనాథ్ రెడ్డిని కలిశారు. జంబ్లింగ్ జరిగిన అన్యాయాన్ని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను తక్షణమే పరిష్కరించాలని విక్రమ్ కళాశాలలో పరీక్ష కేంద్రాలో ప్రభుత్వ సిబ్బందిని నియమించాలని కోరారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం

### -ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ






ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

రాష్ట్రంలో అంగన్వాడీల సమస్యలను తాము అధికారులకు వచ్చిన మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఈ నేపథ్యంలో వారి సమస్యలు అన్ని పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ స్పష్టం చేశారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలనీ, గ్రాట్యుటీ, పిఎఫ్, ఈ ఎస్ ఐ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటియుసి యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా తిరుపతిలో ఏపీ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్టీయు) ఆధ్వర్యంలో రాస్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువులు, పిల్లల ఆరోగ్యాలను కాపాడటంలో ఐసిడిఎస్ లక్ష్యాలను అంగన్వాడీలు ముందుకు తీసుకు వెళుతున్నారని వివరించారు. పాలకులు మాత్రం అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాని వారిని కనీసం కార్మికులుగా కూడా చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని భారంపెంచి కనీస వేతనాలు మాత్రం అమలు చేయడం లేదని అన్నారు. ఉన్నత న్యాయస్థానాల ప్రకారం గ్రాట్యుటి, పిఎఫ్, ఈఎస్ఐలు అమలు చేయాల్సి ఉందని చెప్పారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26000, వర్కర్లకు 20,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చట్టం ప్రకారం అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ తరహాలోనే వ్యవహరిస్తోందని ఇది సరికాదన్నారు. అంగన్వాడీలు తలుచుకుంటే ప్రభుత్వాలు తలకిందులు అవుతాయని గుర్తించు కోవాలన్నారు. ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్టీయు) తిరుపతి నగర అధ్యక్షురాలు సుజాత కార్యదర్శి నాగరత్న, నాయకురాలు జె.గంగాదేవి మాట్లాడుతూ పోరాటంలో భాగంగా ఈనెల 23 నుండి 27 వరకు రేలే నిరాహార దీక్షలు చేపడతామని ప్రభుత్వం స్పందించకుంటే మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని ఐఎఫ్టియు సీనియర్ నాయకులు పి వెంకటరత్నం మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ముందు హామీలు ఇవ్వడం ఆ తరువాత నిర్లక్ష్యం చేయడం పాలకులకు పరిపాటిగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని పాలకులను నిలదీయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్టీయు) తిరుపతి నగర అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి నాగరత్న, నాయకురాళ్లు ఎం అరుణ, జె. గంగాదేవి, శశికళ, విమల, అరుణ, ఐఎఫ్టీయు నాయకులు రమేష్ , ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రాణి, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుడుం విజయ్ కుమార్, నాయకుడు ముని కుమార్ పిడిఎస్యు నాయకుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కొరకు అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష



ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం

తమ డిమాండ్ల సాధన కొరకు సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు సోమవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడి యూనియన్ కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన ధర్నా కార్యక్రమాలలో కూటమి పార్టీ మద్దతు తెలిపిన తమ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించబడలేదని విమర్శించారు. ఇంతవరకు విడుదలైన బడ్జెట్లలో అంగన్వాడీల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. కావున ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు మరియు హెల్పర్స్ రిలే నిరాహార దీక్షకు పూనుకున్నట్లు పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అంగన్వాడీలకు కనీస వేతనం 26000 చెల్లించాలని ఈ సందర్భంగా కోరారు. అధిక పని భారంతో ఎంత కష్టపడి పని చేస్తున్నప్పటికీ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించక పోగా సంక్షేమ పథకాలు ఏవి తమకు అందక పోవడం పట్ల అసహనం వ్యక్తపరిచారు. తల్లికి వందనం పథకం అంగన్వాడీ కార్యకర్తల పిల్లలకు అందడం లేదని తెలిపారు. అర్హులైన మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ప్రమోట్ చేయాలన్నారు. గ్రాట్యుటీ అమలుకు గైడ్లైన్స్ ఇవ్వాలని కోరారు. మే నెల అంతా వేసవి సెలవులుగా ప్రకటించే జీవోను తేవాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యతతో కూడిన బియ్యం పప్పు నూనె సరిపడా సరుకులు పంపిణీ చేయాలన్నారు. నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ మరియు తల్లికి వందనం పథకం అమలు చేసి ప్రీస్కూల్ను బలోపేతం చేయాలి డిమాండ్ చేశారు. పై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరాహార దీక్ష 27వ తేదీ వరకు మండల జిల్లా కేంద్రాలలో కొనసాగుతుందని తెలిపారు. అలాగే మార్చి 2 తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. డిమాండ్లను సాధించుకునేంతవరకు ఈ నిరాహార దీక్ష కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ దీక్షలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలని కూటమి ప్రభుత్వం అవలంబించడంతో ఈరోజు అంగన్వాడి కార్మికులు రిలే నిరాహార దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఐ సి డి ఎస్ కార్యకర్తల సంక్షేమానికి నిధులు కేటాయించక పోగా కోతలు విధించడం అన్యాయమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధపు హామీలు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. ఇప్పటికైనా అంగన్వాడి కష్టాలను ప్రభుత్వం గుర్తించి ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ దీక్ష ఇంతటితో ఆగదని అంచలంచలుగా జిల్లా రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు శాంతి కార్యకర్తలు ఇందిరా,భువన దివ్య ఝాన్సీ మంజుల లక్ష్మి మరియు సత్యవీడు వరదయ్యపాలెం మండలానికి చెందినటువంటి అంగన్వాడీ కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం పెంచాలి



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

పిచ్చాటూరు ప్రాజెక్టు దగ్గర రిలీ నిరాహార దీక్షలు సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీలకి కనీస వేతనం 26,000 ఇవ్వాలి పెండింగ్ లో ఉన్న 1810 మిని వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలి గ్రాడ్యుటి అమలకు గైడ్లైన్స్ రూపొందించాలి అందరికీ అమలు చేయాలి నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించాలి దాన్ని అమలు చేయాలి పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలి. లబ్ధిదారులకు బియ్యం ఆయిల్ కందిపప్పు క్వాంటిటీ పెంచాలి మెనూ ఛార్జీలు ఆ ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలి ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి ప్రీస్కూల్ పిల్లలకి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ అంగన్వాడి సెంటర్లో ఉండాలని జీవో ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వాళ్లు పిచ్చాటూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు రాజేశ్వరి కార్యదర్శి ఇంద్రాణి కోశాధికారి సుభాషిని నాగభూషణ ప్రమీల కళ్యాణి విజయ ఆముద దేవి పూర్ణ శివశంకరి విజయలక్ష్మి కృష్ణవేణి పద్మ ప్రసన్న భారతి తదితరులు పాల్గొన్నారు

# యువ ఇంజనీర్ కంటి చూపు పోగొట్టిన డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

## సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి

అగర్వాల్ ఐ హాస్పిటల్ నిర్వహణలో జరిగిన తీవ్ర వైద్య నిర్లక్ష్యం కారణంగా ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువ ఇంజనీర్ గిరీష్ జీవితాన్ని అంధకారంలోకి నెట్టివేసిన ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ నేడు లక్ష్మీపురం సర్కిల్‌లో ఉన్న అగర్వాల్ ఆసుపత్రి ఎదుట ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా నేతలు కందారపు మురళి ఇరువురు మాట్లాడుతూ, లాభాల కోసం నడుస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులు సామాన్యుల ప్రాణాలను పణంగా పెడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. సాధారణంగా కళ్లద్దాలు వాడుతూ జీవనం సాగిస్తున్న యువకుడు, మంచి భవిష్యత్తు కోసం లాసిక్ శస్త్రచికిత్స చేయించుకుంటే కంటి చూపే కోల్పోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఇది సాధారణ వైద్య తప్పిదం కాదని, బాధ్యతారాహిత్యానికి ఉదాహరణ అని అన్నారు.ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్వతంత్ర విచారణ జరపాలని, శస్త్రచికిత్సకు సంబంధించిన అన్ని వివరాలను బహిర్గతం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ ఘటనకు కారకులైన డాక్టర్లు మరియు ఆసుపత్రి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని, వారి వైద్య అనుమతులను రద్దు చేయాలని కోరారు.గిరీష్ కంటి చూపు కోల్పోవడంతో ఉద్యోగం పోయింది, వివాహం రద్దయింది, కుటుంబం తీవ్ర మానసిక వేదనలో ఉంది. ఈ నష్టానికి ఆసుపత్రి పూర్తి బాధ్యత వహించి భారీ ఆర్థిక పరిహారం చెల్లించాలి. భవిష్యత్తు వైద్య ఖర్చులన్నీ ఆసుపత్రే భరించాలి. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు సంబంధిత ఆసుపత్రిని శాశ్వతంగా మూసివేయాలని సిపిఎం గట్టిగా డిమాండ్ చేసింది.వైద్యం సేవ, అది వ్యాపారం కాదని స్పష్టం చేస్తూ, ప్రజల ఆరోగ్యంపై లాభాల రాజకీయాలు సహించబోమని సిపిఎం హెచ్చరించింది. బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి. సుబ్రమణ్యం, సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, ఎస్. జయచంద్ర, ఆర్. లక్ష్మి, బాలసుబ్రమణ్యం, పి. బుజ్జి, పి. మునిరాజా, ఎం. నరేంద్ర, పి. రమేష్, ఎం. జయంతి, వాసు, మునిరత్నం, సుజాతమ్మ, రాజేశ్వరి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 443 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి,

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్తో అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి



సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివ శంకర్ నాయక్, రోజ్మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ-259, పంచాయతీ రాజ్-32, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-18, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -33, హోమ్ -13, సర్వే శాఖ-17, హౌసింగ్- 3, స్కూల్ ఎడ్యుకేషన్ -5, వ్యవసాయ శాఖ -1, డిసేబుల్ వెల్ఫేర్ -1, వాటర్ రిసోర్సెస్ -6, ఎండోమెంట్ - 1, ట్రాన్స్పోర్ట్ -1, ఏ.పి.ఎస్.పి.సి.ఎల్ -10, ఫ్యామిలీ వెల్ఫేర్ - 6, బి.సి.వెల్ఫేర్ -3, తెలుగు గంగ ప్రాజెక్ట్ -1, డా. ఎన్.టి ఆర్ వైద్య సేవ - 1, టి.టి.డి -1, సెకండరీ హెల్త్ - 5, ఎంప్లాయిమెంట్ - 1, ఎస్.సి కార్పొరేషన్ - 1, తుడా -3, మత్స్యశాఖ -1, రూరల్ డెవలప్మెంట్ -1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -1, సివిల్ సప్లై -7, ఏపీఐఐసీ -1, ఎస్సీ కార్పొరేషన్ -1, అటవీశాఖ -1, ఏపీఎస్ఆర్టీసీ -2, ఐ అండ్ పీ ఆర్ - 2, ఎల్ డి ఎం -1, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ -1, లేబర్ -1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1 వెరసి మొత్తం 443 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్మారకార్థం జాతీయ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

## బొజ్జల--విక్రమ్ విద్యా సంస్థలు & ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్మారకార్థం " 4వ జాతీయ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్" ఫిబ్రవరి 21 నుండి 27 వరకు దక్షిణ కైలాస్ నగర్‌లోని విక్రమ్ టెన్నిస్ అకాడమీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. వివిధ రాష్ట్రాల నుండి సీనియర్ టెన్నిస్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని పోటీలు రసవత్తరంగా సాగిస్తున్నారు. విక్రమ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొజ్జల బృందమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను






ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో ముచ్చటిస్తూ, క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి క్రీడల పట్ల అపారమైన అభిమానం కలిగిన నాయకుడని, యువతను క్రీడల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు ఎప్పుడూ ప్రోత్సహిస్తారని వారు తెలిపారు. విక్రమ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహించడం ఆనందదాయకమని ప్రశంసించారు. విక్రమ్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్,కరస్పాండెంట్,ముని లక్ష్మి , రామకృష్ణ యాదవ్,రిటైర్డ్ జిల్లా జడ్జి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్లను నిర్వహించి, శ్రీకాళహస్తిని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. బొజ్జల--విక్రమ్-- ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్, స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సేవలను స్మరించుకుంటూ క్రీడా రంగానికి ప్రేరణగా నిలుస్తోంది.

# సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో జాతీయ సెమినార్ విజయవంతం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం




రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సోమవారం నాడు "వినూత్న ఔషధ పంపిణీ కోసం లిపిడ్ ఆధారిత సూత్రీకరణలు" అనే అంశం పై ఒక రోజు జాతీయ సెమినార్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సెమినార్కు అమెరికా దేశంలోని ఆబర్న్ విశ్వవిద్యాలయంకు



చెందిన హారిసన్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ డా. జే బాబు రామాపురం గారు వక్తగా హాజరై ఉపన్యాసం అందించారు. లిపిడ్ ఆధారిత ఔషధ రూపకల్పనలో ఆధునిక పద్ధతులు, నూతన ఔషధ పంపిణీ సాంకేతికతలు, బయో అవైలబిలిటీ మెరుగుదల వంటి అంశాలపై అయిన సమగ్రంగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఐ క్యుఏసిఆధ్వర్యంలో, ఐఐసీ మరియు ఆర్2డి సెల్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసన్నరాజు, బోధన సిట్టింది.



# తిరుపతి పార్లమెంట్ తెదేపా కార్యాలయం శంకుస్థాపన విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఆధ్వర్యంలోడాలర్స్ దివాకర్ రెడ్డి నాయకత్వంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ స్వంత కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం అవిలాలలో



ఘనంగా నిర్వహించబడింది. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి , పార్లమెంట్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే సుళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్సహా పలువురు ప్రజాప్రతిని ధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత నందమూరి తారక రామారావు ఆత్మగౌరవ స్ఫూర్తితో స్థాపితమైన తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో అభివృద్ధి రాజకీయాలకు మార్గదర్శక శక్తిగా నిలుస్తోంది. యువనేత నారా లోకేష్ చైతన్యంతో పార్టీ మరింత బలోపేతంఅవుతుందిఅన్నారు.ఇది కేవలం భవనం శంకుస్థాపన కాదు, ఇది ప్రతి కార్యకర్త ఆశయాలకు పునాది, ఇది తిరుపతి పార్లమెంట్ టిడిపి ఆత్మగౌరవానికి శాశ్వత నిలయం అన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బొజ్జల బృందమ్మకు టైలర్స్ డే ఆహ్వానం

## - శ్రీకాళహస్తి టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్

**. స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ కు టైలర్స్ డే ఆహ్వాన పత్రాన్ని అందజేసిన శ్రీకాళహస్తి టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య.**



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

ఈరోజు టైలర్ కార్యాలయంలో నందు ఆదివారం 22- 2 -26 ఉదయం 10 గంటలకు నూతన కమిటీ సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ టైలర్స్ డే సందర్భంగా ముఖ్య ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొంటారు. వారితోపాటు మరికొందరు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని బాలయ్య తెలుపుతూ టైలర్స్ డే కి సంబంధించిన కార్యక్రమాలు గురించి టైలర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి చర్చించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ కు టైలర్ సోదరులు టైలర్స్ డే కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. అధ్యక్షులు బాలయ్య ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి మాతృమూర్తిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సాలువాతో సత్కరించి టైలర్స్ డే ఆహ్వాన పత్రాన్ని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులు బాలయ్య, చెంగయ్య, రమేష్ సురేష్ రాయల్ చరణ్ వెంకటముని మౌలా, మనీ, వేణు మునీంద్ర వెల్సన్ టైలర్, బత్తయ్య రాము రాయల్ రాంబాబు గోపి కర్ణ జాకీర్ ధనంజయల్ రాయల్ విజయ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పి-4 బంగారు కుటుంబం పథకం

## థింక్ గ్యాస్ ఆధ్వర్యంలో సిఎన్‌జీ ఆటో పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్




ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-4 లో భాగంగా బంగారు కుటుంబం పథకం కింద, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే దిశగా తిరుచ్చానూరు ప్రాంతానికి చెందిన మంగమ్మ కుమారుడు శరవణకు, థింక్ గ్యాస్ సంస్థ ఆధ్వర్యంలో స్పాన్సర్ చేసిన సిఎన్‌జీ



ఆటోను సోమవారం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పి-4 బంగారు కుటుంబం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. థింక్ గ్యాస్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని చెప్పారు.సిఎన్‌జీ వాహనాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభించడంతో పాటు, ఇంధన వ్యయం తగ్గి లబ్ధిదారులకు ఆర్థిక లాభం చేకూరుతుందని కలెక్టర్ వివరించారు. ఈ అవకాశాన్ని శరవణ కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకుని తన కుటుంబ ఆర్థిక స్థితినిమెరుగుపరుచుకోవాలనితెలిపారు.శరవణ మాట్లాడుతూ, పి-4 బంగారు కుటుంబం పథకం ద్వారా తనకు స్వయం ఉపాధి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ మరియు థింక్ గ్యాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి మురళీమోహన్, థింక్ గ్యాస్ ప్రతినిధులు ప్రసాద్, చాణక్య సంబంధిత అధికారులు, శరవణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం తిరుమలలో నాఖాబందీ కార్యక్రమం నిర్వహణ.

**- తిరుమలలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది.**



ప్రజా భూమి ప్రతినిధి:తిరుమల

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు. ఐపిఎస్., టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి శ్రీ మురళీకృష్ణ, ఐపిఎస్., ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో, తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో బాలాజీ నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయి నాఖాబందీ కార్యక్ర మం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్ శాఖ, టీటీడీ రెవెన్యూ, రెవెన్యూ శాఖ, దీణ టీమ్స్, ఎక్సైజ్ శాఖ, హెల్త్ శాఖలకు చెందిన సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 6 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బాలాజీ నగర్ ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా టీటీడీ కేటాయించిన నివాసాల్లో అనుమతిపొందిన వ్యక్తులే ఉంటున్నారా లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా నివసిస్తున్నారా అనే కోణంలో పరిశీలన చేస్తున్నామని తెలియజేశారు

# ఆదర్శ వృద్ధాశ్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ అల్పాహార వితరణ



ప్రజా భూమి ప్రతినిధి : ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఆదర్శ వృద్ధాశ్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ వికృతమాల గ్రామం లోని శ్రీలక్ష్మి నరసింహ చారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలో ఆదివారం ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దివంగత ఇట్టి కోట ఆదిలక్ష్మి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధులకు వికలాంగులకు స్వయంగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను, వికలాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు మరియు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ బాలు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



అయోడిన్(ఉప్పు) వాడకం వల్ల విద్యార్థులకు సూక్ష్మ పోషకాలు లభ్యమవుతాయని యు పి హెచ్ సి శ్రీరామ్ నగర్ కాలనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు అన్నారు. సోమవారం అయోడిన్ సర్వేలో భాగంగా జిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులలో పోషక ఆహార స్థితిగతులను అధ్యయనం చేయడానికి అయోడిన్ కి సంబంధించి బృహత్తర కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులకు అయోడిన్ (ఉప్పు) వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అయోడిన్ లోపం ఉంటే జీవక్రియ మందగిస్తుందని, దీనివల్ల అలసట, అసహనం, బలహీనత, బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయి అన్నారు. థైరాయిడ్ గ్రంథి సరైన మోతాదులో హార్మోన్ విడుదల చేయాలంటే అయోడిన్ వాడకం తప్పనిసరి అని అన్నారు. అయోడిన్ వాడకం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, శారీరక, మానసిక, ఆరోగ్యం, పెరుగుదల, చురుకుదనానికి ఉప్పు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కళావతి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

## పరీక్షా కేంద్ర వద్ద డ్రోన్ తో సైతం నిఘా పెట్టిన జిల్లా పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు



సోమవారం నుండి మొదలైన ఇంటర్మీడియట్ పరీక్షల నేపధ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షల నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రాన్ని అత్యంత సున్నితంగా పరిగణనలోకి తీసుకొని భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా, పూర్తిస్థాయిలో పరీక్షలపై దృష్టి సారించేలా సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ ఏర్పాట్లు చేపట్టారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించి నిఘా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా పరీక్ష ప్రారంభానికి ముందే కేంద్రాల పరిసరాలను పరిశీలించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకునేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద అనవసర గుంపులు చేరకుండా సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు, విద్యార్థులు తప్ప ఇతరులకు అనుమతి లేకుండా నియంత్రణలు విధించారు.ఈసారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్ నిఘాను కూడా ఏర్పాటు చేశారు. డ్రోన్ ద్వారా పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షిస్తూ, కాపీయింగ్, అనుమానాస్పద కదలికలు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు ఏవైనా జరిగితే తక్షణమే గుర్తించి చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా పోలీసులు పరీక్షలు నిర్వహించే అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పరీక్షల ముగింపు వరకు ఇదే స్థాయిలో బందోబస్తు కొనసాగుతుందని తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందికి ఒక్కొక్కరికి రూ.10,000


## మొత్తం రూ. 1,60,000/- జరిమానా విధించిన కోర్టు

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్ ఆధ్వర్యంలో, చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ . జి. నిత్య బాబు ఆదివారం రాత్రి నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 16 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. సోమవారం ఉదయం చిత్తూరు ఫస్ట్ స్పెషల్ జ్యుడీషియల్ , సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి శ్రీమతి కే. పరిమళ దేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం 16 మందికి రూ.1,60,000/- జరిమానా విధించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి . నిత్య బాబు హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపినప్పుడు మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం: మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు.రెండవసారి నేరం చేస్తే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు. కాబట్టి వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు మరియు రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. నిత్య బాబు కోరారు.

# ఇటీవల మరణించిన సర్వేయర్ కుటుంబానికి జిల్లా కలెక్టర్ చేయూత



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: స్థానిక కలెక్టరేట్లోని సోమవారం సాయంత్రం సమయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ఇటీవల మరణించిన సర్వేయర్ కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం అందజేశారు.చిత్తూరు జిల్లా కుప్పం రెవిన్యూ డివిజన్ గుడిపల్లి మండలం చీకటి పల్లి గ్రామ సర్వేయర్ ఏ తులసీరామ్ (డిప్యూటేషన్ పై విజయపురం మండలంలో పనిచేయుచున్న) నగిరి ఆర్డీవో కార్యాలయంలో సమావేశమునకు హాజరు కావడానికి బైక్ పై 19-12- 2025వ తేదీన వెళ్ళుచు ప్రమాదానికి గురై మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం గా జిల్లా సర్వే ఉద్యోగులందరూ కలిసి =ం. 1,95,750/- మరియు డిస్టిక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా 41 వేల రూపాయలు మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ గారి నిధుల నుంచి రెండు లక్షల రూపాయలు మొత్తం కలిపి 4,36,750/- వారి కుటుంబానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ చే అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, సర్వ శిక్ష అభియాన్ పిడి వెంకటరమణ, సిపిఓ శ్రీనివాసులు , జిల్లా సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ టీ జయరాజ్ గారు, సర్వే ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కిరణ్ కుమార్, యోగేష్ ,చరణ్, డిస్టిక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రమణారెడ్డి మరియు శివయ్య పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిములను వెంటనే చెల్లించాలి

## ఏపీ భవననిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కత్తి రవి డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐదో తేదీన జరిగిన సమీక్షా సమావేశంలో గత ఐదేళ్లుగా పెండింగులో ఉన్న క్లెయిములు చెల్లింపు గురించిన ప్రస్తావన లేకపోవడంతో కార్మికులు నిరాశకు గురయ్యారని ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటియుసి అనుబంధం) జనమాల గురవయ్య కత్తి రవి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈరోజు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఆర్డీవో కార్యాలయంలో ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మూలనపెట్టిన భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించడం , కొన్ని పాత పథకాలను కొనసాగించాలని నిర్ణయించడం సంతోషకరమని వారు ప్రకటనలో పేర్కొన్నారు. అయితే కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్న రెండు కీలక పథకాల గురించి నిన్నటి సమీక్ష సమావేశంలో ప్రస్తావన లేకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు.వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని , పాత క్లెయిములను చెల్లించాలని, గత రెండు సంవత్సరాలుగా భవననిర్మాణ కార్మికులు ఎన్నో పోరాటాలు సాగించారని, కార్మిక సమస్యలు పరిష్కారం చేస్తామని కూటమి నేతలు హామీలు కూడా ఇచ్చారని గుర్తు చేశారు.అయితే కార్మికులు గత ఐదేళ్లుగా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న 46 వేల పెండింగు క్లెయిములు చెల్లింపు సమస్యపై ఈ సమావేశం ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించకపోవడం కార్మికులను నిరాశకు గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం క్లెయిములను పెండింగులో పెట్టడం ద్వారా చేసిన అన్యాయాన్ని కూటమి ప్రభుత్వం సరిదిద్దుతుందన్న కార్మికుల ఆశలపై నీళ్లు చల్లడం భావ్యం కాదని, గతంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి పైనా , ఉప ముఖ్యమంత్రి పైనా ఉందని స్పష్టం చేశారు.ప్రమాదాల్లో మరణించిన భవననిర్మాణ కార్మికుల కుటుంబాలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఐదు లక్షల రూపాయల పరిహారం, అంగ వైకల్యానికి గురైన కార్మికులకు పరిహారం చెల్లించే పథకం కూడా గతంలో అమలులో ఉండేదని, ప్రస్తుతం ప్రకటించిన పథకాల్లో దీని ప్రస్తావన కూడా లేదని, దాంతో ఆ పథకం రద్దవుతుందని భవననిర్మాణ కార్మికులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.భవన నిర్మాణ కార్మికులు తరచూ పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురవుతున్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ పథకాన్ని కొనసాగించాలని, పరిహారం మొత్తాన్ని తెలంగాణాలో మాదిరి పది లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద పరిహార పథకాన్ని రద్దు చేసే గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని కూటమి ప్రభుత్వం కూడా కొనసాగించరాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్ష సమావేశంలో పక్కన పెట్టిన పాత క్లెయిముల చెల్లింపు, ప్రమాద పరిహారం చెల్లింపు పథకాలు కూడా తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని, దీనిపై ప్రభుత్వం తక్షణం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మికసంఘం (ఎఐటియుసి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్. బాలగునాదం. అయ్యప్ప. బాలాజీ. సాయి. రమేష్.దేవిడ్.పొన్నయ్య పాల్గొన్నారు

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా విలువల విద్యా సదస్సు

## విలువలు లేని విద్య వ్యర్థం : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్








ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

విలువలు లేని విద్య వ్యర్థం అని సమగ్ర అభివృద్ధికి విలువలతో కూడిన విద్య అవసరమని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విలువల విద్యా సదస్సు లో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, బ్రాహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు రేపటి సమాజ నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు. పాఠ్యాంశాల బోధనతో పాటు నైతిక విలువలను పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున ఒక చక్కటి ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మానవతా విలువలు తగ్గిపోతున్నాయని ముఖ్యంగా చిన్నపిల్లల స్థాయి నుండే వీటిని అలవర్చుకోవాలన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు వీటిని నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ పాఠశాలలో విద్యార్థుల మధ్య పోటీ తత్వం పెరిగిపోవడంతో మానవతా విలువలను పక్కన పెడుతున్నారన్నారు. ఎక్కువ ప్రాధాన్యత పోటీ తత్వానికే ఇస్తూ విలువలను విస్మరిస్తున్నారన్నారు. ఈ అంశంలో ఉపాధ్యాయులు కూడా వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు రావడం వల్ల సమాజంలో ఎన్నో అరిష్టాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఈమధ్య సోషల్ మీడియా వైపు పిల్లలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని దీనివల్ల అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రద్ధ పెట్టి విద్యా వ్యవస్థలో మానవతా విలువలను మరళా తీసుకురావాలని పాఠ్యాంశంలో వీటిని ఎలా భాగం చేయాలి అనే దానిపై ఆలోచన చేసి మంచి కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా సోమవారం మనకు రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మశ్రీ శ్రీ చాగంటి కోటేశ్వరరావుని అడ్వైజర్ గా నియమించి విద్యా విలువలను పెంపొందించడానికి అర్థమయ్యే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. పిల్లలు మంచి విలువలను అలవర్చుకొని సమాజాన్ని విలువలతో తీర్చిదిద్దుతారని ఈ కార్యక్రమం ద్వారా కోరుకుంటున్నానన్నారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో ఈ కార్యక్రమం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ రోజున తిరుపతిలో ఈ కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు. విలువలతో కూడిన విద్య నేటి సమాజానికి ఎంతో అవసరమని భవిష్యత్తు తరాలకు చాలా ఉపయోగకరమని అన్నారు. పిల్లల్లో సమయపాలన, ఆత్మస్థైర్యం సరిగా ఉండడం లేదని, వాటన్నింటినీ అధిగమించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ యం వి కృష్ణారెడ్డి, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీమతి ఆర్.ఉష, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్, తిరుపతి అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష జి.గౌరీ శంకర్ రావు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో ఆధ్యాత్మికాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి టూ నాయుడుపేట బస్సులు కోసం ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు -బస్సుల కోసం ఎదురుచూపులు



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట బస్టాండ్ నిరంతరం కొన్ని వందల మంది తిరుపతికి తిరుమల కి ఇతర రాష్ట్రాలకి వెళ్లేటువంటి రహదారి ఉన్నది. నాయుడుపేట నుంచి తిరుపతి శ్రీకాళహస్తి బస్సులు కొరత తక్కువ సర్వీసులు రద్దీ టికెట్ ధరలు పెరుగుదల వంటి సమస్యల మీద ప్రజాభూమి పత్రికలో అక్టోబర్ 14వ తేదీ న 2025 వార్త ప్రచురించడం జరిగింది. దీని తర్వాత కొన్ని రోజులపాటు నామక వాస్తు కు గూడూరు డిపో నుండి సూళ్లూరుపేట డిపో నుండి బస్సులు నడపడం జరిగింది. మరలా ఇదే సమస్యలతో తిరిగి కొన్ని రోజుల తర్వాత ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆర్డినరీ సర్వీసులు లేనందున రద్దీ తట్టుకునేవారు నిలబడి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది ప్రభుత్వం చెప్పే ఉచిత ప్రయాణం ప్రత్యేకంగా మహిళలకు కూడా కొన్ని నిబంధనలు పరిమితుల మధ్య మాత్రమే ప్రయాణం అనేది జరుగుతుంది ప్రస్తుతం ఉన్న బస్సరీస్లో పరిస్థితి నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తికి రోజు కొత్తగా ఉన్నందున ప్రయాణికులు మరొక దారి లేక ఆటోలు ను ఆశ్రయిస్తున్నారు. రహదారుల మీద ఆటో వాళ్ళు పరిమితులకు మించి ఎక్కువగా ఆటోలో ఎక్కించుకోవడం వల్ల అదుపుతప్పి వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి వీటన్నింటినీ డిపో మేనేజర్లు గుర్తుంచుకొని ప్రతి బస్సు నాయుడుపేట బస్టాండ్ లోపలికి వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. మహిళలకు ప్రత్యేక ప్రయాణం వల్ల బస్సుల రద్దీ పెరిగిపోవడం సీట్లు లేకపోవడం ప్రయాణికులకు పెనుబారంగానే ఉంది ముఖ్యంగా ఎక్స్ప్రెస్ ప్రైవేట్ బస్సుల్లో టికెట్ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల పలువురు ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు మహిళలకు ఎదురవుతున్న ప్రత్యేక సమస్యల పైన ప్రభుత్వం దృష్టి సారించి ఎక్కువగా బస్సులను నడపాలని ఎలాంటి పరిస్థితుల్లో నైనా నాయుడుపేట శ్రీకాళహస్తికి బస్సులు కొరత తగ్గించాలని కోరుకుంటున్నారు. రహదారి నాయుడుపేట బయట వెళ్లడం వలన కొన్ని డిపోల బస్సులు నాయుడుపేట లోపలికి రాకుండానే బయట నుంచి వెళ్లిపోవడం జరుగుతుంది . దీని వలన కూడా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇంకనైనా ఆర్టిసి డిపో స్పందించి ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా సరైన టయానికి బస్సులు నడపటానికి వీలు కల్పిస్తారని ప్రజలు కోరుతున్నారు

# గురప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

## మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు


ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు





తొట్టంబేడు మండలం కత్తి వారి కండ్రిగ దళితవాడలో గుర్రప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు భూమి పూజ నిర్వహించారు. కత్తి వారి కండ్రిక గ్రామంలో శ్రీ గుర్రప్ప స్వామి ఆలయాన్ని నిర్మించాలని గ్రామస్తులు నిర్ణయించి ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు సహకారాన్ని అభ్యర్థించారు. నూతన గురప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ఎస్సివి నాయుడు తను వంతు సహాయ సహకారాలు అందించారు. సోమవారం ఆలయ నిర్మాణం భూమి పూజకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ సి వి నాయుడు కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయ పద్ధతిలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ ఎస్ సి వి నాయుడు చేతుల మీదుగా నిర్వహింపజేశారు. పరమేశ్వరుడు వివిధ రూపాల్లో ఉంటాడని గుర్రప్ప స్వామి పరమేశ్వరునీ ప్రతిరూపమని, గ్రామాలు ఆధ్యాత్మిక చింతనతో వర్ధిల్లాలని అప్పుడే ప్రజలు సుఖశాంతులతో ఉంటారని ఎస్ సి వి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# బసవేశ్వర ఆలయ మండపం ఆక్రమణ పై ఆరోపణలు



ప్రజా భూమి ప్రతినిధిరేణిగుంట

రేణిగుంట మండలం నీలుసానిపేట గ్రామంలోని ,సుమారు వెయ్యేళ్ల చరిత్ర కలిగిన, బసవేశ్వరుడి ఆలయ మండపం కబ్జాకు గురైందని ,గ్రామస్తులు ఆరోపించారు. ఆలయ మండపం, కోనేరు గ్రామకంఠం పేరుతో, రిజిస్ట్రేషన్ చేసుకుని ఆక్రమించుకున్నారని తెలిపారు. అలాగే సోమయ్య, నల్లపాలెం కాలువలను ,కూడా కబ్జా చేశారని వాపోయారు. అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారం కోసమే అంగన్వాడీల రిలే దీక్షలు

ప్రజా భామి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్




ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు కాలం గడిచినప్పటికీ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోవడం ఎంతో దుర్మార్గమని సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఐ.సి.డి.ఎస్ కార్యాలయం ఎదుట సోమవారం ప్రజా సంఘాలైన సి.ఐ.టి.యు, ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు నాయకులు పెనగడం గురవయ్య మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పోషక ఆహారం, శిశువుల ఆరోగ్యం, పిల్లల పోషణ స్థాయిని పెంచి పిల్లల శారీరక మానసిక పెరుగుదలకు బాటలు వేసే అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలు వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ 42 రోజులు దీక్షలు నిర్వహించిన సమయంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు వారి దీక్ష శిబిరాల వద్దకు వచ్చి మా పార్టీ అధికారంలోకి రాగానే నీ న్యాయమైన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని తెలిపారని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కింద ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్తకు 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని ప్రజా సంఘాల తరపున డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 25, 26, 27వ తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట రిలే దీక్షలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు గంధం మణి, రాజా, రేవతి, పుష్ప, సక్కుబాయి, ఐ. ఎఫ్.టి.యు నాయకులు జాకీర్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సాధికారతే ఎన్డీయే కూటమి లక్ష్యం

## -యం.సుబ్బయ్య, గిరిజన సలహా మండలి




ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకుని 20 నెలల్లోనే గణనీయమైన ప్రగతిని సాధిస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తోనే గిరిజన సాధికారత సాధ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు యం.సుబ్బయ్య పేర్కొన్నారు. ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం, లోబావి (భరద్వాజ తీర్థం) లోని యస్టీ కాలనీలో ఉన్న గిరిజన నాయకులతో కలిసి బడ్జెట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించి మాట్లాడటం జరిగింది. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్టీ కాంపోనెంట్ కోసం రూ. 9,190 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి, సంక్షేమానికి అంకితభావంతో కృషిచేస్తోందని తెలిపారు. ఎస్టీలు నిర్మించుకునే ఇళ్ల నిర్మాణానికి వారి పై ఆర్థిక భారం పడకుండా అదనంగా రూ. 75,000 రూపాయలు ఇస్తుండటం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఎస్టీల వసతి గృహాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అనుసంధాన రహదారుల కోసం బడ్జెట్ లో రూ.100 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం కేటాయించిందని. అలాగే రూ.15 కోట్లతో గిరిజన స్వాతంత్ర్య సమర యోధుల మ్యూజియం ఏర్పాటు, రాష్ట్రంలో ఉన్న 9 ఐటీడీఏల నిర్వహణకు రూ: 28.63 కోట్లు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్టి విద్యార్థుల భవిష్యత్తు కోసం 4.22 కోట్ల వ్యయంతో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, అందుకు విజయవాడ, తిరుపతి విశాఖపట్నం కేంద్రాలుగా 3 రీజియన్లలో ఉచిత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోచింగ్ సెంటర్ల ఏర్పాటు చేయడం ద్వారా ఎస్టి విద్యార్థులు సివిల్ సర్వీసుల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి రాయితీ పథకానికి 138 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకానికి 433.51 కోట్లు, ఉచిత విద్యుత్తుకు 100.00 కోట్లు, కాఫీ తోటల విస్తరణకు 16.88 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, కన్నయ్య, సుబ్రహ్మణ్యం, నాగ, పూర్ణ, చెంగమ్మ, గంగమ్మ, లక్ష్మమ్మ, రత్నమ్మ, లక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పోరాట హామీలను అమలు చేయాలి

## -అంగన్వాడీలకు న్యాయం చేయాలి -నిరసన దీక్షలో సీఐటియూ నాయకులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

గత ప్రభుత్వంలో 42 రోజులపాటు చేసిన పోరాటంలో నేటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి వి. ఆర్. రాము, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేశారు. 'కనీస వేతనం ముద్దు – గౌరవ వేతనం వద్దు అనే నినాదాలు చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి.అర్. రాము, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభమ్మ, కార్యదర్శి అరుణ మాట్లాడుతూ, చిన్నారులకు పౌష్టికాహారం అందించే అంగన్వాడీలకు వేతనాలు పెంపుదల చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు 42 రోజుల సమ్మె సమయంలో పోరాట శిబిరాలకు వచ్చి అంగన్వాడీలకు మద్దతు తెలుపుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణతో పాటు టిడిపి నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల సమస్యలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి బడ్జెట్ లోనూ ఐసిడిఎస్ కు నిధులను తగ్గిస్తూ ఆ సంస్థను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. 2016లో సుప్రీంకోర్టు కనీస వేతనంగా రూ.26,000 చెల్లించాలని తీర్పు ఇచ్చిందని, అలాగే గుజరాత్ హైకోర్టు అంగన్వాడి వర్కర్లకు రూ.24,800, హెల్పర్లకు రూ.21,300 వేతనం చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని తీర్పు చెప్పిందని తెలిపారు. అయితే ఏ ప్రభుత్వం కూడా ఈ కోర్టు తీర్పులను అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర నాయకత్వం పలు మార్లు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జీఓలు విడుదల చేయాలని కోరినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 23, 24 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు శైల, శిరీష, వరలక్ష్మి, మీనాక్షి, లావణ్య, నిర్మల, ఈశ్వరమ్మ, భాగ్యమ్మ, రూప, నాగరత్న, సాహేర, శారద, ధనమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్మికులు నిరసన




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

-కూటమి ప్రభుత్వం అంగన్వాడీ చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు, ఎన్నికల ముందు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన, హామీలను అమలు చేయాలని అంగన్వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం నాడు రేణిగుంట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు సందర్భంగా మొదటి రోజు అంబికా, రాధమ్మ, గౌరీ, లీల, భూలక్ష్మి, రేవతి, శైలజ, రేవతి, హైమావతి, 9 మందికి పూలమాల వేసి రిలే నిరాహార దీక్ష శిబిరంలో కూర్చోవడం జరిగింది. అంగన్వాడీ దీక్షలకు మద్దతుగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొండ్రెడ్డి హరినాథ్, కరీముల్లా, రేణిగుంట మండల కన్వీనర్ సెల్వరాజ్,ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.ఈశ్వరమ్మ, సిపిఎం పార్టీ సీనియర్ నేత వెంకటరమణ దీక్షా శిబిరంలో కూర్చొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ధనమ్మ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో 43 రోజులు సమ్మె చేస్తూ దీక్షలు చేపట్టామని ఆనాడు ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు డిమాండ్లు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా రాసి ఇచ్చి మాట తప్పిందని.. తెలుగుదేశం కూటం ప్రభుత్వం అధికారంలోకొస్తే అక్క చెల్లెమ్మల డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు మా బాధలు తీర్చలేదని అందుకే మండల కేంద్రంలో రెండురోజులు, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మూడు రోజులు రిలే నిరాహార దీక్షలకు సిఐటియు నాయకత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీలకు ఇస్తున్న 11,500రూ. వేతనం నుండి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26 వేల రూపాయ లు వరకు జీతం పెంచాలని డిమాండ్ చేశారు. వేసవి సెలవులు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, మెనూ చార్జీలు పెంపు, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం సప్లై చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు వర్తింపు చేయాలని, ఇంటిస్థలాలు మంజూరు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలుఇవ్వాలని, గ్రాడ్యువిటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేణిగుంట మండలం, ఏర్పేడు మండలం కలిసి అంగన్వాడి టీచర్లు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అభినంద సభ






ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి దేవస్థానంలో 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించిన ఆలయ అధికారులు మున్సిపల్ శాఖ అధికారులు పోలీస్ అధికారులు ప్రత్యేక అధికారులు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇటువంటి మహోత్సవమైన సభలో అధికారులకు శాలువా షీల్డ్ తొ సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అన్ని శాఖ అధికారులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# గంగుడు పల్లి, మల్లయ్యపల్లి గ్రామాల్లో అయోడిన్ లోప నివారణా పై సర్వే ..!




ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

జాతీయ అయోడిన్ లోప నివారణా కార్యక్రమం లో భాగంగా సోమవారం జిల్లా ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో గంగుడుపల్లి మరియు మల్లయ్యపల్లి గ్రామాల్లో పిల్లలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు మరియు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 100 మంది విద్యార్థులను పరీక్షించి, వారి ఆరోగ్య స్థితిగతులను సమీక్షించారు.ముఖ్య అంశాలు:సర్వేలో భాగంగా విద్యార్థుల నుంచి యూరిన్ శాంపిల్స్‌ను సేకరించారు. అదేవిధంగా వారు ఇళ్లలో నిత్యం వాడుతున్న ఉప్పు నమూనాలను కూడా సేకరించి, వాటిలో అయోడిన్ శాతం ఎంత ఉందో విశ్లేషించడానికి జిల్లా కేంద్రంలోని ల్యాబొరేటరీకి పంపారు. అయోడిన్ లోపం వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యల పట్ల గ్రామస్థులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖకు చెందిన ప్రముఖవైద్యులు: డాక్టర్ బొల్లినేని కుసుమ, డాక్టర్ రాసినేని శిరీషతో పాటుఆరోగ్య సిబ్బంది: శివరాజు, వాసుదేవ రెడ్డి, దీపికా, ఏ ఎన్ ఎం లు శివకుమారి,సంధ్య మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసర్వే విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యాలకు మరియు తల్లిదండ్రులకు వైద్య బృందం ధన్యవాదాలు తెలిపారు.

# మామిడి రైతులకు ఉద్యానశాఖ ప్రోత్సాహం

## -ఎస్.శైలజ..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

పాకాల మండలంలో మామిడి పం టకు నాణ్యమైన దిగుబడి సాధించేం దుకు ఉద్యానశాఖ రైతులకు ప్రోత్సాహక కార్యక్రమం నుసోమవారం ఉద్యాన శాఖాధికారి ఎస్.శైలజ ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మామిడి పంటలో మంచి నాణ్యతతో పాటు అధిక దిగుబడి సాధించాలని అధికారులు సూచించారు.¯ైతులకు ఫ్రూట్ కవర్ల ఉపయోగాలుగురించి వివరించారు.మండలంలోని రైతులకు 50% రాయితీతో తొమ్మిది లక్షల ఫ్రూట్ కవర్లుపంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి మందాలపువెంకటేష్ బాబు, టిడిపి పాకాల పట్టణ అధ్యక్షుడు ఎల్.బి నిఖిల్ చౌదరి, కార్యదర్శి ఫల్గుణ,ప్రభుత్వ ఆసుపత్రి మాజీ కమిటీ చైర్మన్ కనకరాజన్, దేవరింటి మోహన్,అనంతనేని బాలాజీ, జింకలమిట్ట చంద్రశేఖర్, మందాలపు గోకుల్, వివి చౌదరితోపాటు కూటమి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేట ఐసిడిఎస్ వద్ద అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

దీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నాయుడుపేట,పెళ్ళకూరు,ఓజిలి మండలాల అంగనవాడిలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శివకవి ముకుంద,అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి శ్యామలమ్మ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను చులకనగా చూస్తున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఐసిడిఎస్ ప్రస్థావన లేదన్నారు.బడ్జెట్లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలన్నారు.ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని,జి ఏ ఎస్ అమలు చేయాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు.అంగన్వాడీలకు గ్రాట్యుటి అమలు చేయాలని,ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపజేయాలన్నారు. అంగన్వాడిల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిఐటియు అండగా ఉంటుందన్నారు.వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని లేని పక్షంలో ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తామని అన్నారు.



# స్వర్ణముఖి బ్రిడ్జి అభివృద్ధిపై అసెంబ్లీలో గలం విప్పిన ఎమ్మెల్యే విజయశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలంలో నాయుడుపేట పట్టణం దగ్గర సువర్ణముఖి బ్రిడ్జి 1980 సంవత్సరంలో నిర్మించడం జరిగింది ఇది రెండు నియోజకవర్గాల ండి ఇది కలుపుతుంది అంతేకాకుండా మేనకూరు సెస్ లో ఉన్నటువంటి అన్ని కంపెనీలకు కార్మికులు కంపెనీల బస్సులు లారీలు అన్ని ఈవంతం మీదనే నిరంతరం రవాణా జరుగుతుంది. వర్షాకాలం మొదలైతే లేదా స్వర్ణముఖి నది ఉధృతంగా లేదా నీళ్లు ఎక్కువగా వస్తే ఈ వంతెన మీద నుంచి రాకపోకలు ఎంచుకోవడం జరుగుతుంది దీనిని మనసులో ఉంచుకుని ఆర్ అండ్ బి అధికారులు దీని మీద చర్యలు తీసుకోవాలని హై లెవెల్ వంతెన ను ఏర్పాటు చేయాలని దానికి తమ వంతు కృషి ఉంటుందని కోరడమైనది.

# విలువల విద్యపై ఆధ్యాత్మిక ప్రవచనం



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ ఆధ్యాత్మిక వక్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విలువల విద్య పై ప్రత్యక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నైతిక విలువలు, సంస్కారం, దేశభక్తి భావాలు పెంపొందించేందుకు దోహదపడింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎ. మునిసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు విలువల ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు ఎ. శ్రీనివాసులు, పి. సుబ్బారావు, ఎం. మెర్సీ వేదవల్లి కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు మంచి నడవడి, తల్లిదండ్రులపట్ల గౌరవం, గురుభక్తి, సమాజ సేవ వంటి అంశాలపై స్ఫూర్తిదాయకంగా ఉపన్యసించారుఆయన ప్రసంగం విద్యార్థులను ఆలోచింపజేసే విధంగా ఉండటంతో అందరూ ఆసక్తిగా ఆలకించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

# పగడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకుంటున్నారు. నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ పరీక్షల కోసం నాయుడుపేటలో ఐదు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవడం జరిగింది . మొదటి రోజు పరీక్షలు కావడంతో తల్లిదండ్రులు తమ బిడ్డలను పరీక్ష కేంద్రాల వద్దకు తీసుకుని వస్తున్నారు. మొదటిరోజు తిరుపతి జిల్లాలో 31,014 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 30217 మంది విద్యార్థులు హాజరయ్యారు 797 మంది విద్యార్థులు రావడం గమనార్హం. పరీక్ష తొలి రోజు ప్రశాంతంగా జరిగింది పరీక్షా కేంద్రాలను కొంతమంది అధికారులు తనిఖీ చేయడం జరిగింది. పరీక్షా అనంతరం విద్యార్థులు మొదటి రోజు ఇంటర్ పరీక్ష ప్రశ్నాపత్రం సులభంగా ఉందంటూ పలువు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు ఫస్ట్ ఇయర్ తెలుగు సంస్కృతం పరీక్షలు జరిగాయి తాము దాదాపు 90 ప్లస్ మార్కులు చేసే అవకాశం ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

# రేణిగుంటలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

సోమవారం నుంచి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలో పరీక్షా కేంద్రాల వద్ద, విద్యార్థులు ఉత్సాహంగా, కొంత ఉత్కంఠతో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. రేణిగుంట పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ , నారాయణ జూనియర్ కాలేజ్ , ఎస్ ఆర్ కాలేజ్, కె ఆర్ సి ,డిగ్రీ కాలేజ్, పరీక్షా కేంద్రంల వద్ద ,ఉదయాశీ నుంచే సందడి నెలకొంది. పరీక్ష రాసేందుకు విద్యార్థులు భారీ సంఖ్యలో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.పరీక్షా కేంద్రం వద్ద , విద్యార్థులు తమ వెంట ఎగ్జామ్ ప్యాడ్లు, హాల్ టికెట్లను తెచ్చుకుని, ఆఖరి నిమిషం వరకు, పుస్తకాలు తిరగేస్తూ కనిపించారు. పరీక్షా కేంద్రం లోపలికి వెళ్లే ముందు అధికారులు విద్యార్థులను ,క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలను ,విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తుతో ఇంటర్ ఎగ్జామ్స్ ప్రశాంతంగా,జరిగాయి.




# కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ల మీద దాడులకు ప్రతిదాడులు ఉంటాయి జాగ్రత్త.. తుంపర్తి పరమేష్



ప్రజాభూమి ధర్మవరం

కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల మీద దాడులకు ప్రతి దాడులు ఉంటాయి జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్ హెచ్చరించారు. ధర్మవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు.. దేశ భవిష్యత్ ను తాకట్టు పెట్టిన నరేంద్ర మోడీనే మొట్టమొదటి దేశద్రోహి అని, ఎందుకంటే దేశ సంపదను కోళ్లగొట్ట అంబానీ, ఆదానిలకు కట్టబెట్టి రాజ్యాంగన్ని వ్యవస్థ లని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని, అందుకు ప్రజల మద్దతు వస్తుండం చూసే కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ల మీద దాడికి పాల్పడుతున్నారని వారు తెలిపారు. మీ ఆటలు సాగనీయమని, చర్యకు ప్రతి చర్య ఉంటుందని హెచ్చరించారు.

ప్రజాభూమి
జనరల్
మంగళవారం, ఫిబ్రవరి 24, 2026


# రెవెన్యూ క్లినిక్ తో భూ సమస్యలకు సరైన చికిత్స!

- జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న విధానం
- ఇప్పటివరకు 388 దరఖాస్తుల స్వీకరణ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజల భూ సమస్యల పరిష్కారంలోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్‌కు ప్రాధాన్యమిస్తూ గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా అందుబాటులోకి తెచ్చిన రెవెన్యూ క్లినిక్ జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని.. ఫిబ్రవరి 16వ తేదీ వరకు రెవెన్యూ క్లినిక్ ద్వారా 332 దరఖాస్తులు స్వీకరించగా.. 97 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. తాజాగా సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో 56 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిని కూడా క్షుణ్నంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 2026, జనవరి 5న రెవెన్యూ క్లినిక్ సేవలను అందుబాటులోకి తీసు కు రాగా విజయవాడ, నందిగామ, తిరువూరు రెవెన్యూ డివిజన్ల నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు 332 దరఖాస్తులు రాగా.. వీటిలో 22ఏకు సంబంధించి 36 దరఖాస్తులు ఉన్నాయన్నారు. అదే విధంగా ఆర్వోఆర్‌కు సంబంధించి 59, మ్యుటేషన్లకు సంబంధించి 18, ఎఫ్-లైన్ 70, ఇతర సమస్యలకు సంబంధించి 121 అర్జీలు రాగా రెవెన్యూ సేవలకు సంబంధించి 28 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. రెవెన్యూ ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌లు పగడ్బందీగా పనిచేస్తున్నాయని.. మండల తహసీల్దార్లు, ఆర్డీవోలు రికార్డులతో సహా అందుబాటులో ఉంటున్నారన్నారు. అడంగల్‌లో తప్పుల సవరణ, ఎఫ్ లైన్ అర్జీలు, రీసర్వే సమస్యలు, జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు, 22ఏ నిషేధిత భూముల రిజిస్టర్ నుంచి పట్టా భూములను తొలగించుట, ఆక్రమణల తొలగింపు, ఆర్వోఎఫ్ఆర్ పట్టా, డీ పట్టా సమస్యలు, ఇళ్ల స్థలాల పట్టాలు, భూ సేకరణ సమస్యలు వంటి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడంలో రెవెన్యూ క్లినిక్ కీలకపాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. సాంకేతికపరమైన భూ సమస్యలు, మీ భూమి వెబ్‌సైట్‌కు సంబంధించిన సమస్యలు, సుమోటో కరెక్షన్స్, అడంగల్ నకళ్లు, కంబైన్డ్ స్కెచ్‌లు వంటివాటికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ప్రజలు అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై సమస్యల పరిష్కారం లభించేలా ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో రెవెన్యూ క్లినిక్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్పష్టం చేశారు.



## రావెళ్ల ఉదయ్ కుమార్ కు మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సన్మానం

**సేవకు డాక్టరేట్ ఔదార్యానికి గుర్తింపు: మంత్రి రవీంద్ర**

**తండ్రి స్ఫూర్తితో ఉదయ్ సేవ ఆదర్శనీయం: బుద్ధప్రసాద్**

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:
సమాజ సేవ ద్వారా డాక్టరేట్ పొందటం ఔదార్యానికి తగిన గుర్తింపు అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం రాత్రి చల్లపల్లిలోని సీఆర్ వికాస కేంద్రంలో రావెళ్ల యువసేన ఆధ్వర్యంలో ఉదయ్ కుమార్ కు సన్మాన సభ జరిగింది. ఉదయ్ కుమార్ ఇటీవల అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారిచే సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న ఈ కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి మంత్రి కొల్లు రవీంద్ర, విశిష్ట అతిథి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్-సుధాబిందు దంపతులను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. తండ్రి సేవతో స్ఫూర్తి పొంది, 2004 నుంచి సమాజ సేవ చేస్తున్న రావెళ్ల ఉదయ్ కుమార్, రావెళ్ల ప్రవీణ్ కుమార్ లను అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ తండ్రి స్ఫూర్తితో సమాజానికి సేవ చేస్తున్న రావెళ్ల ఉదయ్ కుమార్ ను అభినందించారు. ప్రకృతి విపత్తు వరదల సమయంలో లంక గ్రామాల బాధితులకు ఉదయ్ చేసిన సహాయ కార్యక్రమాలకు తాను కూడా హాజరైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో డాక్టరేట్ అందుకో వటం నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. 2004 నుంచి రావెళ్ల సేవా సమితి ద్వారా మంగళాపురం గ్రామంలో పేద విద్యార్థులకు సహాయం, జడ్పీ హైస్కూలుకు క్రీడా పరికరాలు సమకూర్చటంతో పాటు, ప్రతి ఏటా గ్రామంలో విద్యా అభివృద్ధికి అనేక సేవలు, సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. తండ్రి స్ఫూర్తితో ఉదయ్ చేస్తున్న సేవ ఆదర్శనీయం అన్నారు. స్వగ్రామంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు విద్యా, వైద్య ఖర్చులకు సహాయం, ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందిస్తున్న ఉదయ్ కుమార్ ప్రశంసనీయులు అన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ రావెళ్ల ఫౌండేషన్ ద్వారా ఉదయ్ కుమార్ విస్తృత సమాజ సేవ ద్వారా అమెరికా యూనివర్సిటీ డాక్టరేట్ అందుకోవటం వారి సేవలకు లభించిన గుర్తింపు అన్నారు. కృష్ణా నదికి భారీ వరదలు వచ్చిన సమయంలో ఉదయ్ కుమార్ తమ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని వరద బాధితులకు తమవంతు సహాయం



అందచేశారని తెలిపారు. ఉదయ్ కుమార్ అమెరికా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అందుకోవటం అభినందనీయం అన్నారు. అతిధులు, వక్తలు ఉదయ్ కుమార్ సేవలు ప్రశంసించి, డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రావెళ్ల సేవా సొసైటీ అధ్యక్షులు, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్ పర్యవేక్షణలో రావెళ్ల సేవా సొసైటీ ప్రధాన కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్టణం మాజీ మునిసిపల్ చైర్మన్ మోటుమర్రి బాబాప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు తాతినేని చినపూర్ణ, ఏపీపీ కర్రా సుధాకర్, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, నియోజకవర్గ టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు, రావెళ్ల కృష్ణ అభిమానులు, రావెళ్ల సేవా సమితి సభ్యులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట సభల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

**జనసేన శాసనసభ పక్ష సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన**



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
క్షేత్ర స్థాయి ప్రజా సమస్యలను మరింత బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనిచేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శాసనసభ, మండలిలో జరుగుతున్న తీరు, పార్టీ ప్రజాప్రతినిధులు అడుగుతున్న ప్రశ్నలు, పాల్గొంటున్న చర్చలు, చట్టసభల్లో అనుసరించబోయే వ్యూహం గురించి సోమవారం అసెంబ్లీలోని జనసేన పార్టీ శాసనసభా పక్ష కార్యాలయంలో మనోహర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రసార మాధ్యమాల్లో మాట్లాడే సమయంలో పూర్తి పరిజ్ఞానంతో మాట్లాడాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూనే... వైసీపీ కులాల మధ్య పెడుతున్న చిచ్చుల కుట్రలను ప్రజలకు అర్ధం అయ్యేలా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విలువైన చట్టసభల సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ముందస్తు ప్రణాళికతో సభకు రావాలని చెప్పారు. ప్రజా సమస్యలను, ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు.ఈ నెల 26వ తేదీ నుంచి పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని స్పష్టం చేశారు.
ప్రతి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాల నిర్వహణకు తగినంత సమయం కేటాయించాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకి సమాయత్తం కావాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.



## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి

**వేస్ట్ పిక్కర్ల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు**

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ద్వారా తోపుడు బళ్ల పంపిణీ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ చేతుల మీదుగా ఆరుగురు వేస్ట్ పిక్కర్లకు తోపుడు బళ్ల రిక్షాలు పంపిణీ చేశారు. వేస్ట్ పిక్కర్ల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ రమాదేవి తెలిపారు. ఈ వాహనాల ద్వారా వారు స్వతంత్రంగా తమ జీవనోపాధిని కొనసాగించగలరని, ఆదాయం పెంపొందించుకునే అవకాశాలు విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ, లబ్ధిదారులు తమ పిల్లలను బాగా చదివించుకుని, చిన్న వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని స్థిర నివాసాలను ఏర్పరుచుకోవాలని కోరారు. అవసరమైన సహాయం, మార్గదర్శకత ఎప్పటికప్పుడు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. రమేష్, అనిత, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో అబద్ధాల పర్వం అపాలి

**-సూపర్ సిక్స్ కు నిధులెక్కడ.....**




ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో గత ప్రభుత్వంపై చేస్తున్న అరోపణలు పూర్తిగా అవాస్తవమని వైకాపా సీనియర్ యువనేత జుబేర్ తీవ్రంగా విమర్శించారు. 2026-27 ఆర్థిక బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి గత వైసిపి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆయన ఆరోపించారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జుబేర్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వైసిపి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు, పెట్టుబడుల వివరాలను రికార్డులతో సహా మీడియా సమావేశంలో వివరించారు. సూపర్ సిక్స్ హామీలకు బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయకపోయినా గత ప్రభుత్వం అప్పులు చేసింది అంటూ విమర్శించడం సరైంది కాదన్నారు. కొన్ని హామీలకు అసలు నిధులే కేటాయించలేదని విమర్శించారు. 22ఏ అంశంపై జరుగుతున్న ప్రచారాన్ని కూడా జుబేర్ ఖండించారు. రైతులు, భూమి యజమానులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆర్డినెన్సులు, జీఓలు జారీ చేసి 22ఏ జాబితా నుంచి భూములను తొలగించే చర్యలు తీసుకుందని తెలిపారు. ఆ అధారాలను కూడా మీడియాకు చూపించారు. హిందూపురం నియోజకవర్గానికి వస్తే, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటనలు చేస్తున్నప్పటికీ గతంలో ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాలేదన్నారు. ఆటోనగర్ సమస్య, జిల్లా ప్రధాన కార్యాలయ హోదా వంటి ముఖ్యమైన అంశాలు పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజలకు ప్రకటించిన హామీలను తక్షణం అమలు చేయాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం అవాస్తవ ప్రచారాలకు పాల్పడకుండా, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని జుబేర్ హితవు పలికారు.

## జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు శుభాకాంక్షలు తెలిపిన: ఎంపీ అంబికా

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సోమవారం కలెక్టరేట్‌లో నూతనంగా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన విష్ణు చరణ్ ని వారి ఛాంబర్‌లో పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధి అంశాలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన విషయాలు ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలపై ఆయనతో సవివరంగా చర్చించానన్నారు. అనంతపురం జిల్లా అభివృద్ధి దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని అభిలషించారు ఎంపీ అంబిక.



## పోరుమామిళ్లలో రైతు బజార్ ఏర్పాటు కోసం కడప జాయింట్ కలెక్టర్ ని కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మరియు బి.కోడూరు మండలాలకు కేంద్రబిందువుగ ఉండే పోరుమామిళ్లలో రైతులకు ఉపయోగపడే విధంగా ఉప మార్కెట్ యార్డ్ నిర్మాణంలో ఉన్న పోరుమామిళ్లలో రైతు బజార్ ఏర్పాటు కోసం సహకరించాలని బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ సోమవారం కడప జాయింట్ కలెక్టర్ కి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర, రమణాచారి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

### ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి హామీ



ప్రజాభూమి, సిద్దవటం:
ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ల మౌలిక వసతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర పెట్రోల్ బంక్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్ భరోసా ఇచ్చారు. సిద్దవటం మండలం భాకరాపేట సమీపంలోని హెచ్‌పిసిఎల్ డిపో వద్ద డ్రైవర్లకు ఎదురవుతున్న తాగునీరు, భోజనం, విశ్రాంతి గదుల కొరత పై ఆదివా రం డిపో మేనేజర్ సతీష్‌తో చర్చించారు. నెల్లూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులతో కలిసి డ్రైవర్ల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, రాబోయే నాలుగు నెలల్లో అన్ని వసతులు కల్పి స్తామని మేనేజర్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లు ఎవరూ ఆందోళన చెందవద్దని రవికుమార్ కోరారు.

## చందమామ కథల పుస్తకాలతో విజ్ఞానం



ప్రజాభూమి పోరుమామిళ్ల :
చందమామ కథల పుస్తకాలను చదవడం వలన విద్యార్థులు విజ్ఞానవంతులై అభివృద్ధి బాటలో పయనిస్తారని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, హెచ్ఎం వాకా చంద్రశేఖర్ అన్నారు. హరిత ఫౌండేషన్ చైర్మన్ డా. ఫణి రాజ కుమార్ సహకారంతో కడప జిల్లా కాశినాయన మండలం రెడ్డికొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందించిన చందమామ పుస్తకాలను సోమవారం విద్యార్థులు చదివారు. ఈ సందర్భంగా దాదా పీర్, చంద్రశేఖర్ మాట్లాడుతూ... చందమామ కథల పుస్తకాలు విద్యార్థులలో పుస్తక పఠనంపై మక్కువ పెంచుతున్నా యన్నారు. చందమామ పుస్తకంలోని కథలను విద్యార్థులు ఆసక్తిగా చదివి కథలను అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ఏడవ తరగతి విద్యార్థినిలు వహీదా, రషీదా, నిఖిత లు మాట్లాడుతూ చందమామ పుస్తకాలలోని కథలు విజ్ఞానం,వినోదంతో పాటు ఆహ్లాదాన్ని పెంపొందిస్తున్నా యన్నారు. తమ పాఠశాలకు చందమామ కథల పుస్తకాలను అందజేసిన హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిరోజు లంచ్ బ్రేక్ లో గ్రంథాలయాల పుస్తకాలను చదవడం తమకెంతో ఇష్టమని వారు తెలిపారు.

## శ్రీ నందీశ్వర ఆలయ ప్రతిష్టా, కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్న కడప ఎంపీ

ప్రజాభూమి, వేంపల్లె
మండలంలోని నందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వర ఆలయం ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ శిఖర కళాశాల్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మంగళ వాయిద్యాలతో ఆలయానికి ఆహ్వానించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల్లో భాగంగా మొదటి రోజు కలశ స్థాపన, గోపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 25వ తేదిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నందీశ్వరాలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అలాగే ఆలయ ప్రతిష్టా మహోత్సవ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నదాన కార్యక్రమం, పార్కింగ్, కుంభాభిషేక, ఆలయ పరిసరాలలో పలు ఏర్పాట్లపై ఆలయ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి పలు సూచనలు చేశారు. వేంపల్లె మండల ప్రజలు శ్రీ నందీశ్వరుడి ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొని కృపకు పాత్రులు కాగలరని కోరారు. వేంపల్లె సీఐ. నరసింహులు తన సిబ్బందితో పోలీసుల బందోబస్తు ఏర్పాటుపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, నందిపల్లె సర్పంచ్ సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.



## పీహెచ్‌డీ పట్టా సాధించిన డా రమాదేవి

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

కొత్తపేట విశ్వకవి వేమన డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్‌గా, ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డా. టి. రమాదేవి ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాను సాధించారు. నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని కావలి కళాశాలలో నిర్వహించిన బహిరంగ మౌఖిక పరీక్ష (వైవా వోస్)లో ఆమె పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. గ్రోత్, ఇనిస్టాబిలిటి అండ్ క్రాప్ డివర్సిఫికేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, ఎస్పెషల్ స్టడీ ఆఫ్ అగ్రికల్చరల్ సెక్టార్ ఇన్ గుంటూరు జిల్లా అనే అంశంపై ఆమె పరిశోధన చేపట్టారు. వ్యవసాయ రంగ వృద్ధి, అస్థిరత, పంటల వైవిధ్యీకరణ వంటి అంశాలను సవివరంగా విశ్లేషించారు. ముఖ్యంగా గుంటూరు జిల్లాను అధ్యయన ప్రాంతంగా ఎంచుకుని పంటల ఉత్పత్తి ధోరణులు, దిగుబడిలో మార్పులు, మార్కెట్ ప్రభావాలు, వాతావరణ మార్పులు, రైతుల ఆదాయ స్థిరత్వంపై గణాంకపరమైన విశ్లేషణ చేశారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా వ్యవసాయ రంగంలో స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుందని, రైతుల ఆదాయ అస్థిరతను తగ్గించవచ్చని ఆమె పరిశోధన సూచించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పెద్దిరాజు డా. రమాదేవిని అభినందించారు. విధుల నిర్వహణతోపాటు అంకితభావంతో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె పరిశోధన రైతులకు, విధాన నిర్ణేతలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టరేట్ సాధించిన డా. రమాదేవిని కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## అంతర్ జిల్లా బ్యాగ్ లిఫ్టింగ్ దొంగ అరెస్ట్

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**



డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకుఎ అమలాపురం పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి ఒక అంతర్ జిల్లా మహిళా దొంగను అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుండి సుమారు 20.5 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభర ణాలను స్వాధీనం చేసుకున్నారు. గత నెల 24వ తేదీన (24.01.2026), తాటికొండ సత్యదేవి అనే మహిళ అమలాపురం హైస్కూల్ సెంటర్ నుండి గోకలే సెంటర్ వరకు ఆటోలో ప్రయాణిస్తుండగా, ఆమె హ్యాండ్ బ్యాగ్ నుండి గుర్తు తెలియని వ్యక్తులు బంగారు నగలను దొంగిలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బండి శివ పార్వతి (33 ఏళ్లు) తెలగాపాముల, డ్రైవర్స్ కాలనీ, గోకవరం, తూర్పు గోదావరి జిల్లాకి చెందిన ఈమె ? ఆటోలు లేదా బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల లగేజీ మరియు హ్యాండ్ బ్యాగుల నుండి విలువైన వస్తువులను అత్యంత చాకచక్యంగా దొంగిలించడం ఈమె పద్ధతి. ?నిందితురాలిపై అమలాపురం టౌన్ పరిధిలో 2 కేసులు, తాలూకా స్టేషన్ పరిధిలో 1 కేసు ఉన్నాయి. అంతే కాకుండా గతంలో గోపాలపురం, గోకవరం, కర్నూల్, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కూడా ఈమెపై కేసులు నమోదై ఉన్నాయి. నిందితురాలిని సోమవారం (23.02.2026) ఉదయం అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి 141.350 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ. 20,49,500/-. ?ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన అమలాపురం డి.ఎస్.పి. టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, టౌన్ ఇన్స్పెక్టర్ పి. వీరబాబు, సి.సి.ఎస్. సి.ఐ. ఎం. గజేంద్ర కుమార్, ఎస్.ఐ. పరదేశి మరియు ఇతర సి.సి.ఎస్. సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**



జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన తాగు నీరు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి మార్చి 5 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించే నిమిత్తం చేపట్టిన నిర్మాణాల పురోగతిపై సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఐసీడీఎస్, పంచాయ తీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఈడబ్ల్యుఐడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలకు తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు, గతంలో నూతనంగా నిర్మాణం చేపట్టి, అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడీ కేంద్రాలు వంటి అంశాలపై ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సురక్షితమైన మంచినీరు, మరుగుదొడ్లు సదుపాయం కల్పించే నిమిత్తం చేపట్టిన నిర్మాణ పనులు ప్రత్యేక దృష్టి పెట్టి, వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 125 అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు, 101 అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న ఈ పనులను రానున్న మార్చి 5 నాటికి నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులక స్పష్టం చేశారు. అదేవిధంగా గతంలో నూతన అంగన్వాడీ భవనాల నిమిత్తం నిర్మాణ పనులు ప్రారంభించి, ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న 155 భవనాలను తిరిగి పనులు ప్రారంభించేందుకు అయ్యే వ్యయం, చేపట్టాల్సిన పనులు వివరాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎవీఎస్ శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ వెంకటపతి, ఆర్డబ్ల్యూఎస్ డీడీ శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్ పరీక్షలు



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

తాళ్లపూడి మండలం వేగేశ్వర పురం ప్రభుత్వ జూనియర్ కళా శాలలో సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు విద్యార్థులు 352 మంది కి గాను 332 మంది తెలుగు పరీక్ష కు హాజరయ్యారు. 20 మంది పరీక్షకు హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ సునీల్ జయ ఉదయ్ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో తాళ్లపూడి కరి బండి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ని ఎస్ కే జి ఆర్ డఎస్ ఎస్ కే జూనియర్ కాలేజి, ఒకేషనల్ కాలేజి విద్యార్థులు కూడా పరీక్షలు వ్రాసారు. తాళ్లపూడి ఎస్.ఐ టి.రామకృష్ణ ఆధ్వర్యంలో ?పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఏర్పాటు చేశారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం గా జరిగాయి. కాగా వేగేశ్వరపురం ఎక్జామ్స్ చీఫ్ సునీల్ ఉదయ్ మాట్లాడుతూ, ?ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 619 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, వీరిలో మొదటి సంవత్సరం (ఫస్ట్ ఇయర్) విద్యార్థులు 352 మంది, ద్వితీయ సంవత్సరం (సెకండ్ ఇయర్) విద్యార్థులు 267 మంది పరీక్షలు వ్రాస్తారని, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి కనీసం అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్లు లేనిదే పరీక్షా కేంద్రం లోకి అనుమతించబడరని, నిబంధనల ప్రకారం పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు.

## సచివాలయ మహిళా పోలీస్ అవగాహన కల్పించిన ఎ.ఎస్.పి బొడ్డు హేమంత్

**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**



మండలంలోని పోలీస్ రక్షణ కార్యాలయంలో ఎ ఎస్ పి బొడ్డు హేమంత్ ఆధ్వర్యంలో సచివాలయ మహిళా పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ మండలంలో ప్రజలతో ఎలా ఉండాలి మీరు ప్రజల్లో తిరుగుతూ అలాగే మహిళలు మైనర్ బాలికలను ఇప్పుడున్న పరిస్థితులు అనుగుణంగా వారికి మత్తు పదార్థాలపై యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా అలాగే సెల్ ఫోన్ వాడకంతో అనేక అనర్థాలు జరుగుతున్నాయి వాటిపై అవగాహన కల్పించే విధంగా ఎక్కడైనా మీకు సంబంధించి అనుమానితులు ఉంటే వారి గురించి తక్షణమే పోలీస్ స్టేషన్లో సంబంధిత అధికారికి తెలియజేసే విధంగా ఉండాలని అని వారు అవగాహన కల్పించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలం స్థానిక మండల ఎస్ఐ బొడ్డు రామకృష్ణ, వీఆర్ పురం మండల ఎస్ఐ సంతోష్ కుమార్ మహిళా ఎస్ఐ లత శ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్ షణ్మోహన్

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో నమోదైన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్.శ్రీధర్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు డీఎల్పీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 745 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ దఖలయ్యే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నూరు శాతం సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని ఆయన ఆయన అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్‌కు 44 అర్జీలు..**

రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో డీఆర్వో తిప్పే నాయక్.. అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లిబాబు, కె.శ్రీరమణి కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 44 అర్జీలు అందాయని డీఆర్వో వెంక టరావు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవె న్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలన దేశంలోనే నెంబర్ వన్

- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కొప్పిశెట్టి ప్రసాద్
- అన్ని రంగాలలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుంది

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**




రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రావులపాలెం మండలం తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన అధ్యక్షతన రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 20 నెలలు కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల ముందుకు తీసుకుని వెళ్ళాలని కోరారు. రావులపాలెం మండలంలో కోట్లాది రూపాయలు నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, వెల్నెస్ సెంటర్లు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రామాలయాలు నిర్మాణాలు, ఆరోగ్య సమస్యలతో హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్లాది రూపాయలు చెక్కులు పంపిణీ చేస్తున్న బండారుకి సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేశారు. మౌలిక వసతులు కల్పన తదితర అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఉన్నత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఫీజు రిమెంబర్స్‌మెంట్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సమావేశం తీర్మానించింది. పెన్షన్ త్వరలోనే అందించాలని ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ జనరంజకంగా ఉందని, విభిన్న రంగాలకు కేటాయింపుల పట్ల, కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేస్తున్న కృషికి ప్రశంసలు వ్యక్తం చేస్తూ సమావేశం తీర్మానం ఆమోదించింది. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కంపూడి బాలాజీ, కార్యవర్గం సభ్యులు మానే ప్రసాద్, పసుపులేటి రాధా కృష్ణ, వనుము నాగరాజు, చిట్టూరి శ్రీనివాస్, పడాల బులి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం అభివృద్ధిలో ముందడుగు కూటమి ప్రభుత్వం నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మన ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదనుకున్న వారికి తెలిసే విధంగా మండలంలో అనేక సీసీ రోడ్లు గ్రావెల్ రోడ్లు రానున్న ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని మంచినీటి ఎద్దడిని తీర్చే విధంగా ఏర్పాట్లు అందులో భాగంగానే మండల కేంద్రంలో ఎప్పటినుండో వీధులకు గ్రావెల్ పోయాలి అనుకున్నవారు నేటికీ ఎవరు సాహసం చేయలేదు నేడు కూటమి ప్రభుత్వ నాయకులు అనుకొని మండల కేంద్రంలో సుమారు 600 ట్రాక్టర్లు గ్రావెల్ రానున్న వర్షాకాలం బురదమయం కాకుండా ముందు జాగ్రత్తగా పంచాయతీ పరిధిలోని అన్ని రహదారులకు గ్రావెల్ పోస్తున్నారు ఇందులో భాగంగా నేటి నుండి ఈ కార్యక్రమాన్ని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హేమంత్ గాంధీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెలికాని ఉమామహేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు, బిజెపి నాయకులు నోముల రామారావు, జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, ఉపాధ్యక్షులు బద్రి, శ్రీరామ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## అగ్నిబాధిత కుటుంబానికి అండగా ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం బృందం

**ప్రజాభూమి - వి.ఆర్.పురం.**



అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పేద కుటుంబాన్ని ఆదుకోవడంలో విఆర్ పురం మండల ప్రజా ప్రతినిధులు, సిపిఎం నాయ కులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండ లంలోని రాజుపేట గ్రామపంచాయతీ పరిధి లోని ముద్దులగూడెం గ్రామంలో ఆదివారం సోడి శరత్, సరోజిని అనే వ్యక్తి ఇళ్లు ప్రమాద వశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇళ్లు పూర్తిగా దగ్ధమవ్వడంతో పాటు, ఇంట్లోని సామాగ్రి, బట్టలు, ధాన్యం కాలిపోయి ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయం తెలుసుకున్న విఆర్ పురం మండల పరిషత్ అధ్యక్షురాలు కారం లక్ష్మి మరియు సిపిఎం పార్టీ మండల బృందం సోమవారం గ్రామాన్ని సందర్శించారు. బాధితుడు సోడి శరత్ కుటుంబాన్ని సరోజిని కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం, జమాల్ ఖాన్ ట్రస్ట్ సహకారంతో బాధిత కుటుంబానికి? బియ్యం, పప్పులు వంటి నిత్యవసర వస్తువులు.?వంట సామాగ్రి మరియు ఇతర అత్యవసర వస్తువులతో 5000/- పంపిణీ చేశారు. బాధిత కుటుం బానికి ప్రభుత్వం నుండి తక్షణ సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధి ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, జిల్లా నాయకులు సోయం చిన్నబాబు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు కారం సుందరయ్య, పొడియం శ్రీరామ్ మూర్తి కమ్మసిచ్చు సత్యనా రాయణ, సోడి మల్లయ్య, సిహెచ్ సుబ్బారావు, సోడి చంద్రావు, సోడి శ్రీరామ్మూర్తి, గ్రామ ప్రజల్ను తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలకు తావులేకుండా క్రమశిక్షణతో మెలగాలి

**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**



- మార్చి 7న మండలస్థాయి ప్రశిక్షణ
- కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది
- కాజులూరులో బిజేపి ప్రశిక్షణ కార్యశాల

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అసమాన తలకు తావులేకుండా ఒక కుటుంబంలా ఐక్యమత్యంతో మెలగాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండలం బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ,జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు మండల స్థాయి ప్రశిక్షణ కార్యాలశాల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరైయ్యారు ఈ సంధర్భంగా వీరబాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఐకమత్యంగా క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.భారత దేశ చరిత్ర, పార్టీ చరిత్ర, పార్టీ కోసం త్యాగం చేసిన ఎంతోమంది కార్యకర్తల చరిత్ర, తెలియజేస్తూ 24 గంటల పాటు మండల స్థాయి ప్రశిక్షణ మార్చి 7 వ తేదిన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు రోజు 6వతారీకు సాయంత్రం సభాస్థలికి విచ్చేసి అందరూ ఒకే హాల్లో భోజనం చేసి, ఒకే హాల్లో నిద్ర చేసి, మరుసటి రోజు యోగ, స్వచ్ఛత, కార్యక్రమాలు వందేమాతరం, వక్తల ద్వారా చరిత్ర తెలియజేసే అంశాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం జనగణమన కార్యక్రమాలతో ముగుస్తుందని అన్నారు, ఇది బిజెపి కార్యకర్తలకు ఎంతో వైవిధ్యాన్ని, ప్రజలతో అనుబంధాలని, కార్యకర్తలతో మమేకమై ఉండడం వలన పార్టీపై నమ్మకాన్ని పెంచుతుందని ఒకరికొకరు పరస్పర సహకారం అందించుకుంటూ పార్టీని బలోపేతం చేయడానికి అన్ని విధాలా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 200 మంది మండల స్థాయిలో కార్యకర్తలు పాల్గొననున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు చందాల దుర్గాప్రసాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కే సూర్యనారాయణ రెడ్డి పల్లిపాలెం సొసైటీ డైరెక్టర్ కోటి నాగేశ్వరరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## రంగాపురంలో ఘనంగా ముత్యాలమ్మ కొలుపు



**ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక**

మండలం పరిధిలోని రంగాపురం గ్రామంలో ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమైన ముత్యాలమ్మ కొలుపును గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించేందుకు భక్తులు వేటపోతులు, కోడి పుంజులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగను జరుపుకునేందుకు గ్రామస్తులంతా ముందుగా ఒక రోజును నిర్ణయించి ఇంటింటికి చందాలు సేకరించి ఏర్పాట్లు చేశారు. పండుగ సందర్భంగా గ్రామంలో పూజలు, మొక్కులు చెల్లింపు కార్యక్రమాలు భక్తి వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులందరూ పాల్గొని ఆదివాసీ సంప్రదాయాలను కొనసాగిస్తూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ముత్యాలమ్మ కొలుపు గ్రామస్తుల ఐక్యతకు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది.

ప్రజాభూమి



మంగళవారం 24, ఫిబ్రవరి 2026

# అంగన్‌వాడీలు సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని రేకపల్లిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం మొదటి రోజు దీక్షా శిబిరాన్ని ఎంపీపీ కారం లక్ష్మి పూల మాలలు వేసి అధికారికంగా ప్రారంభించారు. దీక్ష శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారికి యుటిఎఫ్ సీనియర్ నాయకులు సున్నం రాజులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి సున్నం రాజులు మాట్లాడుతూ, ఏళ్ల తరబడి ప్రజలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. యాప్‌ల పేరుతో అంగన్‌వాడీలపై అదనపు పని భారాన్ని మోపడం మానుకోవాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని, అంగన్‌వాడీలందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు



ఎంపీటీసీ పూనం ప్రదీప్ కుమార్, రైతు కూలీ సంఘం నాయకులు సోయం చిన్నబాబు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్, రైతు సంఘం నాయకులు పంకు సత్తిబాబు, గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, పోడియం శ్రీరామమూర్తి, కమ్మ సత్యనారాయణ, సోడి మల్లయ్య, సిహెచ్ సుబ్బారావు, మరియు సిఐటియు జిల్లా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

తమ డిమాండ్ల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేపడుతున్న రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు ఎటపాక లోని సిడిపిఓ కార్యాలయం వద్ద ప్రారంభమయ్యాయి. ఈ రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా నాయకులు ఐ వి, సిఐటియు మండల కన్వీనర్ పులుసు బాలకృష్ణ, కో కన్వీనర్ తోట శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా వేతనాలు పెంచాలని అనేక దఫాలుగా ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగిందని, అయినప్పటికీ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని అన్నారు. రాబోయే బడ్జెట్లో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కోరారు. కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మే నెల అంతా వేసవి సెలవులు కు జీవో ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు చేయాలనే డిమాండ్ తో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతం అవ్వాలని కోరారు. ఈ దీక్షలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జీ సుశీల, బి సూర్యకుమారి, కోశాధికారి విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పితాని బాలకృష్ణ భార్యను పరామర్శించిన మాజీ మంత్రి విశ్వరూప్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

హైదరాబాద్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వై.యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సి.ఈ.సి మెంబర్ పితాని బాలకృష్ణ భార్యను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్.

## భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిన మామిడికుదురు రజక సంఘం ప్రతినిధులు



ప్రజాభూమి ప్రతినిధి–మామిడికుదురు

మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామంలో సోమవారం నాడు సంతే గాడ్గే బాబా జయంతి సందర్భంగా మామిడికుదురు ఆల్ క్యాస్ట్ కాలనీలో అగ్నికి అహుతి అయిన గృహాల వాళ్లకి భోజన సదుపాయాలు సుమారు 40 మందికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మామిడికుదురు రజక సంఘం ప్రెసిడెంట్ కొత్తపల్లి శ్రీనివాసరావు..రజక కోనసీమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అధికారపు వీరన్నబాబు..రజక సంఘం నియోజకవర్గం ఉపా అధ్యక్షులు కాత్రేణుపాడు నాగేంద్ర.. నేదునూరి రాజ్ కుమార్.. పేట భాస్కర్ రావు..˜ సత్యనారాయణ.. నగరపు ఫణి మరియు వి. అర్. ఒ.లు ఆర్. శ్రీనివాస్ మరియు అడబాల త్రిమూర్తులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి తాసిల్దార్గా కే సాయికిరణ్ (ఎఫ్ఎసి)



ప్రజా భూమి ప్రతినిధి–కిర్లంపూడి

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న కె.సాయికిరణ్ ఇన్చార్జి తహసీల్దార్(ఎఫ్ఏసీ)గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో ఆయన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుండి జగదాంబ అమ్మవారు ఉత్సవాలు ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

అత్యంత వైభవ్వేతంగా జరగనున్న జగదాంబ అమ్మవారి ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఉదయం శాసనసభ్యులు సిరి బాలరాజు ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు చెప్పారు. మార్చి రెండో తారీకు వరకు ఉత్సవాలు నిర్వహింప చేస్తున్నట్లు చెప్పారు. జగదాంబ ఆలయం విద్యుత్ దీపాలంకరణతో దేదీప్ మానంగా వెలుగుతుంది. జంగారెడ్డిగూడెం హైదరాబాదు రోడ్డు, పోలవరం చింతలపూడి రోడ్డు నాలుగు వైపులా సుమారు పర్లాంగ్ వరకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. భక్తులకు ఎటువంటి ఆటంకం ఉండగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు కమిటీ చెప్పారు. వారు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని కమిటీ కోరారు.

# మేలు చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### 111 మందికి 86 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



రాష్ట్రంలో మానవత్వంతో పని చేస్తున్నా కూటమి ప్రభుత్వం లో జరిగిన మేలును మర్చిపోకుండా మరో 10 మందికి చెప్పడంతో పాటు ఆశీర్వదించాలని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ఆయన క్యాంపు కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం లోని పేదలు, మధ్యతరగతి వర్గాలకు వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 86 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సీఎం ఆర్ఎఫ్ ను అమలు చెయ్యలేదని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే పునరుద్ధరించి అమలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పట్ల మానవత్వంతో మెలగడం వలన ప్రైవేటు ఆసుపత్రిలో అప్పులు చేసి వైద్యం చేయించుకున్న ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందజేయడం జరుగుతుందన్నారు. దీనివలన ఆర్థికంగా ఉపయోగపడుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు రాష్ట్ర కార్యదర్శి పిచ్చేట్టి బాబు, జీవి, మీసాల రామచంద్రరావు ముప్పిరి సత్యనారాయణ కొల్లు ఉదయ్ పవన్ మల్లుల వెంకట్ అల్లం తాతాజీ ధనాన్ని సూర్యప్రకాష్ జనసేన నాయకులు బాణం నరసయ్య తులా రామలింగేశ్వరరావు శీలగం సూరి పిని శెట్టి శ్రీనివాస్ కొమ్ముల దినేష్ బిజెపి నాయకులు ఎర్రం శెట్టి పద్మారావు ఉన్నమట్ల కపర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సప్త ప్రదీక్షనాల పూజలు





ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు పట్టణములో వేం చేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం ఏడు మారేడు దళములతో ఏడు సప్త ప్రదీక్షనాలు లో పాల్గొన్న భక్తుల సంఖ్య సుమారు 300 మంది పాల్గొన్నారు.తదుపరి ఏడు గంటలకు దూబ సేవ, ఏడు గంటల ముప్పై నుముషాలకు శ్రీ స్వామి వారికి పంచాహారతి సేవ జరుగును. ఈకార్యక్రమ్ము లో ఆలయ కార్యనిర్వహనాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు, ఆలయ సూపరింటెండెంట్ వాసు ఆలయ ప్రధాన అర్చకులు కిష్టాప, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ తీరుపై ఆవేదన వ్యక్తం చేసిన గ్రామ రెవెన్యూ అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం



తమ పైఅధికారి తీరుతో విసిగి, వేసారి పోయిన క్రింది స్థాయి సిబ్బంది తమ ఆవేదనను, ఆక్రోసాన్ని వెళ్లగక్కారు. స్థానిక అంబేద్కర్ కాలనీ వద్ద సోమవారం బుట్టాయగూడెం మండల తహసిల్దార్ పివి చలపతిరావు గ్రామ రెవెన్యూ అధికారులతో వ్యవహరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ, తమ ఆవేదనను ఉన్నతాధికారులకు తెలుపుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నో సమస్యలు, ఇబ్బందులను ఎదుర్కొంటూ పలు విధులను నిర్వహిస్తున్న తమను మండల తహసిల్దార్ పి.వి.చలపతిరావు ఎన్నో విధాలుగా తమను అవహేళనకు గురి చేస్తున్నట్టు ఆరోపించారు. వి ఆర్ ఓ లను పరుష పదజాలముతో దూషిస్తూ, వారి మానసిక ధైర్యాన్ని దెబ్బ తీస్తున్నారని తెలిపారు. మహిళా వి ఆర్ ఓ ల పట్ల అభ్యంతరకరమైన రీతిలో వ్యవహరిస్తూ, మహిళల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తహసిల్దార్ కార్యాలయంలో క్రింది స్థాయి ఉద్యోగులైన వీఆర్వోలను చదువు రాని మొద్దులని, బయట మండలాలకు వెళితే మీరు ఎందుకూ పనికిరారని, అవమానకర రీతిలో మాట్లాడుతున్నారని వివరించారు.మహిళా ఉద్యోగులను గోరోజనం, కొవ్వు పట్టి కొట్టుకుంటున్నారని, పని చేయడానికి “పురిటి నొప్పులు పడుతున్నారా” అని వ్యంగ్యంగా తిడుతూ మానసికముగా వేదిస్తున్నారని చెప్పారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వీఆర్వోలను కులం పేరుతో అవమానిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెల జీతాల చెల్లింపు విషయంలో కూడా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తహసిల్దారు ప్రవర్తనపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

## కౌలు రైతుల సమస్యలపై ధర్నా



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

కౌలు రైతుల రక్షణ కోసం నూతన కౌలు చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వి. కృష్ణయ్య మాట్లాడుతూ కౌలు రైతులకు “అన్నదాత సుఖీభవ” పెట్టుబడి సాయం అందించడంతో పాటు ధాన్యం రవాణా, హమాలీ చార్జీలు వెంటనే చెల్లించాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు, నష్టపరిహారాలు, పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కౌలు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి–కుక్కునూరు




కుక్కునూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎస్సై కే రాజారెడ్డి సందర్శించి పరీక్షల నిర్వహణ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి లోన కాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ నిబంధనలో అమలులో ఉన్నాయని అనవసరంగా గుంపులు కూడరాదని సూచించారు పరీక్షలు శాంతియుతంగా కొనసాగుతాయని తెలిపారు.

## లారీ ఓనర్లు అంతా ఒకే జాతి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరుకు చెందిన ది లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అమరావతి అశోక్, జె ఎన్ కే సత్యనారాయణ మాట్లాడుతూ ఏ ప్రాంతం వారైనప్పటికీ లారీ ఓనర్లు అందరూ బాగుపడాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. ఇదే గోడౌన్స్ వద్ద లారీ ఓనర్లు రెండు శిబిరాలుగా పత్రికా సమావేశాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అమరావతి అశోక్ మాట్లాడుతూ ఏలూరు లారీ ఓనర్స్ ఆధ్వర్యంలో 400 లారీలు నడుస్తున్నాయని చెప్పారు. దెందులూరు అసోసియేషన్ పేరుతో కొందరు వ్యక్తులు మూడేళ్ల క్రితం వచ్చి వారు చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నారని అన్నారు.ఇప్పటికే లారీ ఓనర్లు ఎన్నో విధాలుగా నష్టపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాము దెందులూరుకు చెందినవారమని వారు చెబుతున్నప్పటికీ వాళ్లంతా ఒకప్పుడు ఏలూరు అసోసియేషన్ లోని వారేనని ఆయన స్పష్టం చేశారు.ఇంకా ఈ సమావేశంలో కోశాధికారి రామిశెట్టి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బాడిత నారాయణ పాల్గొన్నారు.

## 2026 సం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి.445( బి ఎం ఎస్) అనుబంధం నూతన 2026 డైరీ, వాల్ క్యాలెండర్ టేబుల్ క్యాలెండ్ ను ఆంధ్రప్రదేశ్ ఈస్ట్ అండ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సిఎండి ఐ. పృథ్వీ తేజా ఆవిష్కరించారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా క్యాలెండర్ డైరీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎండి పృధ్వీతేజ మాట్లాడుతూ కార్యవర్గ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎం వి ఎస్ నాయుడు, ఆధ్వర్యంలో కంపెనీ అధ్యక్షులు బాబు, కార్యదర్శి డి.కిరణ్ కిషోర్, ఆఫీస్ సెక్రటరీ జి. శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ జి జ్ఞాన సురేంద్ర, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## భాష, సంస్కృతి, సంప్రదాయయాలే జాతి ఔన్నత్యానికి దోహదం

### మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు.



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయిగూడెం/విజయవాడ

ఏ జాతి ఔన్నత్యానికైనా ఆ జాతి ప్రజలు మాట్లాడే భాష, ఆచరించే సంస్కృతి, సంప్రదాయాలే దోహదపడతాయని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కవుల సన్మానం కార్యక్రమంలో వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ భాషలలో తెలుగు భాషకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో ఎనలేని గుర్తింపును తెచ్చాయన్నారు. తెలుగు భాషలో ఉన్న సాహిత్య ప్రక్రియలు, వ్యాకరణం మరే భాషలోనూ కాన రావని అన్నారు. తెలుగు భాషలో రచింపబడిన ఎన్నో ప్రాచీన గ్రంధాలు ప్రపంచ ఆధ్యాత్మిక, శాస్త్ర,సాంకేతిక, విజ్ఞాన రంగాలలో మార్గదర్శకాలుగా నిలిచాయని చెప్పారు. ప్రపంచ తెలుగు కవులు మహాసభల సందర్భంగా తెలుగు భాషా సౌందర్యాన్ని, జాతి ఔన్నత్యాన్ని రచనల్లో ప్రతిబింబించిన కవులను గుర్తించి, సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలో డాక్టర్ పురాణం రాజేశ్వరశర్మను ప్రపంచ తెలుగు కవుల సంఘం ఫౌండేషన్ శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. రాజేశ్వర శర్మ తన రచనలలో తెలుగు భాష శైలికి, జాతి ఔన్నత్యానికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాస్త్రి, ప్రసాద్, కిషోర్ మీవాన్ వియాన్, బృందా, తదితరులు పాల్గొన్నారు.